తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

Estd : 2002

www.janamsakshi.org

ఆదివారం 17.03.2024 | సంపుటి : 10 సంచిక : 247 | పేజీలు : 12 వెల: రూ. 4/-

Follow :

RNI NO.APTEL / 2013 /50370

హైదరాబాద్ | Simultaneously Published from Hyderabad & Karimnagar | ఎడిటర్ : ఎం.ఎం. రహమాన్








# మోగిన ఎన్నికల నగారా

## దేశవ్యాప్తంగా ఏడు దశల్లో పోలింగ్



### పార్లమెంట్‌తో పాటు నాలుగు రాష్ట్రాల అసెంబ్లీలకు నిర్వహణ

అమల్లోకి వచ్చిన ఎన్నికల కోడ్

మే 13న తెలంగాణలో పోలింగ్

అదేరోజు కంటోన్మెంట్ ఉప ఎన్నిక

- ఏప్రిల్ 19న తొలిదశ, 26న రెండవ, మే 7న మూడవ, 13న నాల్గవ, 20న ఐదవ, 25న ఆరవ, జూన్1న ఏడోదశ ఎన్నికలు
- జూన్ 4న కౌంటింగ్.. అదేరోజు ఫలితాల ప్రకటన
- దేశంలో మొత్తం 97 కోట్ల మంది ఓటర్లు
- ఎన్నికల్లో హింసకు తావు లేకుండా చర్యలు
- భద్రత దృష్ట్యా కొన్ని చోట్ల డ్రోన్లతో నిఘా
- 10.5 లక్షలకు పైగా పోలింగ్ కేంద్రాల ఏర్పాటు
- 85 ఏళ్లు పైబడిన ఓటర్లు ఇంటివద్దనే ఓటేసే ఛాన్స్
- వివరాలు వెల్లడించిన సీఈసీ రాజీవ్ కుమార్

**న్యూఢిల్లీ(జనంసాక్షి):**దేశంలో సార్వత్రిక ఎన్నికల నాగారా మోగింది. పార్లమెట్ ఎన్నికలతో పాటు నాలుగు రాష్ట్రాల ఎన్నికల షెడ్యూల్‌ను కేంద్ర ఎన్నికల సంఘం విడుదల చేసింది. దేశవ్యాప్తంగా ఏదుదశల్లో పార్లమెంట్ ఎన్నికలు నిర్వహించబోతున్నారు. ఎన్నికల కోడ్ వెంటనే అమల్లోకి వచ్చింది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో ఒకేరోజు ఎన్నికలు జరుగనున్నాయి. శనివారం న్యూఢిల్లీలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కేంద్ర ఎన్నికల సంఘం లోక్‌సభ ఎన్నికల షెడ్యూల్ విడుదల చేసింది. లోక్‌సభతో పాటే నాలుగు రాష్ట్రాలు, ఒక కేంద్రపాలిత ప్రాంతానికి సంబంధించిన అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్‌ను కూడా ప్రకటించింది. శనివారం మధ్యాహ్నం 3 గంటలకు భారత ముఖ్య ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్, ఎన్నికల కమిషనర్‌లు సుఖ్‌బీర్ సింగ్ సంధూ, జ్ఞానేశ్ కుమార్ ప్రెస్ మీట్ ఏర్పాటు చేసి ఎన్నికల షెడ్యూల్‌ను వెల్లడించారు. లోక్‌సభకు మొత్తం ఏడు దశల్లో ఎన్నికలు జరగనున్నాయి.




తొలిదశ ఎన్నికల పోలింగ్ ఏప్రిల్ 19న నిర్వహించనున్నారు. రెండో దశ ఎన్నికల పోలింగ్ ఏప్రిల్ 26న, మూడో దశ ఎన్నిలక పోలింగ్ మే 7న, నాలుగో దశ ఎన్నికల పోలింగ్ మే 13న, ఐదో దశ ఎన్నికల పోలింగ్ మే 20న, ఆరోదశ ఎన్నికల పోలింగ్ మే 25న, ఏడోదశ ఎన్నికల పోలింగ్ జూన్ 1న జరుగనున్నాయి. జూన్ 4న లోక్‌సభ ఎన్నికలతోపాటే వివిధ అసెంబ్లీ

మిగతా 2లో..

# కవితకు ఏడు రోజుల ఈడీ కస్టడీ

అనుమతిస్తూ రౌస్ అవెన్యూ కోర్టు ఉత్తర్వులు

- పదిరోజుల కస్టడీ కోరిన అధికారులు
- లిక్కర్ కేసు ఓ కట్టుకథ.. న్యాయపరంగా పోరాడుతాం: కవిత
- లిక్కర్ స్కామ్‌లో కవితకు మరో షాక్
- భరత్ అనిల్, పీఆర్వో సహ మరో ముగ్గురికి ఈడీ నోటీసులు



**న్యూఢిల్లీ(జనంసాక్షి):**ఢిల్లీ మద్యం పాలసీ కేసులో ఎమ్మెల్సీ కవితకు రౌస్ అవెన్యూ కోర్టు ఈడీ కస్టడికి అనమతించింది. ఈ నెల 23 వరకు కస్టడీ విధిస్తూ ఉతర్వులు జారీ చేసింది. ప్రతి రోజు కుటుంబ సభ్యులను కలిసేందుకు కవితకు కోర్టు అవకాశం కల్పించింది. ప్రతిరోజు లాయర్లను కలిసేలా వీలు కల్పించింది. అదే సమయంలో ఇంటి నుంచి ఆహారం తెప్పించు కునేందుకు కవితకు అవకాశం ఇచ్చింది. ఈ నెల 23న మధ్యాహ్నం కోర్టులో హాజరుపరుచాలని ఈడీని ఆదేశించింది. ప్రతిరోజు లాయర్లను కలిసేలా వీలు కల్పించింది. అదే సమయంలో ఇంటి నుంచి ఆహారం తెప్పించుకునేందుకు కవితకు అవకాశం ఇచ్చింది. ఈ నెల 23వరకు కస్టడీ విధిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. లిక్కర్ స్కాంలో మనీ లాండరింగ్ ఆరోపణలను ఎమ్మెల్సీ కవిత ఎదుర్కొంటున్నారు. దీని మీద చాలా కాలంగా ఈడీ విచారణ జరుపుతూ ఉంది. ఈ కేసులో కవిత కీలకంగా ఉన్నారు. సౌత్ లాబీ పేరుతో లిక్కర్ స్కాంలో కీలకంగా వ్యవహరిం చారు. ఆప్ పార్టీకి వంద కోట్లు ఇవ్వడంలో కవిత కీలకపాత్ర ధారిగా గుర్తించింది. కవితకు బినామీగా రామచంద్ర పిల్లై ఉన్నారు.

మిగతా 2లో..

# బీఎస్పీకి ప్రవీణ్ కుమార్ రాజీనామా

బీఆర్ఎస్‌పార్టీలో చేరే అవకాశం



**హైదరాబాద్(జనంసాక్షి):**బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డా. ఆర్. ఎస్. ప్రవీణ్ కుమార్ పార్టీని వీడుతున్నట్లు ప్రకటించారు. కేసీఆర్ నివాసంలో భేటీ అనంతరం మీడియాతో మాట్లాడారు. వచ్చే లోక్ సభ ఎన్నికల్లో రాష్ట్రంలో బీఎస్పీ, బీఆర్ఎస్ మధ్య పొత్తులు పూర్తిగా విఫలం కావడంతో ఆయన కీలక నిర్ణయం తీసుకున్నారు. బీఎస్పీ, ఈ బీఆర్ఎస్ పొత్తు భగ్నం చేయాలని బీజేపీ విశ్వ ప్రయత్నం

మిగతా 2లో..

# కేజ్రీవాల్‌కు ఊరట

ఈడీ సమన్లపై బెయిల్ మంజూరు

రౌస్ అవెన్యూకోర్టు ఉత్తర్వులు

**న్యూఢిల్లీ(జనంసాక్షి):** ఢిల్లీ మద్యం కేసులో ఢిల్లీ సిఎం అరవింద్ కేజీ్రవాల్ కు బెయిల్ మంజూరు అయింది. ఎన్‌ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ సమన్ల కేసులో ముఖ్యమంత్రి కేజీ్రవాల్ శనివారం దేశ రాజధానిలోని కోర్టుకు హాజరయ్యారు. నగరంలోని రౌస్ అవెన్యూ కోర్టు అతనికి బెయిల్ మంజూరు చేసింది. రూ. లక్ష పూచీకత్తు, రూ. 15 వేల బాండ్ సమర్పించాలని కోర్టు ఆదేశించింది. ఈ కేసుకు సంబంధించి కేజీ్రవాల్

మిగతా 2లో..






# కవిత అరెస్టుపై కేటీఆర్, కేసీఆర్ ఎందుకు మాట్లాడటం లేదు?

### రేవంత్ సూటి ప్రశ్న.. పార్లమెంట్ ఎన్నికలు రెఫరెండమే

- వంద రోజుల పాలనే ఇందుకు నిదర్శనం
- ప్రజలిచ్చిన తీర్పుతో ముందుకు సాగుతున్నాం
- ఇచ్చిన ఆరు గ్యారెంటీలు అమలు చేసాం
- మాది ప్రజాప్రభుత్వం అని నిరూపించాం
- మమ్మల్ని టచ్ చేస్తే బీఆర్ఎస్‌లో మిగిలేది ముగ్గురే
- కవిత అరెస్ట్ అంతా మోడీ, కేసీఆర్ డ్రామాలు
- పార్లమెంట్ ఎన్నికల ముందు కొత్త నాటకం
- వందరోజుల పాలనపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

**హైదరాబాద్‌బ్యూరో(జనంసాక్షి):**'మార్పు కావాలి.. కాంగ్రెస్ రా వాలి' అనే నినాదంతో ప్రజల వద్దకు వెళ్లామని.. ప్రస్తుతం తాము ప్రజల్లోనే ఉన్నామని తెలంగాణ ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికలు తమ వందరోజుల పాలనకు రెఫరెండం అన్నారు. అలాగే కవిత విషయంలో మో డీ, కెసిఆర్ గ్రామాలు ఆడి రక్తి కట్టిస్తున్నారని విమర్శించారు. తమ ప్రభుత్వాన్ని టచ్ చేస్తే బిఆర్ఎస్‌లో మిగిలేది ముగ్గురే

మిగతా 2లో..

# అన్నదమ్ములోలే కొట్లాడుదాం

- ఏపీ పాలకులు ఢిల్లీలో గట్టిగా ప్రశ్నించలేకపోతున్నారు
- ఇక్కడి 25 ఎంపీ స్థానాలు మోదీ ఖాతాలోనే ఉంటాయి
- జగన్, చంద్రబాబు రాష్ట్రంలో వైరైనా.. ఢిల్లీలో మోదీ పక్కనే
- ఎప్పటికైనా షర్మిల ఏపీకి ముఖ్యమంత్రి అవుతుంది
- అప్పటివరకు మేం ఆమెకు అండగా ఉంటాం
- విశాఖ కాంగ్రెస్ సభలో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి



**అమరావతి(జనంసాక్షి):** ఏపీలో పాలకులు ఢిల్లీలో గట్టిగా ప్రశ్నించలేకపోతున్నారని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విమర్శించారు. విశాఖ స్టీల్ ప్లాంట్ మైదానంలో కాంగ్రెస్ నిర్వహిస్తున్న న్యాయసాధన సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 'ఇక్కడి 25 ఎంపీ స్థానాలు మోదీ ఖాతాలోనే ఉంటాయి. జగన్, చంద్రబాబు రాష్ట్రంలో వేర్వేరుగా ఉన్నా.. ఢిల్లీలో మోదీ పక్కనే ఉంటారు . వారిద్దరూ పాలించాలనుకుంటున్నారు గానీ ప్రశ్నించాలనుకోవట్లేదు అసహనం వ్యక్తం చేశారు. ఈ ప్రాంత సమస్యల మీద పోరాడే నాయకులు కావాలి' అని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఏపీకి కావాల్సింది పాలకులు కాదని, ప్రశ్నించే గొంతుకలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. 'వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ను గెలిపించండి అని కోరారు. మిమ్మల్ని ఎక్కువ అడగడం లేదు. 25 మంది ఎమ్మెల్యే లను, ఐదుగురు ఎంపీ లను ఇవ్వండి చాలు . షర్మిలమ్మ పోరాటం చేస్తారు అని హామీ ఇచ్చారు. ఎవరినైనా చొక్కా పట్టి ప్రశ్నిస్తారు.

మిగతా 2లో..



# ఎన్నికల పండగ మొదలైంది

- మరోసారి గెలుపు బిజెపిదే
- ఎన్నికల ప్రకటనకు ముందే ఫలితం తేలిపోయింది
- అత్యధిక సీట్లతో బీజేపీని బలపర్చండి
- ఇచ్చిన గ్యారెంటీలను అమలు చేసి చూపాం
- నాగర్‌కర్నూలు సభలో ప్రధాని మోడీ



**నాగర్ కర్నూల్ జిల్లా బ్యూరో,మార్చి 16(జనంసాక్షి):** కేంద్రంలో వరుసగా మూడోసారి బిజెపి గెలవాలని తెలంగాణ ప్రజలు కోరుకుంటున్నారని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. ఎన్నికల నోటిఫికేషన్‌కు ముందే బిజెపి గెలుపు ఖాయమైందని అన్నారు. దేశంలో మరోమారు మోడీని ప్రజలు కోరుకుంటున్నారని అన్నారు. నాగర్‌కర్నూల్ లో జరిగిన బీజేపీ విజయ సంకల్ప బహిరంగ సభలో ప్రధాని నరేంద్ర మోదీ ఈ వ్యాఖ్యలు చేశారు. నాగర్‌కర్నూల్ లో నిర్వహించిన పార్టీ బహిరంగ సభలో ప్రధాని మాట్లాడారు. భారాస పట్ల ప్రజలు తమ కోపాన్ని అసెంబ్లీ ఎన్నికల్లో చూపారని చెప్పారు. పదేళ్లుగా తెలంగాణ ప్రజల కలలను భారాస, కాంగ్రెస్ చిదిమేశాయన్నారు. ఇన్నేళ్లు భారాస అవినీతికి పాల్పడితే ఇప్పుడు తమ

మిగతా 2లో..

# హైతీలో క్షీణిస్తున్న శాంతి భద్రతలు

నేరస్థుల ఆధీనంలో 90 మంది భారతీయ పౌరులు

**హైతీ(జనంసాక్షి):** హైతీలో క్షీణిస్తున్న శాంతి భద్రతల దృష్ట్యా కరేబియన్ దేశం 90 మంది పౌరులను స్వదేశాలకు పంపాలని చూస్తోంది. హైతీలో 75 నుంచి 90 మంది భారతీయులు ఉన్నారని, వీరిలో 60 మంది అవసరమైతే భారత్‌కు తిరిగి రావాలని భారత అధికారుల వద్ద పేర్లు నమోదు చేసుకున్నారని విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ తెలిపారు. కరేబియన్ దేశం ప్రస్తుతం హైతీ నేరస్తుల ఆధీనంలో ఉంది. హైతీ రాజధాని, ఇతర ప్రాంతాలను క్రిమినల్ ముఠాలు

మిగతా 2లో..



# కాంగ్రెస్‌లోకి 'పసునూరి'



బీఆర్ఎస్‌కు రాజీనామా చేసిన వరంగల్ ఎంపీ దయాకర్

# నియంతృత్వాన్ని కూలదోసేందుకు చివరి అవకాశం

### కాంగ్రెస్‌పై బీజేపీ ఆర్థికదాడి చేపట్టింది: జైరామ్ రమేశ్



**ముంబై(జనంసాక్షి):**లోక్‌సభ ఎన్నికలకు ముందుగా కాంగ్రెస్ పార్టీ బ్యాంకు ఖాతాలు స్తంభింప చేయడం ద్వారా బిజెపి నేతృత్వంలోని ప్రభుత్వం 'సర్జికల్ దాడి' జరిపిందని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరామ్ రమేష్ శనివారం ఆరోపించారు. బిజెపి ప్రభుత్వం తద్వారా 'పన్ను ఉగ్రవాదం' ద్వారా కాంగ్రెస్‌కు 'ఆర్థిక చిక్కులు' సృష్టించిందని ఆయన ఆరోపించారు.

మిగతా 2లో..

# ఢిల్లీ ఏపీ భవన్ విభజన పూర్తి

కేంద్ర హోంశాఖ ఉత్తర్వులు

విభజనను అంగీకరించిన తెలంగాణ, ఆంధ్రా రాష్ట్రాలు

**న్యూఢిల్లీ(జనంసాక్షి):**దేశరాజధాని ఢిల్లీలోని ఏపీ భవన్ విభజన పంచాయతీ వీడింది. ఏపీ భవన్ విభజనపై రెండు రాష్ట్రాలు అధికారికంగా అంగీకర ముద్రను వేశాయి. ఏపీ భవన్ విభజన పై తెలంగాణ ప్రభుత్వ ప్రతిపాదనకు ఏపీ ప్రభుత్వం అంగీకారం తెలిపడంతో లైన్ క్లియర్ అయ్యింది. దీంతో కేంద్ర హోం శాఖ అధికారంగా ఉత్తరువులు జారీ చేసింది. ఏపీ భవన్ లో తెలంగాణకు

మిగతా 2లో..



## బీఎస్పీకి ప్రవీణ్ కుమార్ రాజీనామా

చేసిందని విమర్శించారు అన్నారు. ఎమ్మెల్సీ కవిత అరెస్టు కూడా అందులో భాగమేనని తెలిపారు. బీజేపీ కుట్రలకు బయపడి తాను నమ్ముకున్న విలువలకు తిలోదకాలు ఇవ్వలేనని, తన రాజకీయ ప్రస్థానాన్ని ఆపలేనని ప్రకటించారు. చివరి వరకు బహుజన వాదాన్ని తన గుండెల్లో పదిలంగా దాచుకుంటాటని ప్రజలకు హామీ ఇచ్చారు. ఇన్నాళు పార్టీలో సహకరించిన పార్టీ అధినేత్రి కుమారి మాయావతి ధన్యవాదాలు తెలిపిన ఆయన త్వరలోనే భవిష్యత్ కార్యాచరణను ప్రకటిస్తానని వెల్లడించారు. కొత్త మార్గంలో ప్రయాణించాల్సిన సమయం వచ్చిందని, పార్టీని వీడటం తప్ప మరో అవకాశం లేకుండాపోయిందని పేర్కొన్నారు. భారాస–బీఎస్పీ పొత్తు ఒప్పందంలో భాగంగా ఆయన నాగర్ కర్నూలు నుంచి పోటీ చేస్తారని ప్రకటించారు. అయితే అనూహ్యంగా బీఎస్పీని వీడడం సంచలనం కలిగించింది. ఎన్ని ఒడుదొడుకులు వచ్చినా ముందుకు సాగాల్సిందే. ఇదే నేను నమ్మిన నిజమైన ధర్మం. మా పొత్తు గురించి వార్త బయటకు వచ్చిన వెంటనే భాజపా దాన్ని భగ్నం చేయాలని విశ్వప్రయత్నాలు చేస్తోంది. ఈ కుట్రలకు భయపడి నేను నమ్ముకున్న విలువలకు తిలోదకాలు ఇవ్వలేను. నా ప్రస్థానాన్ని ఆపలేను. చివరి వరకు బహుజనవాదాన్ని నా గుండెల్లో పదిలంగా దాచుకుంటా అని ప్రవీణ్ కుమార్ తన పోస్ట్‌లో రాసుకొచ్చారు. తెలంగాణలో భవిష్యత్ కార్యాచరణపై నిర్ణయం తీసుకోవాల్సిన బాధ్యత ఇక బీఎస్పీదే అన్నారు. బీఎస్పీకి రాజీనామా చేసిన తరువాత ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్.. భారాస అధినేత కేసీఆర్‌తో సమావేశమయ్యారు. తన రాజకీయ భవిష్యత్‌పై నిర్ణయం ప్రకటించే అవకాశముంది.

## కాంగ్రెస్‌లోకి 'పసునూరి'

**హైదరాబాద్(జనంసాక్షి):** పార్లమెంట్ ఎన్నికల ముందు బీఆర్ఎస్ కు బిగ్ షాక్ తగిలింది. గులాబీ పార్టీకి ఇప్పటికే కీలక నేతలు రాజీనామా చేస్తున్నారు. బీఆర్ఎస్ నేతలు ఒక్కక్కరుగా ఆ పార్టీని వీడుతున్నారు. ఇదే కోవలో బీఆర్ఎస్ వరంగల్ ఎంపీ పసునూరి దయాకర్ బీఆర్ఎస్‌కు రాజీనామా చేసి హై కమాండ్‌కు పంపించారు. శనివారం నాడు ఎంపీ పసునూరి దయాకర్ కాంగ్రెస్‌లో చేరారు. పసునూరికి కండువా కప్పి పార్టీలోకి కాంగ్రెస్ నేత మహేష్ కుమార్ గౌడ్ ఆహ్వానించారు. ఈ సందర్భంగా దయాకర్ మాట్లాడుతూ... గత 23 ఏళ్ల నుంచి ఉద్యమంలో కార్యకర్తగా పని చేశానని తెలిపారు. రాను రాను ఉద్యమంలో మార్పులు చోటుచేసుకున్నాయని చెప్పారు. కాంగ్రెస్ ఆరు గ్యారంటీలు అమలు చేస్తోందని.. అందుకే ఆకర్షితుడనయ్యానని చెప్పారు. కాంగ్రెస్‌లో సామాన్య కార్యకర్తగా పనిచేస్తానని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి 30 ఏళ్ల నుంచి తనకు మిత్రుడని చెప్పారు. ఆయన ముఖ్యమంత్రి కావడం సంతోషంగా ఉందన్నారు. ప్రజల్లో కాంగ్రెస్ పార్టీపై నమ్మకం ఉందని తెలిపారు. బీఆర్ఎస్‌లో 13 ఏళ్ల నుంచి ఉన్నానని చెప్పారు. కేసీఆర్ ఉద్యమంతో సంబంధం లేని కడియం శ్రీహరి కూతురుకు ఎంపీ టికెట్ ఎలా ఇచ్చారని ప్రశ్నించారు. వరంగల్‌లో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకరరావు, ఎమ్మెల్యే కడియం శ్రీహరి పార్టీని భ్రష్టు పట్టించారని మండిపడ్డారు. ఎంపీగా తనకు ప్రోటోకాల్ ఇవ్వలేదని అన్నారు. అందరూ ఎంపీలకు ప్రోటోకాల్ ఇచ్చి తనను మాత్రం అవమానించారని ఆవేదన వ్యక్తం చేశారు. తనకు సమాచారం లేకుండా పార్టీ మీటింగ్‌లు పెట్టారని మండిపడ్డారు. తనపై వివక్ష చూపించారని చెప్పారు. వరంగల్‌లో ఏ కార్యక్రమాలకు పోవాలన్న తాను అనుమతి తీసుకోవాలా? అని నిలదీశారు. కాంగ్రెస్‌లో స్వేచ్ఛ గల కార్యకర్తగా పనిచేస్తానని పసునూరి దయాకర్ అన్నారు.

## కేజ్రీవాల్‌కు ఊరట

కోర్టుకు హాజరుకావడం ఇదే తొలిసారి. చివరి విచారణలో, అతను వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కోర్టుకు హాజరయ్యారు. ఢిల్లీ ఎక్సైజ్ పాలసీ కేసులో విచారణలో పాల్గొనాలని తమ సమన్లను ధిక్కరించినందుకు కేజ్రీవాల్‌పై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ రెండు ఫిర్యాదులు దాఖలు చేసింది. మద్యం కుంభకోణం కేసులో ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ శనివారం కోర్టు ముందు హాజరయ్యారు. ఈ కేసులో ఆయనకు బెయిల్ లభించింది. రూ.15000 బాండ్, రూ.లక్ష పూచీకత్తుతో న్యాయస్థానం దీన్ని మంజూరు చేసింది. అనంతరం న్యాయమూర్తి అనుమతితో కోర్టు నుంచి కేజ్రీవాల్ వెళ్లిపోయారు. మద్యం కుంభకోణం కేసులో విచారణ నిమిత్తం కేజ్రీవాల్‌కు ఇప్పటి వరకు ఎనిమిదిసార్లు ఈడీ సమన్లు పంపిన విషయం తెలిసిందే. వాటిని ఆయన తిరస్కరించారు. ఈ క్రమంలోనే గత నెల ఈడీ కోర్టులో ఫిర్యాదు చేసింది. దీనిపై అప్పుడు విచారణ జరిపిన న్యాయస్థానం.. ఫిబ్రవరి 17న కోర్టుకు రావాలని ఆదేశించింది. ఆ సమయంలో అసెంబ్లీలో విశ్వాస పరీక్ష ఉన్నందున వర్చువల్‌గా హాజరైన సీఎం.. తదుపరి విచారణకు వ్యక్తిగతంగా హాజరవుతానని అభ్యర్థించారు. ఇందుకు అంగీకరించిన న్యాయస్థానం విచారణను వాయిదా వేసింది. ఈ అంశం కోర్టులో పెండింగ్‌లో ఉండగానే ఈడీ ఆయనకు మరిన్ని సమన్లు జారీ చేసింది. చివరిసారిగా మార్చి 4న విచారణకు రావాలని పిలవగా.. సీఎం గైర్హాజరయ్యారు. అయితే, విచారణను ఎదుర్కొనేందుకు తాను సిద్ధంగా ఉన్నానని ఈడీకి సమాధానం పంపారు. మార్చి 12 తర్వాత వర్చువల్‌గా హాజరవుతానని షరతు విధించారు. దీంతో ఈడీ మరోసారి కోర్టును ఆశ్రయించగా.. మార్చి 16వ తేదీన తప్పనిసరిగా తమ ఎదుట హాజరుకావాలని కోర్టు ఆదేశించింది. దానిలో భాగంగానే ఈ రోజు ఆయన న్యాయస్థానానికి వచ్చారు. కేజ్రీవాల్‌పై మోపిన అభియోగాలు బెయిల్ పొందడానికి అవకాశం ఉన్న సెక్షన్లని న్యాయమూర్తి పేర్కొన్నారు. ఈడీ చేసిన రెండు ఫిర్యాదుల్లో ఆయనకు బెయిల్ మంజూరు చేశారు. అనంతరం న్యాయమూర్తి అనుమతితో సీఎం కోర్టు నుంచి వెళ్లిపోయారు.

## ఎన్నికల పండగ మొదలైంది

వంతు వచ్చిందని కాంగ్రెస్ భావిస్తోంది. భారాస, కాంగ్రెస్ అనే రెండు విసుర్రాళ్ల మధ్య తెలంగాణ నలిగిపోయిందన్నారు. రాష్ట్రాన్ని నాశనం చేసేందుకు కాంగ్రెస్‌కు ఈ ఐదేళ్లు చాలని ప్రధాని దుయ్యబట్టారు. భాజపాను గెలిపించండి.. మీ ఆకాంక్షలను నేరవేరుస్తాం. మీ అభివృద్ధి కోసం నేను రాత్రి, పగలూ పనిచేస్తాను. నిన్న మల్కాజిగిరిలో ప్రజలు వీధుల్లో బారులు తీరి మద్దతు తెలిపారు. మా పార్టీ ఎంపీలను భారీ సంఖ్యలో గెలిపిస్తే అప్పుడు కాంగ్రెస్ ఆటలు సాగవన్నారు. కాంగ్రెస్ ఆ పార్టీ 'గరీబీ హఠావో' అని దశాబ్దాల క్రితమే నినాదం ఇచ్చింది. కానీ పేదరికం పోయిందా? కాంగ్రెస్ పాలన అంతా మోసం, దోపిడీ మాత్రమే. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీలను ఓటు బ్యాంకుగానే చూసింది. భాజపాకు పూర్తి మెజారిటీ ఇచ్చిన తర్వాతే దేశంలో మార్పు మొదలైందిని మోడీ గుర్తు చేశారు. . మార్పునకు గ్యారంటీ.. మోదీ గ్యారంటీ మాత్రమే. నేను నా కోసం.. ఒక్కరోజు కూడా వినియోగించుకోలేదు. రేయింబవళ్లు 140 కోట్ల ప్రజల కోసమే పని చేస్తున్నాను. ఆర్టికల్ 370, అయోధ్య రామాలయం నిర్మాణం ఇందుకు కొన్ని ఉదాహరణలు అని మోదీ తెలిపారు. తెలంగాణలో ప్రజల కోసం కోటి బ్యాంకు ఖాతాలు తెరిచాం. కోటిన్నర మందికి బీమా కల్పించాం. 67 లక్షల మందికి ముద్రా రుణాలు అందించాం. 80 లక్షల మంది ఆయుష్మాన్ పథకం కింద లబ్ధి పొందారు. భాజపా పాలనలో ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, రైతులకే ఎక్కువ మేలు జరిగిందని మోడీ గుర్తు చేశారు. కాంగ్రెస్ సామాజిక న్యాయం పేరుతో రాజకీయంగా పబ్బం గడుపుతోంది. గిరిజన మహిళ ద్రౌపదీ ముర్మును రాష్ట్రపతి ఎన్నికల్లో ఓడించేందుకు ఆ పార్టీ ప్రయత్నించింది. యాదాద్రిలో చిన్నపీట వేసి ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్కను కూడా అవమానించింది. దళిత బంధు పేరిట కేసీఆర్ మోసం చేశారు. దళితుడినే తెలంగాణకు తొలి సీఎం చేస్తామని మాట తప్పారు. కొత్త రాజ్యాంగం అవసరమంటూ అంబేడ్కర్‌ను అవమానించారు అని మోదీ విమర్శించారు. తెలంగాణను మన దేశంలో 'గేట్‌వే ఆఫ్ సౌత్'గా పిలుస్తారని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. కానీ అలాంటి రాష్ట్రాన్ని దశాబ్దాలుగా అబద్దాలు, దోపిడీల పేరుతో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు దోచుకున్నాయని ఆరోపించారు. కాంగ్రెస్ తెలంగాణను ఎప్పటికీ అభివృద్ధి చేయలేదని ప్రధాని మోదీ ఈ సందర్భంగా అన్నారు. దేశంలో పేదరిక నిర్మూలన నినాదాన్ని కాంగ్రెస్ దశాబ్దాలుగా ఇచ్చింది కానీ పేదల జీవితాల్లో ఏమైనా మార్పు వచ్చిందా అని ప్రశ్నించారు.

# మోగిన ఎన్నికల నగారా

ఎన్నికల ఫలితాలను వెల్లడించనున్నారు. ఆంధ్రప్రదేశ్, అరుణాచల్‌ప్రదేశ్, సిక్కిం రాష్ట్రాల అసెంబ్లీలకు ఒకే దశలో, ఒడిశాకు రెండు దశల్లో ఎన్నికలు జరుగనున్నాయి. అరుణాచల్ ప్రదేశ్, సిక్కిం రాష్ట్రాల అసెంబ్లీలకు లోక్‌సభ తొలి దశ ఎన్నికలతోపాటు ఏప్రిల్ 19న పోలింగ్ జరగనుంది. ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీకి కూడా లోక్‌సభ నాలుగో దశ ఎన్నికలతోపాటు మే 13న ఒకే దశలో పోలింగ్ నిర్వహించనున్నారు. ఒడిశా రాష్ట్ర అసెంబ్లీకి లోక్‌సభ నాలుగు, ఐదు, ఆరు, ఏడు దశల ఎన్నికలతోపాటు నాలుగు దశల్లో మే 13న, మే 20న, మే 25, జూన్ 1న పోలింగ్ జరుగనుంది. ఇక కేవలం లోక్‌సభ ఎన్నికల పోలింగ్ విషయానికి వస్తే.. అరుణాచల్ ప్రదేశ్, అండమాన్ నికోబార్ దీవులు, ఆంధ్రప్రదేశ్, చండీఘర్, డామన్ డయ్యూ, ఢిల్లీ, గోవా, గుజరాత్, హిమాచల్ ప్రదేశ్, హర్యానా, కేరళ, లక్షద్వీప్, లడఖ్, మిజోరం, మేఘలాయ, నాగలాండ్, పుదుచ్చేరి, సిక్కిం, తమిళనాడు, పంజాబ్, తెలంగాణ, ఉత్తరాఖండ్లలో సింగిల్ ఫేజ్‌లో పోలింగ్ నిర్వహించనున్నారు. అదేవిధంగా కర్ణాటక, రాజస్థాన్, త్రిపుర, మణిపూర్‌లలో రెండు దశల్లో.. ఛత్తీస్‌గఢ్, అసోం రాష్ట్రాల్లో మూడు దశల్లో.. ఒడిశా, మధ్యప్రదేశ్, జార్ఖండ్‌లలో ఐదు దశల్లో.. మహారాష్ట్ర, జమ్ముకశ్మీర్‌లలో ఆరు దశల్లో, ఉత్తరప్రదేశ్, బీహార్, వెస్ట్ బెంగాల్లో ఏడు దశల్లో పోలింగ్ నిర్వహించనున్నారు. సార్వత్రిక ఎన్నికలతోపాటే తెలంగాణ సహా వివిధ రాష్ట్రాల్లో మొత్తం 26 అసెంబ్లీ స్థానాలకు ఉప ఎన్నికలు నిర్వహిస్తున్నట్లు సీఈసీ రాజీవ్‌కుమార్ చెప్పారు. తెలంగాణ లో కంటోన్మెంట్ ఎమ్మెల్యే లాస్య నందిత రోడ్డు ప్రమాదంలో మరణించడంతో అసెంబ్లీ స్థానం ఖాళీ అయ్యింది. మొత్తం 543 లోక్‌సభ స్థానాల్లో 412 జనరల్ స్థానాలు కాగా, 84 ఎస్సీ రిజర్వ్‌డ్, 47 ఎస్టీ రిజర్వ్‌డ్ స్థానాలు ఉన్నాయని ఆయన చెప్పారు.కాగా, ఈ సాధారణ ఎన్నికల్లో మొత్తం 97 కోట్ల మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోబోతున్నారని చీఫ్ ఎలక్షన్ కమిషనర్ రాజీవ్ కుమార్ చెప్పారు. అందులో కోటీ 82 లక్షల మంది కొత్త ఓటర్లు ఉన్నారని అన్నారు. లోక్‌సభ ఎన్నికల నిర్వహణ కోసం మొత్తం 12 లక్షల పోలింగ్ స్టేషన్‌లను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. 55 లక్షల ఈవీఎంలను సిద్ధం చేసినట్లు వెల్లడించారు. ఎన్నికల విధుల్లో మొత్తం 1.5 కోట్ల మంది ఉద్యోగులు పాలుపంచుకోనున్నారని చెప్పారు. ఇకపోతే ప్రస్తుతం ఉన్న 17వ లోక్‌సభ కాలపరిమితి వచ్చే జూన్ 16వ తేదీతో ముగియనుంది. దాంతో కేంద్ర ఎన్నికల సంఘం లోక్‌సభ ఎన్నికలతో పాటు ఏపీ, ఒడిశా, అరుణాచల్ ప్రదేశ్, సిక్కిం రాష్ట్రాల ఎన్నికల షెడ్యూల్ విడుదల చేసింది. దాంతో దేశ వ్యాప్తంగా ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిందని సీఈసీ స్పష్టం చేశారు. జమ్ముకశ్మీర్‌లో ఇంకా ఎన్నికలు జరగాల్సి ఉందని తెలిపారు. దేశ వ్యాప్తంగా మొత్తం 7 దశలలో ఎన్నికలు జరగనుండగా.. ఏపీలో 4వ దశలో అసెంబ్లీకి, లోక్‌సభకు ఒకేసారి ఎన్నికలు నిర్వహించ నున్నారు. ఏప్రిల్ 18న ఏపీ ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదల చేయనున్నామని ఈసీ స్పష్టం చేసింది. అదే రోజు నుంచి నామినేషన్లు స్వీకరించనున్నారు. ఏప్రిల్ 25వ తేదీ వరకు నామినేషన్లు దాఖలు చేసుకునే అవకాశం ఉంటుంది. 26వ తేదీన నామినేషన్ల పరిశీలించనున్నారు. అభ్యర్థులు నామినేషన్లు ఉపసంహరణకు ఏప్రిల్ 29 వరకు ఛాన్స్ ఇచ్చారు. మే 13న ఎన్నికలు నిర్వహించి, జూన్ 4వ తేదీన ఓట్లు లెక్కించి ఫలితాలు ప్రకటిస్తారు. దాదాపు 12 రాష్ట్రాల్లో పురుషుల కన్నా మహిళా ఓటర్ల సంఖ్యే అధికం. దాదాపు కోటిన్నర మంది అధికారులు ఎన్నికల పక్రియలో భాగం కానున్నారు. ఎన్నికల నిర్వహణ కోసం 55 లక్షల ఈవీఎమ్‌లు, 4 లక్షల వాహనాలు సిద్ధం చేస్తామని సీఈసీ రాజీవ్ కుమార్ స్పష్టం చేశారు. 85 ఏళ్లకు పైబడిన వృద్ధులు, 40 శాతం కన్నా ఎక్కువ వైకల్యం ఉన్నవారికి ఇంటినుంచే ఓటు అవకాశం కల్పించారు. దేశ వ్యాప్తంగా పురుష ఓటర్లు 49.7 కోట్లు ఉండగా, మహిళా ఓటర్లు 47.1 కోట్లు ఉన్నారు. 88.4 లక్షల మంది దివ్యాంగ ఓటర్లు ఉండా, 1.85 కోట్ల మంది తొలిసారి ఓటు హక్కు వినియోగించుకోనున్నారు. ప్రతి 1,000 మంది పురుషులకు 948 మంది మహిళా ఓటర్లు ఉన్నారు. మొత్తం ఓటర్లలో 48 వేల మంది ట్రాన్స్ జెండర్లు ఉన్నారు.

**ఎన్నికల్లో హింసకు తావు లేకుండా చర్యలు**

ఎన్నికల్లో హింసకు తావు లేకుండా చూస్తామని కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్ అన్నారు. ఈ క్రమంలో మూడేళ్లకు పైగా ఒకే చోట ఉన్న పోస్టులను మార్చాలని జిల్లా మెజిస్ట్రేట్‌కు కఠిన ఆదేశాలు ఇచ్చామని వెల్లడించారు. భద్రత దృష్ట్యా కొన్ని చోట్ల డ్రోన్లతో నిఘా కూడా ఉంచనున్నట్లు స్పష్టం చేశారు. గత కొన్ని ఎన్నికల్లో కోర్టు కేసులు తగ్గుముఖం పట్టాయని ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్ అన్నారు. తప్పుడు వార్తలపై చర్యలు తీసుకున్నట్లు చెప్పారు. అంతేకాదు గత ఎన్నికల్లో రూ.3400 కోట్ల నగదు స్వాధీనం చేస్తున్నామని, ఇది 837 శాతం ఎక్కువ అని చెప్పారు. ఈ నేపథ్యంలో 1.5 కోట్ల మంది పోలింగ్ అధికారులు, భద్రతా సిబ్బందితో ఏర్పాట్లు చేస్తున్నట్లు వెల్లడించారు. దీంతోపాటు 4 లక్షల వాహనాలు కూడా ఏర్పాటు చేస్తున్నామని ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్ తెలిపారు. అయితే ఈసారి ఎన్నికల కోసం 10.5 లక్షలకు పైగా పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. ఇదే సమయంలో 55 లక్షలకు పైగా ఈవీఎంలను ఉపయోగించనున్నట్లు పేర్కొన్నారు. దేశంలో 100 ఏళు పైబడిన ఓటర్లు 2 లక్షలకు పైగా ఉన్నారని ప్రధాన ఎన్నికల కమిషనర్ చెప్పారు. 85 ఏళ్లు పైబడిన ఓటర్లు తమ ఇళ్లకు వెళ్లి ఓటు వేపిస్తామని చెప్పారు. ఈసారి దేశంలోనే తొలిసారిగా 85 ఏళ్లు పైబడిన ఓటర్లు, 40శాతం కంటే ఎక్కువ ఉన్నట్లు చెప్పారు. అయితే ఈ ఓటర్లకు ఫారమ్‌లు పంపి ఇంటి వద్ద నుంచి ఓటు వేసే విధానాన్ని అమలు చేయనున్నట్లు మొత్తం ఏడు దశల్లో దేశవ్యాప్తంగా ఎన్నికలు నిర్వహించబడతాయని స్పష్టం చేసింది. ఇకపోతే తమతమ నియోజకవర్గాల్లో ఎవరు పోటీ చేస్తున్నారు? ఆ అభ్యర్థి చరిత్ర ఏంటి? క్రిమినల్ రికార్డ్ కలిగి ఉన్నాడా? అనే వివరాలను తెలుసుకోవడానికి 'నో యువర్ క్యాండిడేట్ అనే అప్లికేషన్ ఓటర్ల కోసం అందుబాటులోకి ఉందని రాజీవ్ కుమార్ తెలిపారు. ఆ అభ్యర్థుల ఆస్తుల దగ్గర నుంచి కేసుల వివరాల దాకా.. ప్రతి విషయం అందులో ఉంటాయని తెలిపారు. ఒకవేళ ఓ అభ్యర్థి క్రిమినల్ రికార్డ్ కలిగి ఉంటే.. ఆ వివరాలను అతను తప్పకుండా న్యూస్ పేపర్లు, టీవీలకు మూడుసార్లు ఇవ్వాల్సి ఉంటుందని అన్నారు. అలాగే.. క్రిమినల్ రికార్డ్ కలిగిన అభ్యర్థిని ఏ ఆధారంగా ఆయా నియోజకవర్గాల్లో పోటీకి రంగంలోకి దింపాలన్న వివరణ రాజకీయ పార్టీలు ఇవ్వాల్సిందేనని తేల్చి చెప్పారు. అంతేకాదు.. అవినీతి అక్రమాలను అరికట్టేందుకు తాము ఓటర్ల సహకారంతో సాంకేతికతను వినియోగించుకోవాలని అనుకుంటున్నామని రాజీవ్ కుమార్ పేర్కొన్నారు. ఓటర్లకు ఏదైనా ఫిర్యాదు చేయాలనుకుంటే.. 'సీ–విజిల్' యాప్‌ని ఉపయోగించాలని కోరారు. డబ్బులు పంచుతున్నా, ఉచితాలు సరఫరా చేస్తున్నా, నియమాలకు విరుద్ధంగా ప్రచారం నిర్వహిస్తున్నా.. వెంటనే ఒక ఫోటో తీసి, యాప్‌లో తమకు ఫిర్యాదు అందజేయాలని అన్నారు. అప్పుడు మొబైల్ లొకేషన్ ఆధారంగా.. ఆ ప్రాంతానికి తమ బృందాన్ని 100 నిమిషాల్లోపే పంపిస్తామని.. వెంటనే తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

**లోక్‌సభ ఎన్నికల తరవాతే కాశ్మీర్ ఎన్నికలు**

లోక్‌సభ ఎన్నికల తర్వాతనే జమ్మూ కశ్మీరు అసెంబ్లీ ఎన్నికలు జరుగుతాయని ప్రధాన ఎన్నికల కమిషనర్(సిఇసి) రాజీవ్ కుమార్ వెల్లడించారు. భద్రతా కోణంలో చూస్తే అక్కడ లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికలను ఏకకాలంలో నిర్వహించడం సాధ్యం కాదని ఆయన తెలిపారు. శనివారం ఆయన 2024 సార్వత్రిక, కొన్ని రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్‌ను విడుదల చేశారు.

## కవితకు వారం రోజుల ఈడీ కస్టడీ

అతని ద్వారా కవిత మొత్తం వ్యవహారం నడిపించారు. ఎంపీ మాగుంట ద్వారా రూ. 30 కోట్లను కవిత ఢిల్లీకి చేర్చారని.... రూ. 30 కోట్లను అభిషేక్ బోయినపల్లి ఢిల్లీకి తీసుకెళ్లాడని ఈడీ పేర్కొంది. ఆప్‌కు 100 కోట్లు ఇవ్వడంతో కవిత కీలక పాత్ర వహించారని ఈడీపేర్కొంది. బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు బిగ్ షాక్ తగిలింది. ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో అరెస్టయిన కవితను రౌస్ అవెన్యూ కోర్టులో ఈడీ హాజరుపరిచింది. కస్టడీ ఇవ్వాలని ఈడీ అధికారులు కోర్టును కోరగా.. 7 రోజుల పాటు కస్టడీకి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. దీంతో కవిత ఈ నెల 23 వరకు ఈడీ కస్టడీలోనే ఉండనున్నారు. కనీసం 10 రోజులు కస్టడీకి ఇవ్వాలని ఈడీ అధికారులు కోర్టును కోరారు. అయితే.. వారం రోజుల కస్టడీకి మాత్రమే జస్టిస్ నాగపాల్ అనుమతించడం జరిగింది. కాగా.. శుక్రవారం నాడు కవిత ఇంటిపై ఐటీ, ఈడీ జాయింట్ సోదాలు నిర్వహించిన అనంతరం.. కవితను అరెస్ట్ చేసి ఢిల్లీకి తరలించిన సంగతి తెలిసిందే. శనివారం ఉదయం వైద్య పరీక్షల నిమిత్తం రౌస్ అవెన్యూ కోర్టులో ఈడీ అధికారులు హాజరుపరిచారు. కస్టడీ ఇవ్వాలని ఈడీ కోరగా పైవిధంగా కోర్టు తీర్పును వెలువరించింది. ఇదిలా ఉంటే.. తనపై చర్యలు తీసుకో వద్దన్న కవిత పిటిషన్ సుప్రీంకోర్టులో మంగళవారం నాడు విచారణకు రానుంది. దీంతో అత్యున్నత న్యాయస్థానంలో ఎలాంటి తీర్పు వస్తుందనే దానిపైనా సర్వత్రా ఆసక్తి నెలకొంది..

**లిక్కర్ స్కామ్‌లో కవితకు మరో షాక్**

ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో అరెస్ట్ అయిన బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితకు అన్నీ ఎదురు దెబ్బలే తగులుతున్నాయి! శుక్రవారం నాడు సోదాలు అని చెప్పి ఈడీ, ఐటీ రంగంలోకి దిగడం.. సడన్‌గా అరెస్ట్ చేయడం.. రౌస్ అవెన్యూ కోర్టులో హాజరుపరచగా ఈడీ కస్టడీకి ఇవ్వడం.. ఈ వరుస షాకులతో సతమతమవుతున్న కవితకు ఇది మరో ట్విస్ట్ ఇచ్చింది. కవిత భర్త అనిల్ , కవిత పీఆర్వో రాజేష్‌తో సహా మరో ముగ్గురికి ఈడీ నోటీసులు జారీ చేసింది. సోమవారం నాడు వీరంతా విచారణకు హాజరు కావాల్సిందేనని నోటీసుల్లో ఈడీ ఆదేశించింది. ఇప్పటికే ఈ ఐదుగురికి సంబంధించిన ఫోన్లను ఈడీ అధికారులు సీజ్ చేశారు. విచారణకు వెళ్తే పరిస్థితేంటి..? అని నోటీసులు అందుకున్న కవిత భర్త కంగారు పడుతున్నట్లుగా తెలుస్తోంది. ఇప్పటికే కస్టడీ రిపోర్టులో.. లిక్కర్ స్కామ్‌లో ప్రధాన సూత్రధారుల్లో కవిత ఒకరని.. స్కామ్‌లో కవిత కుట్రదారు, లబ్ధిదారు అని ఈడీ తేల్చేసింది. దీంతో ఈ పరిస్థితుల్లో కవిత భర్త విచారణకు వెళ్తే ఎలా ఉంటుంది..? అని న్యాయ నిపుణులతో చర్చించే పనిలో ఉన్నారట. ఇప్పటికే ఫోన్లు సీజ్ చేసిన ఈడీ కీలక సమాచారమే సేకరించిందని ఢిల్లీ వర్గాలు చెబుతున్నాయి.

## నియంతృత్వాన్ని కూలదోసేందుకు చివరి అవకాశం

రాహుల్ గాంధీ నాయకత్వంలో భారత్ జోడో న్యాయ్ యాత్ర ఠాణె నుంచి ముంబయిలోకి ప్రవేశించిన సందర్భంలో విలేకరుల గోష్ఠిలో మాట్లాడిన జైరామ్ రమేష్ కేంద్ర ప్రభుత్వ 'ఒక దేశం ఒక ఎన్నిక' విధానాన్ని ఆక్షేపించారు. ప్రధాని నరేంద్ర మోదీ లక్ష్యం 'ఒక దేశం ఎన్నిక రహితం'గా మార్చడమే అని ఆయన ఆరోపించారు.

## హైతీలో క్షీణిస్తున్న శాంతి భద్రతలు

స్వాధీనం చేసుకున్నాయి. హైతీలో చిక్కుకుపోయిన 90 మంది భారతీయ పౌరులు భద్రతా పరిస్థితి క్షీణించిన తర్వాత తరలించడానికి సిద్ధంగా ఉన్నారు. హైతీ ప్రభుత్వ నిర్మాణాలు, సామాజిక వ్యవస్థ పతనం అంచున ఉంది. చిక్కుల్లో పడిన ప్రధాన మంత్రి ఏరియల్ హెన్రీ పదవీ విరమణ చేయడానికి సిద్ధమయ్యారు. ఇంతలో కరేబియన్ కమ్యూనిటీ, కామన్ మార్కెట్ గవర్నింగ్ కౌన్సిల్ ఏర్పాటు కోసం చర్చలు ప్రారంభించాయి. హైతీలో ఉన్న మదర్ థెరిసా స్థాపించిన కోల్‌కతాకు చెందిన మిషనరీస్ ఆఫ్ ఛారిటీ నుండి 30 మందికి పైగా సన్యాసినులను భారతదేశం సంప్రదించింది. అయితే వారందరూ తిరిగి రావడానికి రెడీగా ఉన్నారా అనేది ఇప్పటికైతే స్పష్టంగా తెలీదు. హైతీలో భారతదేశానికి రాయబార కార్యాలయం లేదు. దేశంలోని పరిస్థితిని డొమినికన్ రిపబ్లిక్ రాజధాని శాంటో డొమింగోలోని ఇండియన్ మిషన్, న్యూ ఢిల్లీలోని విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ పర్యవేక్షిస్తోంది. హైతీకి కూడా గుర్తింపు పొందిన శాంటో డొమింగోలోని భారత రాయబార కార్యాలయం, హైతీ రాజధాని పోర్ట్–ఓ–ప్రిన్స్.. దేశంలోని ఇతర ప్రాంతాలలోని భారతీయులందరితో సన్నిహితంగా ఉంది. హైతీ రాజకీయ నాయకులు, పార్టీల మధ్య అంతర్గత పోరు కారణంగా పరివర్తన మండలిని ఏర్పాటు చేయాలనే ప్రతిపాదన ఇబ్బందుల్లో పడింది.

## ఢిల్లీ ఏపీ భవన్ విభజన పూర్తి

8 ఎకరాల 24 గుంటలు కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. తెలంగాణకు శబరి బ్లాక్ 3 ఎకరాలు, పటౌడి హౌజ్ 5 ఎకరాల 24 గుంటలు కేటాయిస్తున్నట్టు ఉత్తర్వుల్లో పేర్కొంది. ఇక ఏపీ విషయానికి వస్తే.. ఆంధ్రప్రదేశ్ కు మొత్తం 11 ఎకరాల 53 గుంటల భూమిని కేటాయిస్తున్నట్టు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. 5 ఎకరాల 78 గుంటల గోదావరి, స్వర్ణముఖి బ్లాక్ లు కేటాయించింది. నర్సింగ్ హాస్టల్ లో 3 ఎకరాల 35 గుంటలు, పటౌడి హౌజ్ లో 2 ఎకరాల 39 గుంటల భూమిని కేటాయించింది. ఈ మొత్తం ప్రతిపాదనకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలు ఆంగీకారం తెలిపాయి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విభజన జరిగి దాదాపు పది సంవత్సరాల తర్వాత ఏపీ భవన్ విభజన అంశం ఎట్టకేలకు ఓ కొలిక్కి వచ్చింది. ఏపీ భవన్‌ను విభజన చేస్తూ శనివారం కేంద్ర హోంశాఖ అధికారికంగా ఉత్తర్వులు జారీ చేసింది. ఏపీ భవన్ విభజనపై తెలంగాణ ప్రభుత్వ ప్రతిపాదనకు ఏపీ అంగీకారం తెలిపింది. ఢిల్లీ అశోకా రోడ్డుతో పాటు మాధవరావు సింధియా మార్గ్‌లో కలిపి రెండు రాష్ట్రాల 19.733 ఎకరాల భూమి ఉంది. ఇందులో తెలంగాణ వాటాగా 8.245 ఎకరాలు.. ఏపీ వాటాగా11.536 ఎకరాలు కేటాయిస్తూ నిర్ణయం తీసుకుంది. దీంతో ఇక తెలంగాణ త్వరలోనే కొత్త భవనాలను నిర్మించే అవకాశం ఉంది.

## కవిత అరెస్టుపై కేటీఆర్,కేసీఆర్ ఎందుకు మాట్లాడటం లేదు

అని కూడా హెచ్చరించారు. ప్రజాపాలనకు వంద రోజులు పూర్తికానున్న నేపథ్యంలో మంత్రులతో కలిసి సీఎం రేవంత్ మీడియాతో మాట్లాడారు. గత పదేళ్ల పాలనలో వంద సంవత్సరాలకు సరిపడా కేసీఆర్ ప్రభుత్వం విధ్వంసం చేసింది. రాష్ట్రాన్ని పూర్తిగా అప్పుల ఊబిలోకి దింపిందని రేవంత్ రెడ్డి ఆరోపించారు. గతంలో సీఎం దర్శనమే భాగ్యం అన్నట్లు ఉండేది. మా వంద రోజుల పాలన సంపూర్ణ సంతృప్తినిచ్చింది. అధికారం చేపట్టిన 24 గంటల్లోనే తొలి హామీ అమలు చేశాం. మహిళలు ఉచిత బస్సు ప్రయాణాన్ని వినియోగించుకుంటున్నారు. ప్రతి నియోజకవర్గంలో 3500 ఇళ్ల పథకాన్ని ప్రారంభించాం. 3 నెలల్లో 30 వేల ఉద్యోగాలు ఇచ్చి చరిత్ర సృష్టించాం అన్నారు. గత భారాస ప్రభుత్వం టీఎస్‌పీఎస్‌సీని అవినీతికి అడ్డాగా మార్చింది. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ప్రక్షాళన చేపట్టాం. ఉచిత విద్యుత్ హామీ అమలులో భాగంగా 38 లక్షల జీరో బిల్లులు అందజేశాం. ఇచ్చిన ఆరు గ్యారంటీల అమలు లక్ష్యంగా పనిచేశాం. పన్ను ఎగవేతదారులపై కఠినంగా వ్యవహరించి.. ఆదాయాన్ని స్థిరీకరించాం అని అన్నారు. ఈ సందర్భంగా కవిత అరెస్టు విషయంపై సీఎం స్పందించారు. కవిత అరెస్టును కేసీఆర్ ఖండించలేదు. ఆయన మౌనాన్ని ఏవిధంగా అర్థం చేసుకోవాలి. ఆమె అరెస్టుపై కేసీఆర్, నరేంద్ర మోదీ ఎందుకు మౌనంగా ఉన్నారు. దాని వెనక వ్యూహం ఏంటి? గతంలో ఈడీ వచ్చాక మోదీ వచ్చేవారు.. కానీ నిన్న మాత్రం మోదీ, ఈడీ కలిసే వచ్చారు. కేసీఆర్ కుటుంబం, భాజపా మద్యం కుంభకోణాన్ని నిరంతర ధారావాహికలా నడిపించారు. ఈ అరెస్ట్ భాజపా, భారాస ఆడుతున్న డ్రామాగా రేవంత్ అభివర్ణించారు. ఎన్నికల షెడ్యూల్‌కు ఒక రోజు ముందు జరిగిన ఈ పరిణామాన్ని ఏమని అర్థం చేసుకోవాలి? 12 స్థానాల్లో కాంగ్రెస్ గెలుస్తుందని సర్వేలన్నీ చెబుతున్నాయి. మమ్మల్ని దెబ్బతీసేందుకు భాజపా–భారాస చిల్లర రాజకీయాలు చేస్తున్నాయని మండిపడ్డారు. ఈ అరెస్టు ఎన్నికల స్టంట్. రాష్ట్రానికి మోదీ చేసిందేమీ లేదు. ప్రధానిగా ఆయన చౌకబారు ప్రకటనలు చేయడం సరికాదు. తెలంగాణను అవమానించిన మోదీకి ఇక్కడ ఓట్లు అడిగే అర్హత లేదని రేవంత్ మండిపడ్డారు. అలాగే ఎమ్మెల్సీ కవిత అరెస్ట్ పై సీఎం రేవంత్ రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. కవిత విషయంలో తండ్రిగా కేసీఆర్ ఇంకా రియాక్ట్ కాకపోవడం ఆశ్చర్యం కలిగిస్తోంది. కనీసం పార్టీ సభ్యురాలిగా కూడా కవితను చూడడం లేదన్నారు. మోదీ, కేసీఆర్ డ్రామాలు ఆపాలన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ ను దెబ్బకొట్టేందుకు నాటకం ఆడుతున్నారని రేవంత్ రెడ్డి అన్నారు. లిక్కర్ స్కాంపై కేసీఆర్ కుటుంబం, బీజేపీ ప్రభుత్వం సీరియల్‌లో మాదిరిగా డ్రామా చేస్తున్నారని అన్నారు. ఇద్దరూ కలిసి వ్యూహాత్మక రాజకీయ ఎత్తుగడ చేస్తున్నారన్నారు. ఈ డ్రామాను తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారన్నారు. వందరోజుల్లో ప్రజలు చూపించిన సానుభూతి మరువలేనిదని తెలిపారు. ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తామని మాట ఇస్తున్నామని మరోసారి స్పష్టం చేశారు. అపరిష్కృ తంగా ఉన్న సమస్యలన్నింటినీ పరిష్కస్తామన్నారు. 8 లక్షల మంది 500 రూపాయలకే సిలిండర్ కొన్నారని.. 37 లక్షల మందికి జీరో బిల్ ఇచ్చామని తెలిపారు. ఎన్నికల కోడ్ వల్ల కొందరికి జీరో బిల్ ఇవ్వలేకపోయామని చెప్పారు. మార్పు కావాలి కాంగ్రెస్ కావాలి అని ప్రజల్లోకి వెళ్ళామని.. ప్రజలకు ఆరు గ్యారంటీలు ఇచ్చామని వెల్లడించారు. ప్రభుత్వం ఏర్పాటైన మొదటి రోజు నుండే ఆరు గ్యారంటీల అమలుపై దృష్టి పెట్టామన్నారు. గత పదేండ్లలో కేసీఆర్ ఆర్థిక వ్యవస్థను దిగజార్చారని విమర్శించారు. గత ప్రభుత్వ చిక్కుముడులు ఒక్కక్కటిగా విప్పుతున్నామని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఇకపోతే ప్రభుత్వాన్ని పడగొడతామంటున్న బీఆర్ఎస్ కు సీఎం రేవంత్ రెడ్డి వార్నింగ్ ఇచ్చారు. తాము తలుచు కుంటే బీఆర్ఎస్‌లో ముగ్గురే మిగులుతారని అన్నారు. మమ్మల్ని టచ్ చేస్తే కథ వేరే ఉంటదని..తన పని తనను చేసుకోనివ్వాలన్నారు. పార్లమెంట్ ఎన్నికలు తమ 100 రోజుల పాలనకు రెఫరెండమని చెప్పారు. తెలంగాణలో కాంగ్రెస్ వంద రోజుల పాలన సంతృప్తినిచ్చిందన్నారు. ఇచ్చిన హామీలను అమలు చేయాలన్నదే తమ లక్ష్యమన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలకు కట్టుబడి ఉన్నామని.. ఇప్పటికే ఐదు గ్యారంటీలను అమలు చేశామన్నారు. మిగిలిన గ్యారంటీలను అమలు చేయడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. నెలల్లో 30 వేల ఉద్యోగాలిచ్చామని తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగులకు ఒకటో తేదీన జీతాలు పడుతున్నా యని చెప్పారు. టీఎస్పీని ప్రక్షాళన చేశాం.. 30 రోజుల్లో చరిత్ర సృష్టించామన్నారు. గతంలో సీఎంగా ఉన్న కేసీఆర్ ప్రజల్ని కలవలేదు.. ప్రజాపాలనలో మేం ప్రజల దగ్గరకే పాలన తీసుకెళ్తున్నామని చెప్పారు. రాష్ట్రాభివృద్దికోసం మెట్టు దిగిన, రాష్ట్ర సంక్షేమం కోసం అందరితో కలిసి ముందుకెళ్తున్నా. పక్క రాష్ట్రాలతో గిల్లికజ్జాలు పెట్టుకోవడం లేదని తెలిపారు. టీఆర్ఎస్ నకలుగా మారిన టీఎస్‌ను టీజీగా మార్చామన్నారు. రాష్ట్ర కేబినెట్ మంత్రులు రోజుకు 18 గంటలు పనిచేస్తున్నారు.. కాంగ్రెస్ ఎమ్మెల్యేలు భాధ్యతగా వ్యవహరిస్తున్నారని కొనియాడారు.

## అన్నదమ్ములోలే కొట్లాడుదాం

ఎలా మీ రాజధాని నిర్మాణం కాదో, ఎలా పోలవరం పూర్తికాదో, ఎలా విశాఖ ఉక్కును కొల్లగొడతారో చూసుకుంటారు. కంచె వేసి కాపాడుకుంటారు' అని ఆయన అన్నారు. వైఎస్ షర్మిల ఎప్పటికైనా ఏపీకి సీఎం అయి తీరుతుందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు.వైఎస్ షర్మిల సీఎం అయ్యే వరకూ తాము అండగా ఉంటామని హామీ ఇచ్చారు. వైఎస్సార్ అంటేనే వై షర్మిలా రెడ్డి అని సంభోదించారు. ఏపీ ప్రజల కష్టాలు చూసి వైఎస్ షర్మిల ఇక్కడికి వచ్చారని తెలిపారు. ఏపీ ప్రజలకు ప్రశ్నించే గొంతుకలు కావాలన్నారు. షర్మిలకు ఏపీ ప్రజలు అండగా నిలబడాలని.. చట్ట సభలకు కాంగ్రెస్ సభ్యులను పంపాలని పిలుపునిచ్చారు. షర్మిల నాయకత్వాన్ని బలపర్చాలని కోరారు. షర్మిలకు అన్ని విధాలుగా అండగా నిలబడతానని హామీ ఇచ్చారు. షర్మిలను ఏపీకి ముఖ్యమంత్రిని చేసేందుకు ప్రజలు సిద్ధంగా ఉండాలని రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు.వైఎస్సార్ సంకల్పాన్ని నిలబెట్టేవాళ్లు ఆయనకు నిజమైన వారసులని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. వైఎస్సార్ ఆశయాలు మరిచిపోయిన వాళ్లు వారసులు కాదన్నారు. విశాఖ ఉక్కు, ఆంధ్రుల హక్కు అనే పేరుతో వైజాగ్‌లో కాంగ్రెస్ నిర్వహించిన సభలో రేవంత్ పాల్గొన్నారు. పదేళ్లు పూర్తవుతున్న ఏపీకి రాజధాని లేదని..పోలవరం పూర్తికాలేదన్నారు. ప్రశ్నించే వాడే లేదు కాబట్టే మోదీ ఏపీని పట్టించుకోలేదని ఆరోపించారు. ఏపీకి ఇప్పుడు కావాల్సింది పాలించే నాయకులు కాదని ప్రశ్నించే గొంతుకలని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. కానీ ఇక్కడి నాయకులు ఏపీ ఆత్మగౌరవాన్ని ఢిల్లీలో తాకట్టుపెట్టారని ఆరోపించారు. ఢిల్లీని డిమాండ్ చేసి కావాల్సింది సాధించే నాయకత్వం ఇప్పుడు లేదన్నారు. బీజేపీ అంటేనే బాబు, జగన్, పవన్ అని విమర్శించారు. షర్మిల నాయకత్వంలో ఎపిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేస్తేనే న్ఆయయం జరుగుతుందని, అందుకు ప్రజలంతా సహకరించాలని అన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ లేదన్న వారికి ప్రజలు అవకాశం ఇచ్చి, తామేంటో రుజువు చేశారని, ఇక్కడా ప్రజలు కాంగ్రెస్‌కు అండగా నలిచి ఎపిని కాపాడుకోవాలన్నారు. జగన్, బాబు ఎవరూ గెలిచినా మోదీకి బానిసలేనన్నారు. మోదీని ఎదిరించి శక్తి వీరికి లేదన్నారు. ఏనాడూ వైఎస్సార్ బీజేపీ అంటకాగలేదన్నారు. వైఎస్సార్ నిజమైన వారసురాలు షర్మిల అని చెప్పుకోచ్చారు. వైఎస్ షర్మిలకు పక్క రాష్ట్రం సీఎంగా తాను అండగా ఉంటానన్నారు. వైఎస్సార్ ఆశయాలకు వ్యతిరేకంగా మాట్లాడేవారు ఆయన వారసులు ఎలా అవుతారని రేవంత్ రెడ్డి అన్నారు. విశాఖ గడ్డపై అదిరిపోయే స్పీచ్ ఇచ్చిన రేవంత్ రెడ్డి.. జగన్ పేరెత్తకుండానే ఆయనపై విమర్శల వర్షం కురిపించారు. విశాఖలో ఈ సభను చూస్తుంటే హైదరాబాద్‌లో సభ జరుగుతున్నట్టు ఉందని రేవంత్ రెడ్డి అన్నారు. ఏపీకి రాజధాని ఏది అంటే చెప్పలేని పరిస్థితి ఉందని పేర్కొన్నారు. ఏపీలో ప్రశ్నించే గొంతుకలు లేవని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వైఎస్సార్ హయాంలో రైతులకు ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని ఆయన చెప్పారు. ఆరోగ్య శ్రీ తీసుకువచ్చి చాలా మంది పేదల ప్రాణాలు కాపాడరని పేర్కొన్నారు. పేద పిల్లల చదువు కోసం ఫీజు రీయింబర్స్‌మెంట్ తీసుకొచ్చారని గుర్తు చేశారు. అలాగే అన్ని ఆలోచించే షర్మిల ఏపీకి వచ్చారని చెప్పారు. వైఎస్సార్ చివరి కోరిక రాహుల్ గాంధీ ప్రధాని కావడం. విశాఖ ఉక్కును ఒక్క ఇంచు కూడా కదిలించలేరు. తెలుగు రాష్ట్రాల ఆస్తులను కొల్లగొట్టాలని చూస్తే అన్నదమ్ముళ్లలాగా కలిసి పోరాడుతాం. మనమంతా తెలుగు వాళ్లం.. మనమంతా అన్నదమ్ముళ్లం. పదేళ్లు గడుస్తున్నా పోలవరం పూర్తి కాలేదు. వైఎస్సార్ ఆశయాలకు వ్యతిరేకంగా మాట్లాడేవారు ఆయన వారసులు ఎలా అవుతారని ప్రశ్నించారు. ఏపీ బాగుపడాలంటే ప్రశ్నించే గొంతు కావాలి. మిగతా పార్టీల నాయకులు ఎవరు ప్రశ్నించలేరు. షర్మిలకు ఆ సత్తా ఉంది. ప్రశ్నించి మీ సమస్యలు తీరుస్తుంది. షర్మిలమ్మను నమ్మి చట్ట సభల్లో కాంగ్రెస్‌ను గెలిపించండి. విశాఖ స్టీల్ ప్లాంటును షర్మిలమ్మ ఇంచు కూడా కదలనివ్వదు. మీరు కాంగ్రెస్ నాయకత్వాన్ని గెలిపించండి. కానీ ఆ తర్వాత ఢిల్లోనీ మోదీని, తెలంగాణలోని కేడీని ఓడించి అధికారంలోకి వచ్చాం. 5 ఎమ్మెల్యే సీట్ల నుంచి 65 సీట్లు గెలిచాం. ఇప్పుడు ఏపీలో కూడా కాంగ్రెస్ ఎక్కడ ఉంఅని అంటున్నారు. కానీ ఇక్కడికి వచ్చిన మిమ్మల్ని చూస్తుంటే ఏపీలోనూ కాంగ్రెస్ గెలిచి, షర్మిలమ్మ ముఖ్యమంత్రి కావడం ఖాయం అనిపిస్తుంది' అని అన్నారు.

# ఆర్జీ- ఓసీ1 కార్మికులకు చైర్మెన్ అభినందనలు

- సింగరేణీయులకు స్ఫూర్తినిస్తున్న కొత్త ఒరవడి
- 20 గంటలకు పైగా పనిచేసి అత్యధిక ఉత్పాదకత

(ప్రత్యేక ప్రతినిధి-జనంసాక్షి)





బాగా పనిచేసే కార్మికులకు సంస్థ ఉన్నతాధికారి స్వయంగా అభినందనలు తెలిపితే అంతకు మించిన ఆనందం ఆ ఉద్యోగులకు మరేది ఉండదు. ఇటువంటి చర్యలు ఉద్యోగులలో మరింత ఉత్సాహాన్ని, స్ఫూర్తిని నింపుతాయి. తద్వారా ఉత్పత్తి కూడా ఘనంగా పెరుగుతుంది. ఈ వినూత్నమైన ఆలోచనకు రామగుండం-3 ఏరియాలోని ఆర్జీ ఓపెన్ కాస్ట్ 1లో శుక్రవారం శ్రీకారం చుట్టారు. ప్రొడక్షన్ డే అనే పేరుతో ఒక్కరోజులో అత్యధిక ఉత్పత్తి సాధించాలని నిర్ణయించుకుని నిర్దేశిత 10 వేల టన్నులకుగానూ అదనంగా మరో ఎనిమిది వేల టన్నులను జోడించి మొత్తం 18,144 టన్నుల ఉత్పత్తి సాధించి గని చరిత్రలోనే అత్యధిక రికార్డును నెలకొల్పారు. ఈ లక్ష్యసాధనలో అధికారులు ఉద్యోగులు కార్మిక సంఘాల వారు జట్టుగా శ్రమించారు. షావెల్స్, డంపర్లు కూడా 20 గంటలకు పైగా పని చేశాయి. ఉత్పాదకత లో సరికొత్త రికార్డులు నెలకొల్పాయి. సంస్థ సీఎండీ శ్రీ ఎన్. బలరామ్ శనివారం ఉదయం 10 గంటలకు హైదరాబాద్ సింగరేణి భవన్ నుంచి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆ గని అధికారులతో, కార్మికులతో స్వయంగా మాట్లాడారు. కష్టపడిన కార్మికులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ చర్య సింగరేణి వ్యాప్తంగా ఉన్న అన్ని గనులకు కొత్త స్ఫూర్తిని కలిగిస్తోంది. "మేం రోజుకి 20 గంటలు పైగా పనిచేస్తాం. అత్యధిక ఉత్పత్తి సాధిస్తాం. చైర్మన్ గారి అభినందనలు అందుకుంటాం" అంటూ పలు గనుల్లో కార్మికులు అధికారులు ముందుకు వస్తున్నారు. ఈ మేరకు వివిధ గనుల్లో ప్రొడక్షన్ డేలను నిర్వహించడానికి సన్నాహాలు జరుగుతున్నాయి. గతంలో ఎంత పని చేసినా తమకు ఏరియా స్థాయిలోనే గుర్తింపు లభిస్తుండేదని, కానీ ఇప్పుడు కార్మికుల మనిషిగా, అందరికీ ఆత్మీయుడిగా ఉన్న ఛైర్మన్ బలరామ్ కార్మికులతో కలిసిపోయి సమస్యలు పరిష్కరిస్తున్నారని, అటువంటి మంచి ఛైర్మన్ నుండి అభినందనలు అందుకోవటం ఇంకెంతో ఆనందంగా ఉంటుందని కార్మికులు అంటున్నారు. వార్షిక ఉత్పత్తి లక్ష్యాలకు సాధనకు ఇంకా 14 రోజుల సమయం మిగిలి ఉన్న నేపథ్యంలో ఈ కొత్త ఒరవడి వల్ల మంచి ఫలితాలు రానున్నాయని, 700 లక్షల టన్నుల వార్షిక ఉత్పత్తి లక్ష్యం సుసాధ్యం కానుంది.

# గణితానికి ప్రపంచవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు

- అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా.వి.నరేందర్ రెడ్డి
- అంతర్జాతీయ గణిత ఒలంపియాడ్‌లో అల్ఫోర్స్ ఈ-టెక్నో స్కూల్ విద్యార్థులకు గోల్డ్ మెడల్ ఆఫ్ ఎక్సలెన్స్



కరీంనగర్ బ్యూరో, మార్చి16 (జనం సాక్షి) : గణితానికి ప్రపంచ వ్యాప్తంగా ఒక ప్రత్యేకమైన గుర్తింపు ఉన్నదని విజయాల్లో కీలకంగా వ్యవహరిస్తుందని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా.వి.నరేందర్ రెడ్డి కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఈ-టెక్నో స్కూల్లో ఏర్పాటు చేసినటువంటి విద్యార్థుల అభినందన సభకు ముఖ్యఅతిథిగా హాజరై వారు మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు తరగతిగదుల్లోని విషయాలను ఎప్పటికప్పుడు సమగ్రంగా విశ్లేషిస్తు వివిధ అంశాలపట్ల పట్టు సాధించాలని కోరారు. పట్టు సాధించిన వారిని వివిధ స్థాయిలలో నిర్వహింపబడే పోటీ పరీక్షలకు ప్రత్యేకంగా పాఠశాలలో వివిధ అంతర్జాతీయ, జాతీయ సంస్థలతో నిర్వహింపబడే పలు పోటీ పరీక్షలకు ఎంపిక చేయడమే కాకుండా వారికి అన్నిరకాలుగా వనరులను కల్పించాలని తద్వారా ఉత్తమమైన ఫలితాలు వస్తాయని తెలిపారు. ప్రాథమికంగా విద్యార్థులకు నిపుణుల సమక్షంలో ప్రాథమిక పరీక్ష నిర్వహించి అందులో అద్భుతంగా రాణించిన వారికి బహుమతులతోపాటు నగదు పారితోషకాలు సైతం అందజేస్తారని తెలిపారు. ఈ పరీక్షలో కె.హవిష్ తేజ్, 3వ తరగతి, ఎ.విహాన్ క్రిష్ణ, 3వ తరగతి, జి. జోయల్ డేవిస్, 4వ తరగతి, బి.కార్తికేయ, 4వ తరగతి, సి.హెచ్ దుర్శెట్టి, 5వ తరగతి, శివస్మరన్ రెడ్డి, 6వ తరగతి, టి.అమిత విక్రమ్, 7వ తరగతి, ఎ.గౌతమి, 7వ తరగతి, హర్ష అమిరిశెట్టి, 8వ తరగతి, అక్షిత, 9వ తరగతి, బి. ఆకృతి, 9వ తరగతి తదితరులు అత్యుత్తమ ప్రదర్శనతో బంగారు పతకాలతో పాటు ఎక్సెన్సి సర్టికేట్లను గెలుపొందారని హార్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# ముగిసిన బండి సంజయ్ ప్రజాహిత యాత్ర

- 44 మండలాలు, 211 గ్రామాల్లో 753 కి.మీల మేరకు కొనసాగిన యాత్ర
- ఆఖరిరోజు బెజ్జంకి, తిమ్మాపూర్ మండలాల్లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన
- ఎన్నికల షెడ్యూల్ వెలువడే సమాయానికి ప్రజాహిత యాత్రను ముగించిన సంజయ్
- గ్రామాలు, మండలాలు, నియోజకవర్గాల వారీగా కేంద్రం వెచ్చించిన నిధులను వివరించిన సంజయ్





కరీంనగర్ బ్యూరో, మార్చి 16 (జనం సాక్షి) : బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ చేపట్టిన ప్రజాహిత యాత్ర ముగిసింది. ప్రజాహిత యాత్ర చివరి రోజైన శనివారం తిమ్మాపూర్, బెజ్జంకి మండలాల్లో పలు అభివృద్ధి కార్యక్రమాలకు బండి సంజయ్ శంకుస్థాపన చేశారు. బెజ్జంకి మండలంలో 5, తిమ్మాపూర్ మండలంలో 3 అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. బెజ్జంకి మండలంలోని గుండారం, బేగంపేట, లక్ష్మీపూర్ గ్రామాల్లో కమ్యూనిటీ హాళ్ల కంపౌండ్ వాల్ నిర్మాణానికి, బెజ్జంకిలో యాదవ కమ్యూనిటీ హాలు, దాచారంలో కామన్ వర్క్ షెడ్ నిర్మాణానికి భూమిపూజ చేశారు. అట్లాగే తిమ్మాపూర్ మండంలోని రేణిగుంటలో యాదవ కమ్యూనిటీ హాలు ప్రహారిగోడ, మహాత్మానగర్, కొత్తపల్లి గ్రామాల్లో కమ్యూనిటీ హాలు, రాఘవాపూర్‌లో బోర్‌వెల్ నిర్మాణానికి కొబ్బరికాయ కొట్టి భూమి పూజ చేశారు. ఎన్నికల షెడ్యూల్ వెలువడటానికి కొద్ది నిమిషాల ముందే ఆయా కార్యక్రమాలకు శ్రీకారం చుట్టడంతోపాటు ప్రజాహిత యాత్రను ముగించారు. శనివారం బండి సంజయ్ కుమార్ ఆయా మండలాల్లోని పలు గ్రామాల్లో పలు శంకుస్థాపనలు చేశారు. పార్టీ నేతల కోసం బెజ్జంకి, తిమ్మాపూర్ కేంద్రాల్లో పాదయాత్ర చేశారు. ఇక ప్రజాహిత యాత్ర విషయానికొస్తే తొలిదశలో సిరిసిల్ల, వేములవాడ అసెంబ్లీ నియోజకవర్గాల్లోని 15 మండలాలు (2 మున్సిపాలిటీలు)లతోపాటు మొత్తం 81 గ్రామాల్లో 215 కి.మీల మేరకు ప్రజాహిత యాత్ర సాగింది. జగిత్యాల జిల్లాకు సంబంధించి కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోకి వచ్చే మండలాల్లోనూ ప్రజాహిత యాత్రను పూర్తి చేశారు. ప్రతి గ్రామంలో, మండల కేంద్రాల్లో, మున్సిపాలిటీల్లో బండి సంజయ్ పాదయాత్ర చేసి ప్రజలతో మమేకమయ్యారు. కేంద్ర ప్రభుత్వం ఆయా గ్రామాలు, మండలాలు, నియోజకవర్గాలు, జిల్లాకు చేసిన అభివృద్ధిని, వెచ్చించిన నిధులను పూర్తి వివరాలతో సహా ప్రజలకు వివరించారు. ఆయా గ్రామాల్లోనూ వీటికి సంబంధించి నిధుల వివరాలతో పోస్టర్లను అంటించారు. మలిదశ యాత్రలో భాగంగా హుస్నాబాద్, హుజూరాబాద్, చొప్పదండి, మానకొండూరు అసెంబ్లీ నియోజకవర్గాల్లోని 29 మండలాల్లోని 131 గ్రామాల్లో బండి సంజయ్ యాత్ర కొనసాగింది. మొత్తం 538 కిలోమీటర్ల మేరకు యాత్ర చేశారు. సిద్దిపేట, హన్మకొండ జిల్లాలకు సంబంధించి కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోకి వచ్చే మండలాల్లోనూ ప్రజాహిత యాత్రను పూర్తి చేశారు. తొలి, మలి విడత కలిపి మొత్తం 44 మండలాల్లోని 211 గ్రామాల్లో 753 కి.మీల మేరకు యాత్ర కొనసాగింది. మొత్తంగా ప్రజాహిత యాత్రకు ప్రజల నుండి మంచి స్పందన లభించింది. ఏ గ్రామానికి వెళ్లినా స్థానికులు తరలివచ్చి స్వాగతం పలికారు. ప్రజాహిత యాత్ర ఆద్యంతం కాషాయ సైన్యంలో జోష్ నింపింది. బండి సంజయ్ అడుగులో అడుగు వేస్తూ పార్టీ శ్రేణులు వెంట కదిలాయి. యాత్రలో భాగంగా బండి సంజయ్ గ్రామగ్రామాన తిరుగుతూ కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం గ్రామాల వారీగా వెచ్చించిన నిధులను లెక్కలతో సహా ప్రజలకు అర్థమయ్యే రీతిలో తెలియజేశారు. ప్రజల కష్టాలను స్వయంగా అడిగితెలుసుకున్నారు. వివిధ గ్రామాల ప్రజలు తమ సమస్యలను వినతి పత్రం ద్వారా సంజయ్ కు తెలియజేశారు. సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని మరోసారి ఎంపిగా తనను గెలిపించాలని సంజయ్ అభ్యర్ధించారు. కాంగ్రెస్ , బీఆర్ఎస్ పార్టీలపై నిప్పులు చెరిగారు. తొలివిడత యాత్రలో కాళేశ్వరం, క్రిష్ణా నీటి వాటాల విషయంలో రెండు పార్టీలు డ్రామాలాడుతున్నాయని అడుగడుగునా ఎండగట్టారు. కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా రూ.లక్ష కోట్ల ప్రజాధనాన్ని వృధా చేసిన కేసీఆర్ సహా బాధ్యులను ఎందుకు అరెస్ట్ చేయలేదని, వారి ఆస్తులను ఎందుకు జప్తు చేయలేదో అడుగడుగునా నిలదీశారు. బీఆర్ఎస్ మాజీ ఎంపీ వినోద్ కుమార్ వైఫల్యాలను సైతం పదేపదే ఎండగట్టారు. మలి విడత యాత్రలో 6 గ్యారంటీల హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను అడుగడుగునా ఎండగట్టారు. వంద రోజుల గడువు ముగిసినందున 6 గ్యారంటీల అమలుపై కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీయాలంటూ పిలుపునిచ్చారు.

# అన్ని లోక్‌సభ స్థానాల్లో బీఎస్పీ పోటీ

- బీఎస్పీ సెంట్రల్ కో-ఆర్డినేటర్ మంద ప్రభాకర్

హైదరాబాద్, మార్చి 16 (జనంసాక్షి) : రానున్న ఎన్నికల్లో 17 పార్లమెంటు స్థానాల్లో బీఎస్పీ ఒంటరిగానే పోటీ చేస్తామని బీఎస్పీ సెంట్రల్ కో-ఆర్డినేటర్ మంద ప్రభాకర్ తెలిపారు.రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్‌తో పొత్తులకు సిద్ధపడ్డా పార్టీ ఆశించిన స్థానాల్లో బీఆర్ఎస్ సీట్లను కేటాయించకపోవడం వల్ల పార్టీ జాతీయ అధ్యక్షురాలు మాయావతి పొత్తుని కొనసాగించడానికి సిద్ధంగా లేరని తెలిపారు. డా.ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ ఎక్స్ ద్వారా తను పార్టీని వీడుతున్నట్టు పేర్కొనడం బాధాకర విషయమని తెలిపారు. బహుజన రాజ్యస్థాపనకై అందరం కలిసి ముందుకు పోతున్న సందర్భంలో ఇటువంటి నిర్ణయం తీసుకోవడం పార్టీ శ్రేణులను తీవ్రంగా బాధించిందని వెల్లడించారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు దాగిల్ల దయానంద్ రావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనితా రెడ్డి, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర మహిళా విభాగం ప్రధాన కార్యదర్శిగా బద్దినేని అనంతలక్ష్మి




హైదరాబాద్, మార్చి 16 (జనంసాక్షి) : ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర మహిళా విభాగం ప్రధాన కార్యదర్శిగా బద్దినేని అనంతలక్ష్మిని నియమించారు. కాప్రా సర్కిల్ పరిధిలోని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహ ప్రాంగణంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ ఈ మేరకు నియామక పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పట్ల సురేందర్ రెడ్డి రాష్ట్ర కో-కన్వీనర్ భవన ఋషి ఉప్పల్ నియోజకవర్గ అధ్యక్షులు తాడూరి గగన్ కుమార్ జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ నారిశెట్టి కిరణ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మన్నె హరీష్, యువజన కాంగ్రెస్ నాయకులు గంగపుత్ర నర్సింగ్, అరుణ్,జిల్లా ఎస్సి సెల్ కన్వీనర్ గండి సునీత, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు చింతా విజయ, సరిత,అరుణ ,స్వప్న రెడ్డి, శంకరమ్మ, రేణుక, శారద తదితరులు పాల్గొన్నారు.

# రూరల్ పోలీసుల కస్టడీలో మాజీ తహసీల్దార్ చిల్ల శ్రీనివాస్



కరీంనగర్ బ్యూరో, మార్చి 16 (జనం సాక్షి) : నకిలీ ధ్రువపత్రాలు సృష్టించడమే గాక, బాధితుని భూఆక్రమణకు పాల్పడ్డ మాజీ తహసీల్దార్ చిల్లా శ్రీనివాస్ ను అరెస్టు చేసి రిమాండుకు తరలించిన విషయం విధితమే. కేసుకు సంబంధించిన మరింత సమాచారం సేకరించేందుకుగాను, విచారణ కొరకై, కోర్టు ద్వారా 48 గంటల శనివారం ఉదయం 10 గంటల నుండి సోమవారం ఉదయం 10 గంటల వరకు పోలీసు కస్టడీకి తీసుకున్నామని కరీంనగర్ రూరల్ పోలీస్ ఇన్స్పెక్టర్ ప్రదీప్ కుమార్ తెలిపారు. కస్టడీలోకి తీసుకున్న చిల్లా శ్రీనివాస్ నుండి మరింత విలువైన సమాచారం సేకరించేందుకుగాను అతని ఇల్లు, గెస్ట్ హౌసుల్లో సోదాలు నిర్వహించిన రూరల్ పోలీసులు పలు కీలక డాకుమెంట్లను స్వాధీన పరుచుకున్నారని కరీంనగర్ రూరల్ ఇన్స్పెక్టర్ ప్రదీప్ కుమార్ తెలిపారు.

# 60 మంది మహిళలకు చీరలు పంపిణీ







హైదరాబాద్, మార్చి 16 (జనంసాక్షి) : వాసవి శ్రీ నిలయంలో వర్క్ చేసే వర్కర్స్‌కు అడ్‌హక్ కమిటీ ఆధ్వర్యంలో సుమారు 60 మంది శ్రామికులకు వాసవి మహిళలతో చీరలు, స్వీట్స్ పంచారు. వర్కర్స్ ఆటపాటలతో అలరించారు. ఈ సందర్భంగా అలివేలు మాట్లాడుతూ శ్రామిక మహిళలు 114 ఏండ్ల క్రితం పని గంటలు, విశ్రాంతిని కోరుకుంటూ ఈ రోజును సాధించుకున్నారని, మనమూ జరుపుకోవటం ఆనందదాయకమని అన్నారు.

# కరీంనగర్ ప్రతిమ హొటల్‌లో పోలీసుల ఆకస్మిక తనిఖీలు

- రూ.6,67,32,050 స్వాధీనం
- పట్టుబడ్డ నగదును ఐటీ అధికారులకు అప్పగించిన పోలీసులు





కరీంనగర్ బ్యూరో, మార్చి 16 (జనం సాక్షి) : కరీంనగర్ నడిబొడ్డున గల ప్రతిమ మల్టీప్లెక్స్ నందు పెద్ద మొత్తంలో అన్ అకౌంటబుల్ నగదు ఉన్నదనే విశ్వసనీయ సమాచారం మేరకు శుక్రవారం అర్ధరాత్రి టౌన్ ఏసీపీ నరేందర్ ఆధ్వర్యంలో ఇద్దరు ఏసీపీలు, ముగ్గురు ఇన్స్పెక్టర్లు, ఐదుగురు సబ్ ఇన్స్పెక్టర్లు ఇతర సిబ్బంది మొత్తం దాదాపు 30 మంది పోలీసులు హొటల్ పై మెరుపు దాడి చేసి తనిఖీలు చేపట్టారు. దాదాపు 8 గంటల శ్రమించి హొటల్ లోని అన్నిచోట్ల క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించారు. సెల్లార్లో గల అకౌంట్స్ ఆఫీస్ రూమ్ నందు 6 కోట్ల 67 లక్షల 32వేల 50 రూపాయలు నగదును గుర్తించినట్లు కరీంనగర్ టౌన్ ఏసిపి నరేందర్ తెలిపారు. ఇట్టి నగదుకు సంబంధించి ప్రతిమ హొటల్ కు చెందిన జనరల్ మేనేజర్ పి.రాఘవేంద్రబాబును వివరణ కోరగా సరైన సమాధానం చెప్పనందున, పట్టుబడిన నగదును పంచుల సమక్షంలో వీడియో చిత్రీకరణలో పంచనామా నిర్వహించి తదుపరి ప్రక్రియ కొరకు ఐటీ అధికారులకు సమాచారం అందించి, అట్టి నగదును ఐటీ అధికారులకు అప్పగించినట్లు టౌన్ ఏసీపీ నరేందర్ తెలిపారు.

# కేసుల పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకోవాలి

- హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక్ అరాదే



వరంగల్ బ్యూరో, మార్చి 16 (జనంసాక్షి) : వరంగల్, హనుమకొండ జిల్లా కోర్టు ప్రాంగణంలో నూతనంగా ఏర్పాటు చేసిన స్పెషల్ కోర్ట్ ఫర్ ఎస్‌పిఈ అండ్ ఎసిబి కేసెస్-కం-3వ అడిషనల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జ్ వరంగల్, 'సెకండ్ అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జ్ -కం-సెకండ్ అడిషనల్ అసిస్టెంట్ సెషన్స్ జడ్జ్-హనుమకొండ, ఈ-సేవ కేంద్రం, డిజిటైజేషన్ వింగ్ హన్మకొండ ప్రారంభోత్సవ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక్ ఆరాధే లాంఛనంగా ప్రారంభించారు. ఈ నూతన కోర్టులు ఈ-సేవా కేంద్రం, డిజిటైజేషన్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి హైకోర్టు న్యాయమూర్తులు టి.వినోద్ కుమార్, కె.లక్ష్మణ్ (అడ్మినిస్ట్రేటివ్ జడ్జ్, వరంగల్, హనుమకొండ) నామవరపు రాజేశ్వరరావు తదితర హైకోర్టు న్యాయమూర్తులు, వరంగల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి కే.రాధాదేవి, హనుమకొండ జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎం.కృష్ణమూర్తి, వరంగల్, హనుమకొండ జిల్లాల న్యాయమూర్తులు, బార్ కౌన్సిల్ మెంబర్లు భైరపాక జయాకర్, దుస్స జనార్ధన్, వరంగల్, హన్మకొండ జిల్లాల న్యాయవాద సంఘం అధ్యక్షులు ఈ.ఆనంద్ మోహన్ వై శ్యాంసుందర్ రెడ్డి, న్యాయవాదులు పాల్గొన్నారు.

**ఎన్ఐటీ వద్ద ఘన స్వాగతం**

హనుమకొండలోని జిల్లా కోర్టుల సముదాయంలో కోర్టుల ప్రారంభోత్సవానికి విచ్చేసిన హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక్ ఆరాదే, హైకోర్టు న్యాయమూర్తులు వరంగల్ ఎన్ఐటి కి చేరుకోగా వరంగల్ హనుమకొండ జిల్లాల ప్రధాన న్యాయమూర్తులు కే.రాధాదేవి, ఎం.కృష్ణమూర్తి, హనుమకొండ వరంగల్ జిల్లాల కలెక్టర్లు సిక్తా పట్నాయక్, ప్రావీణ్య, వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝూ, ఇతర న్యాయమూర్తులు పూల మొక్కలను అందించి ఘనంగా స్వాగతం పలికారు. ఎన్ఐటి నుండి హనుమకొండ కోర్టుల సముదాయానికి చేరుకోగా పోలీసులు గౌరవ వందనం సమర్పించారు. వేద పండితులు, న్యాయమూర్తులు పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పలికారు.హనుమకొండ జిల్లా కోర్టుల సముదాయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక్ ఆరాదే మాట్లాడుతూ కేసుల పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకోవాలన్నారు. డిజిటైజేషన్ ప్రారంభించుకోవడం తెలంగాణలో ఇదే ప్రథమమని అన్నారు. ఇక్కడే దీనిని పైలెట్ ప్రాజెక్టుగా ప్రారంభించుకున్నట్లు తెలిపారు. ఈ- సేవా కేంద్రాల సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. హనుమకొండ వరంగల్ జిల్లాల బార్ అసోసియేషన్ ప్రతినిధులు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక్ ఆరాదే, హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ వినోద్ కుమార్, జస్టిస్ లక్ష్మణ్, జస్టిస్ రాజేశ్వర్ రావు లను ఘనంగా సన్మానించారు. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి, న్యాయమూర్తులను న్యాయశాఖ ఉద్యోగుల సంఘం ప్రతినిధులు బుజ్జిబాబు, మల్లికార్జున్ సత్కరించారు.


# మహిళల ఆర్థిక అభివృద్ధికి సంపూర్ణ సహకారం

- రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ మంత్రి దనసరి అనసూయ సీతక్క



ములుగు ప్రతినిధి, మార్చి16 (జనం సాక్షి): మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెంది స్వయం సమృద్ధి సాధించే దిశగా ప్రభుత్వం సంపూర్ణ సహకారం అందిస్తుందని రాష్ట్ర పంచాయితీ రాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు. ములుగు మండలంలోని జగ్గన్న పేట గ్రామం లో 10 లక్షలతో సీసీ రోడ్, 10 లక్షల తో ప్రాథమిక పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణం, చిన్న గుంటూరు పల్లె లో 5లక్షలతో సీసీ రోడ్లు, కాసిందేవిపేట గ్రామంలో 5లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణం పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం వేంకటాపూర్ మండలంలోని లక్ష్మిదేవిపేట భూర్గుపేట గ్రామం మధ్యలో ఉన్న బొదర వాగుపై కోటి 15 లక్షల రూపాయల నిధులతో హైలెవల్ నూతన వంతెన నిర్మాణ పనులకు మంత్రి సీతక్క శంకుస్థాపన చేశారు. తదుపరి గ్రామీణ మంచినీటి సరాఫరా విభాగం (ఆర్డబ్ల్యూఎస్) చే జిల్లా లోని గ్రామ పంచాయితి సెక్రెటరీ లకు తాగునీటి పరిక్ష పరికరాలను (క్లోరోస్కోప్) మంత్రి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి,అదనపు కలెక్టర్లు పి.శ్రీజ, సి.హెచ్. మహేందర్ జి,ఆర్డిఓ సత్య పాల్ రెడ్డి, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ మలేశం, ఎంపిపి గంద్ర కోట శ్రీదేవి, రజిత, ప్రజాప్రతినిధిలు, సంబంధిత అధకారులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# ప్రతిఘటనలోనే కవిత్వం ప్రభవించాలి




ఎక్కడో పశ్చిమ బెంగాల్‌లోని మారుమూల ప్రాంతం సిరిగురి నుండివచ్చిన మౌమితా ఆలం అనేక ప్రశ్నల్నీ, నిష్ఠూరాలను, వేదనలను, ఒంటరితనాన్ని, నిస్సాహయతను వెంటేసుకుని మనల్ని కవిత్వమై పలకరిస్తోంది. 2019 నుంచి కవిత్వం మొదలుపెట్టి అతి తొందరలోనే భారతదేశంలోనూ, పశ్చిమాసియాలోనూ ప్రభంజనమై దూసుకొస్తున్న మౌమితా హలం, కలం పట్టడానికి ఓ కథ ఉంది.

శోభనం గదిలో, పెళ్లికూతురు భరించలేని నొపిష్టుతో వేసిన కేకలు విన్నాక, చలంగారి కలం పోరాడినట్లే, మోమితా కలంగూడా ఆర్టికల్ 370 రద్దయ్యాక కశ్మీర్‌లో ఆమెకున్న ఒకే ఒక మిత్రుడికి కనీసం ఉత్తరం రాయలేని స్థితి ఏర్పడటంతో ఆ నిస్సాహయత, ఆక్రందనలోంచి ఆమె కవిత్వం ప్రభవించింది. అందుకనే ఆమె కవిత్వానికి అంత పదును.

ఇక అక్కడి నుంచి ఆమె కవిత్వం పితృస్వామిక వ్యవస్థ మీదా, ఫాసిస్టు వ్యవస్థ మీదా, మేధావుల మౌనం మీదా, జాతీయ అంతర్జాతీయ నిర్బంధాల మీద నిప్పులై కురిసింది. 'మౌనం వేడుకైన చోట/ మాట నిషేదమైన చోట / హంతకుడు తీర్పు చెబుతున్న చోట/నిప్పులై కురవండి. లేవండి' అంటూ దిశానిర్దేశం చేస్తుంది. అలిశెట్టి ప్రభాకర్ లాగా చిన్నచిన్న పదాలతో గొప్ప అర్థాన్ని చెబుతోంది. మంటోలాగ సమాజంలోని హింసను ఎత్తిపడుతూ షాక్‌కు గురి చేస్తుంది.

ఆమె కవిత్వంలో ప్రశ్న ఉంటది. నిష్ఠూరముంటది. ఉపమానాలు వెంటాడుతాయి. 'జెండా/ గొంతులకోఇ/ దిగబడ్డది / మాటల్లేవ్' అంటూ మనిషిని నిలువునా కుదిపివేస్తుంది. తనకు తానుగా 'కాలానికి కాపలాగానే' కవయిత్రిగా నిర్భయంగా ప్రకటించుకుంటది. ఎక్కడ అన్యాయం జరిగినా, తనకే జరిగిందన్న నొప్పిని అనుభవిస్తూ కవిత్వీకరించడం ఆమె సొంతం.

స్త్రీగా, ముస్లిం స్త్రీగా, వెనుకబడిన ఉత్తరబెంగాల్ ప్రాంత ముస్లిం స్త్రీగా, ఒంటరి తల్లిగా, ప్రాంతాలు, భాషలు, దేశాలు జాతులు, మతాలు దాటి విశ్వబాధితుల పక్షాన మనల్ని పలకరిస్తుంది. ఏ మూలన అలజడి రేగినా, నిర్భయంగా, అత్యంత వేగంగా అక్షరబద్ధం చేసే మౌమితా ఆలం ఖచ్చింతంగా నవతరానికి, యువ తరానికి ప్రతినిధిగా నిలుస్తోంది.

ఆమె ఆంగ్ల కవితల అనువాదాలు మలయాళీ, మరాఠీ, తెలుగు, తమిళ, కన్నడ, హిందీ భాషల్లో అచ్చుయ్యాయి. ఆమె రాసిన కవితల్ని ఉదయమిత్ర తెలుగులో అనువాదం చేసి 'రాయకూడని పద్యం' అనే సంకలనాన్ని తెచ్చారు. ఈ పుస్తకావిష్కర సుందరయ్య భవన్‌లోని దొడ్డి కొమురయ్య హాల్లోనేడు ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం దాకా ఉంటుంది. ఎల్లలు లేని కవితలను ఆహ్వానిద్దాం. వక్తలుగా పౌరహక్కుల సంఘం ప్రొఫెసర్ హరగోపాల్, కవయిత్రి, యాక్టివిస్టు విమల, మాతృక సంపాదకులు రమా సుందరి, కవయిత్రి, విద్యార్థి సాత్విక నెన్నెబోయిన, మరో కవి దొంతం చరణ్ పాల్గొననున్నారు.

**- మౌమితా ఆలం**

# మెలకువ

చురుకుగా చరవాణి
ఆటలో చిన్నారి బుడత
ఆవాస మెరుగక జనావాస
విహారియై అయోమయం లో చిరుత
అలవోకగా రాజసం తో
ప్రవేశించె కార్యాలయంలో
ఎంత ఆటలో నిమగ్నమైనా
పొంచివున్న ప్రమాదాన్ని
అంచనా వేయటంలో నేర్పరియై
తక్షణ కర్తవ్యాన్ని గుర్తెరిగి
మెలకువతో అతి జాగరుకతతో
చటుక్కున చరవాణి విడిచి
సడి చప్పుడు చేయక
కదలక మెదలక మిన్నకుండి
చిరుత ప్రతి కదలికను గమనిస్తూ
అది లోపలి కెళ్ళు వరకు వేచి
మెల్లగా బయటకు జారి
తలుపు గడియ పెట్టి
చిరుతను లోన బంధించే
అతి తెగువ తో తెలివితో !
వెనువెంటనే తండ్రికి
కబురు చేసి తెలిపే
సంఘటనా వైనం
తండ్రి తోడి తెలుసుకున్న
వన్యప్రాణి సంరక్షణ అధికారులు
వచ్చి మాటువేసి పట్టుకొనె
చిరుతను అలవోకగా !
తన్నుతాను మరి ఇతరులను రక్షించిన
విధం తెలిసిన వారందరు
మెచ్చుకొని కొనియాడే బాలుని
సాహసోపేత సమయాస్ఫూర్తిని
తర్ఫీదునిచ్చిన తల్లిదండ్రులను
సంరక్షణా పాఠాలు నేర్పిన
గురువులను జేజేలు పలుకుతు
మనసారా !
ఇది వార్తా వెల్లువలో విశేష
అంశమాయే !
మార్గదర్శి స్ఫూర్తి అయిన బాలుడు
మోహిత్ మోహన రాగంతో
చర్చనీయాంశ మాయే జగతి లోన !

*(మహారాష్ట్రలో మోహిత్ చిరుత నుండి తప్పించుకున్న వార్తకు తేది 06-3-2024 అక్షరరూపం)*

**సంధ్య సుత్రావె,**
**హైద్రాబాద్,**
**9177615967**

# ఆపేక్ష, అత్యాష ముంచింది!

***మాజీ సీఎం కెసిఆర్ కూతురును అత్యాష ముంచింది!మనిషిని ఆపేక్ష, అధిక నమ్మకం, తాము అధికారం లో ఉన్నాము కాబట్టి ఏమి చేసినా చెల్లుతుంది, అనే విచ్చల విడి తనానికి, అహం తోడై తే ఏమి జరుగుతుంది?అదే ఇప్పుడు బి ఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత కు జరిగింది. మద్యం స్కాం లో కవిత అరెస్ట్ అయ్యారు. కవిత మాజీ సీఎం, తెల్లంగాణ ఉద్యమకారుడు కేసీఆర్ ఏకైక కూతురు!అధికారం లో ఉన్నప్పుడు కవిత ఒక వెలుగు వెలిగారు. ఉద్యమంలో బతుకమ్మ ను ఎలా మహిళలు ఎత్తుకుంటారో, అలా ఆమెను నెత్తిన ఎక్కించుకున్నారు.ఉద్యమం సందర్బంగా కూడ సింగరేణి లో ఓబీ కాంట్రాక్టర్ల వద్ద ఆమె వసూళ్లు వెలుగు చూసేవి! అయితే అప్పుడు ఉద్యమ అవసరాలు ఉండేవి, ఆమె కూడ అక్కడక్కడా కొంత ఫండింగ్ చేసేది!కవిత సభలు, సమావేశాలు సక్సెస్ఫుల్ ఉండేవి.***




దసరా ముందు జరిగే బతుకమ్మ పండుగ రాష్ట్రం లోనే కాదు ప్రపంచంలో, తెలంగాణ రాష్ట్రం కోరే వారంతా ఘనంగా జరుపుకోవడం మొదలు అయ్యింది. కవిత ను గెస్ట్ గా పిలిచే వారు! ఒక రకంగా చెప్పాలంటే ఉద్యమం లో ఆమె ఐడెంటిటీ బతుకమ్మ, ఆమె ఏర్పాటు చేసిన స్వచ్ఛంద సంస్థ జాగృతి అయిపోయింది. ఆమె ను సెలబ్రిటి గా ఉద్యమం మార్చింది!ఇక తెలంగాణ ఏర్పడిన తర్వాత 2014 లో ఆమె నిజామాబాదు నుంచి ఎంపీగా గెలువడం, రాష్ట్రం లో తండ్రి కెసిఆర్ సీఎం,అన్న మంత్రి, బావ మంత్రి, ఇలా ఆమె లెవెల్ పెరిగిపోయింది. ఆమె వ్యక్తి గతంగా మంచి వక్త! స్త్రీల సమస్యల మీద కూడ మంచి అవగాహన ఉన్న నాయకురాలు!దీనికి తోడు సంపాదన, డబ్బు ఆపేక్ష, అతి తొందరగా కోట్లు సంపాదించుకోవాలి,పేరు సంపాదించుకోవాలి అనే ఆపేక్ష, అదే లిక్కర్ స్కాం వరకు ఆమె మీద ఆరోపణలు రావడానికి, చివరికి ఈడీ అరెస్ట్ కు కారణం గా పేర్కొనవచ్చు!అదే ఆమెను 2019 పార్లమెంట్ ఎన్నికల్లో ఓడగొట్టింది. తండ్రి దయతో ఎమ్మెల్సీ అయ్యింది.

### తెలంగాణ ఆత్మభిమానం దెబ్బ తీసింది!

బిఆర్ఎస్ పది ఏండ్ల పాలనలో, తెలంగాణ ఆత్మభిమానం ను,అడుగడుగునా అవమానాలకు గురి చేసిన విధానం, నెత్తికెక్కిన అహం తో చివరికి రాజ్యాంగం మార్పు మాటను మాజీ సీఎం కెసిఆర్ మాట్లాడడం, సిగ్గు, ఎగ్గూ లేకుండా మన కొందరు అప్పటి దళిత ఎమ్మెల్యే లు కూడ కేసీఆర్ కరెక్టే అంటూ, తానే అంటే తందాన అనడం, ప్రజాస్వామ్యం ను, ప్రజాస్వామ్య వాదులను, తన అధికారం తో తుంగలో తొక్కడం, ప్రశ్నించే వారిని తన పార్టీ వారు అయినా వదులకుండా కక్ష సాధింపులు చేపట్టడం, పూర్తిగా నియంతలా వ్యవహరించడం తో ప్రజలు విసిగి పోయారు. బిఆర్ఎస్ వద్దకు వేలకోట్లు ఎన్నికల్లో ఖర్చు చేయడానికి వచ్చి చేరాయి. మొత్తం దేశంలో ఎన్నికల ఖర్చు పెట్టడానికి తాను సిద్ధం అని, ఆ మధ్య ఫెడరల్ ఫ్రంట్ ఏర్పాటు అంటూ ఆయా రాష్ట్రాలు తిరిగినపుడు కేసీఆర్ పేర్కొన్న విషయం ను ఎలా మర్చి పోగలం? దీనికి తోడు కేసీఆర్ రాజకీయ వ్యూహం ను అర్థం చేసుకున్న తెలంగాణ ఓటర్లు నెత్తికి ఎలా ఎక్కించుకున్నారో, అదే స్థాయిలో 2023 అసెంబ్లీ ఎన్నికల్లో నేలకేసి కొట్టేసారు.

### ఫికర్ ల పడ్డ కేసీఆర్!

పీఠం కోల్పోయిన ఫిఖర్ ఇంకా బిఆర్ఎస్ బాస్ కు వీడక ముందే బిడ్డ కవిత లిక్కర్ స్కాం లో అరెస్ట్ కావడం, ఇప్పటికే పలువురు ఎమ్మెల్యే లు, ఎంపీలు, కాంగ్రెస్ పార్టీ, బీజేపీ బాట పట్టడం షాక్ మీద షాక్ అనే పరిస్థితి వచ్చేసింది. నిజానికి కేసీఆర్ ఎంతైతే దాంబికాలు ప్రదర్శిస్తారో అంత ధైర్యవంతుడు ఏమి కాదు! ఉద్యమ సమయంలో చిన్న చిన్న విషయాలకు ఆయన అలిగి రాజీనామా చేసి కూర్చోవడం, ఆయనను జయశంకర్ సార్, కోదండరాం సార్, మేము అంతా వెళ్లి సముదాయించడం జరిగేది. అప్పుడు మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావ్ కీలకంగా ఉండే వారు, మాజీ మంత్రి, ప్రస్తుతం బీజేపీ నేత ఈటెల రాజేందర్ ది కూడ కీలక రోలే ఉండేది! ఇవన్నీ చెప్పుకోవడమే కాని కేసీఆర్ కు గుర్తు ఉండవు, గుర్తు ఉన్నా, గుర్తు లేనట్లు ఉంటారు, ఆయన! సరే ఇదంతా ఒక కోణం అనుకోండి!నిజానికి ఏడాదిన్నర నుంచి కవిత పేరు లిక్కర్ స్కాం లో వినిపిస్తున్నది. రెండు సార్లు విచారణ చేసింది, ఈడీ, పార్లమెంట్ ఎన్నికల షెడ్యూల్ ప్రకటనకు కొన్ని గంటల ముందు ఆమెను అరెస్ట్ చేయడం అంటే ఇది పక్కా రాజకీయమే! దీని ద్వారా బీజేపీ కి బిఆర్ఎస్ తో అనుబంధం ఉందనే ఆరోపణలను దూరం చేసి, పార్లమెంట్ ఎన్నికల్లో తెలంగాణ లో లబ్ది పొందాలనే ఆరాటం కనిపిస్తున్నది.

### హెగ్డే మాట మర్చరా?

బిఆర్ఎస్, కాంగ్రెస్ మీద కూడ పీఎం మోడీ నాగర్ కర్నూల్ సభలో చేసిన ఆరోపణలు, అవినీతిపరులను విడిచిపెట్టబోమని పేర్కొనడం, అంతా ఒక పక్క దేశమంతా చూస్తూ జాగృతం అయిన ఎలాక్టోరోల్ బాండ్స్ స్కాం దూద్ కా దూద్ పానీకా, పానీ లా ముందు పెట్టుకుని దాని జోలి ఎత్తకపోవడం ను చూస్తే పిల్లి కండ్లు మూసుకుని పాలు తాగే ముచ్చట ఒకటి గుర్తుకు వస్తున్నది!అలాగే కేసీఆర్ గతంలో రాజ్యాంగం మార్చాలి అనే విషయాన్ని కూడ పీఎం ప్రస్థావిస్తూ బాబా సాహెబ్ అంబేద్కర్ కు అవమానం అన్నారు. కాని వారం క్రితం బీజేపీ కర్ణాటక ఎంపీ హెగ్డే బీజేపీ కి ఈసారి 400 ఎంపీ స్థానాలు ఇస్తే రాజ్యాంగం మార్చే అవకాశం ఉంటుంది, అనే మాటను పీఎం మోడీ మర్చిపోతే ఎట్లా?మొత్తానికి కవితమ్మ మాత్రమే కాదు, బిఆర్ఎస్ మనుగడ ఫ్యూచర్ లో కష్టంగానే కనిపిస్తున్నది. ఆమె అరెస్ట్ పై నిరసనల పిలుపు ప్రభావం కూడ అంతగా కనిపించలేదు!ఇదొక్కటే చాలు ఎలా బిఆరెస్ పరిస్థితి దిగజారి పోతున్నదో చెప్పుకోడానికి!ఢిల్లీ సీఎం కేజీరీ వాల్ కు ఇదే లిక్కర్ స్కాం లో బెయిల్ వచ్చింది! కవిత జైలు పాలు అయ్యింది! అందుకే అన్నారు పాలిటిక్స్ ఈస్ ది స్కాండ్రల్స్ గేమ్ అని! రాజకీయాల్లో ఆశయం ఉండాలి! ఆశలు కాదు! అత్యాశల ఫలితం చూస్తున్నారు కదా!



**ఎండి.మునీర్**
సీనియర్ జర్నలిస్ట్, విశ్లేషకులు
9951865223

# రాజకీయ 'వ్యాపారం'!

***ఢిల్లీ లిక్కర్ కేసు.. రాజకీయాలు..ఓ జుగల్బందీ. అంటే ఇక్కడ నిర్వచనం ఎవరికో "చిక్కిన కవలలు"! మద్యపాన వ్యాపారంలో పొలిటీషియన్ల ఎంట్రీతో ఇది రాజకీయ వ్యాపారంగా అవతరించింది. ఢిల్లీ, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ లీడర్లు దేశ రాజధానిలో లిక్కర్ దందాపై మక్కువ చూపారు. పుష్కలమైన హెూదాల వెసులుబాటు తప్పటడుగులకు పురిగొల్పింది. జులై, 2022లో లోకం ముంగిటకు వచ్చిన ఈ వ్యవహారం మూలాలు ఉభయ తెలుగు రాష్ట్రాలతో ముడిపడింది. అందుకే మనలో ప్రత్యేక ఆసక్తి, ఆశ్చర్యం, విస్మయానికి కారణమైంది. డెయిలీ సీరియల్ మాదిరి, ఎన్నికల టైంలో గంభీరమైన కదలికలతో ఒడువని ముచ్చటైంది. ఈ స్కాం ఆకృతి నేటికీ సగటు మనిషికి ఓ పట్టాన బోధపడడం లేదు. మైండ్ లో కాంక్రీటుగా విజువలైజ్ కావడం లేదు. ఏపీ, తెలంగాణ నేతలు, వ్యాపార/పారిశ్రామికవేత్తల పాత్ర నిర్దిష్టంగా ఎంత అనే దానిపై ఘాటైన ఊహాగానాలే విస్కీ వాసనతో పోటీ పడుతున్నాయి.***



సౌత్ గ్రూప్ అనే పదం ఢిల్లీ లిక్కర్ కేసు బహిర్గతం నాటి నుంచి పొలిటికల్ సర్కిళ్ల పెదాల మీద ఆడుతోంది. గిట్టని వాళ్ళకు, రాజకీయ ప్రత్యర్థులకు యమ కిక్కు ఇస్తోంది. హీట్ టాపిక్ అవడానికి ముఖ్య కారణాల్లో ఒకటి మన తెలంగాణ మహిళా నాయకురాలు కవిత పేరు ధ్వనించడం. ఢిల్లీ ఈడీ కార్యాలయంలో విచారణ ఎదుర్కొన్న ఆమె ఆ సంస్థ తీరుపై సుప్రీంకోర్టును ఆశ్రయించారు. వాయిదాలు ముగింపు దశలో ఉండగా, హైదరాబాద్ లో కవిత నివాసానికి ఈడీ, ఐటీ బృందాలు హఠాత్తుగా రావడం ఈనోటా ఆనోటా మళ్ళీ హాట్ డిస్కషన్ అయింది. ఢిల్లీ లిక్కర్ కేసు నిజానికి తెలంగాణ మటుకు గత సంవత్సరంలోనే సీరియస్ నెస్ ఆవరించి, ఆపై క్రమంగా కూల్ గా మారిన రోజుల్లోనే మన వద్ద అసెంబ్లీ ఎన్నికలు జరిగాయి. అపుడు రకరకాల చర్చలు, విశ్లేషణలు, ఊహలు ఈ మద్యపానం కేసును అల్లుకున్నాయి. ఎమ్మెల్సీగా కవిత ప్రాతినిధ్యం వహిస్తున్న బీఆర్ఎస్ ఆ టైంలో తెలంగాణలో అధికారంలో ఉంది. కవితపై చర్యలు ఉంటాయా? ఉండవా? ఆమె రోల్ ఉందా? ఉంటే ఎంత? ఈ లిక్కర్ కేసు ఓవరాల్ మాటా ముచ్చటా ఎక్కడ దాకా పోయిందంటే రాజకీయ లాభ నష్టాల బేరీజును తూకం వేసే దాకా చేరింది. ఈ కేసు క్యాలెండర్లు మారుతున్న క్రమంలో తెలంగాణలో కాకతాళీయంగా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది. టీఆర్ఎస్/బీఆర్ఎస్ రూలింగ్ లో ఉన్న రెండు టర్ముల్లో కేసులు, అరెస్టులు, జైలు పాలైన ఎనుముల రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నారు. ఢిల్లీ లిక్కర్ కేసు తొలినాళ్ళ నుంచి తమ పార్టీ సెంటరాఫ్ ఎట్రాక్షన్ అయ్యేలా బీజేపీ తనకు తానే తండ్లాడింది. కమలం ఉత్సాహం కాస్తా ఆ పార్టీ పతారకు, విశ్వసనీయతకు లింక్ అయ్యేలా రూపాంతరం చెందింది ఈ మద్యం కేసు. సరిగ్గా లోక్ సభ ఎన్నికల నోటిఫికేషన్ విడుదలకు ముందు మరోసారి ఈ కేసు కదలికలు హైదరాబాద్ లో తీక్షణంగా నమోదు అవడం రాజకీయ అలజడికి ఆజ్యం పోసింది. ఏకంగా ఈసారి సుమారు డజను మంది ఆఫీసర్లు కవిత ఇంటికి చేరుకోవడం కొద్దోగొప్పో గంభీరమైంది. ఊహాగానాలు వాస్తవమై కవిత అరెస్టు అయితే గనుక బీజేపీ, బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల్లో ఏ పార్టీకి ఫాయిదా, ఏ పార్టీకి తుట్టి అనే దానిపై కూడికలు, తీసివేతల్లో పడ్డారు. రాష్ట్ర ఆర్ అండ్ బి శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అపుడే రియాక్ట్ అయ్యారు. పార్లమెంటు ఎన్నికల్లో లాభం కోసమే బీజేపీ గేమ్ ప్లాన్ గా ఆయన గుస్సా అవడం ఇక్కడ సందర్భోచితం. కేసీఆర్ కుమార్తె కవిత ఒకవేళ అరెస్టు అయితే వ్యక్తిగతంగా రేవంత్ రెడ్డి లోలోపల ఎలా ఫీలవుతారో? టీపీసీసీ అధ్యక్షుడిగా, ముఖ్యమంత్రిగా తమ కాంగ్రెస్ పార్టీ ప్రయోజనాలు, లోక్ సభ ఎలక్షన్ల పరంగా అలెర్ట్ నెస్, వ్యూహం ఎట్లా ఉంటుందో చూడాలి.



**ఇల్లెందుల దుర్గాప్రసాద్**
సీనియర్ ఫ్రీలాన్స్ జర్నలిస్టు,
హైదరాబాద్
9440850384

# నేటితరం సందేశం



నేటి తరంలో యువతరం ఆగడాలకు కలర్ఫుల్ డ్రస్సులు జీన్స్ టీ షర్టు లూకింగ్ స్టైల్ తో యువత పరుగులు పెడుతుంది. చూస్తున్న మనకు యువతరం అంటే ఇదేనేమో అనిపిస్తుంది. ఒకప్పుడు పేద మధ్యతరగతి కుటుంబాలకు నామోషిగా ఉండేది కానీ ఇప్పుడు ఫ్యాషన్. ఒకప్పుడు కాలేజీకి వెళ్ళాలంటే అందరికన్నా మిన్నగా ఉండాలనే ఆలోచనతో పేరెంట్స్ ని ఇబ్బంది పెట్టటం రంగురంగులు దుస్తులు ఉండాలి అంటూ స్టూడెంట్స్ బాధపడటం అనేది జరిగేది ! కాలేజీ డ్రెస్సు మెయిన్టింగులో అంతా ఒకటే కలిసిమెలిసి స్నేహ బంధాన్ని అలవర్చుకుంటున్న యూనిఫామ్ కు జోహార్లు చెప్పాలంటూ గవర్నమెంట్ కు సలాం అంటుంది మన పెద్దరికం! ఆడపిల్లలు ముసిముసి నవ్వులకు బ్రేకింగ్ హారన్ లకు యువతీ యువకుల సరికొత్త తలపులతో స్నేహ భావాలకు ముందడుగు వేస్తున్నట్టే ఉంది. ఫ్యాషన్ గా హెయిర్ స్టైల్ తో లేడీస్ లో కళాకారులు ఉట్టి పడినట్టే ఉంది యువతకు .అందచందాలకు మెరుగులు దిద్దుకుంటూ కన్నెపిల్ల కళ్ళల్లో కలలెన్నో ఉన్నాయి. అందుకేనేమో యువత మోజుపడేది ? బహుశా కుర్ర కారు ఈనాడు ఈ తరం వైపు మక్కువ చూపేది ఫ్యాషన్కు అనిపిస్తుంది? మనీ వ్యామోహం లో సొసైటీలో తీరని వెదనకు లోన్ అవుతున్నట్లు ఒక ఫీలింగ్ యువతకు. వెంటాడి వేధిస్తున్న వెక్కిలి వేషాలు వెర్రి నవ్వులకు యువతి యువకులను చూసి సిగ్గుపడుతున్నారు పెద్దలు! చదువుల కోసం పరుగు పెడుతూ ట్రాఫిక్ మరోవైపు ఉద్యోగాలు అవకాశాలకు సమయం సరిపడదేమో అనుకుంటున్న యువతను చూసి సమాజంలో ధర్నాలు బందులు ఇందుకేనా అనిపిస్తుంది !యువతలో కళలను వెలుగులోకి తీసుకురావాలని ఆశిస్తున్న ఉపాధ్యాయులు .మోడల్ డ్రెస్సులు కు ఖరీదులు ఆకాశాన ఉన్నాయి అనుకున్న అయినా సరే తప్పదు అంటున్న యువతి యువకుల ఫ్యాషన్ సహజమే ! కళాకారులకు ప్రోత్సాహం ఇస్తూ మరింత అభివృద్ధి దశలో పయనించాలని అంటున్న అధికారులు! కనుకనే ఓటు హక్కును వినియోగించుకోవాలని మరింతగా ఆలోచింప చేస్తుంది మన చుట్టూ పరిస్థితులు!కానీ మిస్ అవుతున్న రోజులన్నీ ఎలా పూరించాలో తెలుసుకునే లోపు కాలం ముందుకు సాగిపోతోంది! నేటి యువతరం ఎప్పుడు మసులుకుంటుంది .కానీ కాలం చెప్పే తీర్పు ఏమిటి? నేటి తరానికి తెలుసా ?తెలిస్తే మనలో మార్పు వస్తుందా? మన బీహార్ టాకింగ్ లో మంచి నడవడిక ఉంటే ఒక హెూదాలో మనం ఉన్నట్టేగా అందుకనేనా తరుణం కుదిరినప్పుడల్లా మన యువతరం కోసం చరిత్రకారుల కవుల పుస్తకాన్ని అభ్యసించాలి ఫ్రెండ్స్! కాలేజీలో యూత్ ర్యాగింగ్ కి అంతు పంతు ఉండేది కాదు గతంలో !కానీ ఆరు బయట నడి రాత్రి వేళలో యువకుల అత్యాచారాలు అరికట్టడానికి రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో చట్టాలు అమల్లోకి ఉంచిన యువకులలో ఏమాత్రం మార్పు లేదని చెప్పాలి అంటున్నా ప్రజలు! కానీ న్యాయస్థానానికి పట్టు పడక మానరేమో యువత !నేటి యువతరం ఆలోచనలు అనుగుణంగా సౌకర్యాలు సదుపాయాలు ఉన్నా పోలీస్ శాఖ తలకిందులు అవుతుంది. మోసపూరితమైన ఆలోచనల నుంచి నేటి యువతీ యువకులు మారాలని ప్రభుత్వం సన్నాహాలు చేస్తుంది! ఎన్ని ప్రయత్నాలు చేసినా నోటి మాట లాంటి లాటికి సమాధానం అనే ప్రశ్నలకు జైలు ఒక్కటే మార్గం కాదు అంటున్న పై అధికారులు! నేటి యువతలో మార్పు కోసం కఠిన చర్యలు తీసుకుంటున్నా వారిలో ఒక సరదా కాలక్షేపం యూత్ ఉడుకు రక్తం అలాంటిదేమో అనిపిస్తుంది. చూసి చూడనట్టు వదిలేస్తున్న పెద్దరికలు! మహిళలపై జరుగుతున్న యువతరం అగైత్యాలకు పోలీస్ కళ్ళల్లో కోపం కసి రాష్ట్రాలపై జరుగుతున్న దారుణాలకు విద్యను అభ్యసించిన చిన్నారులు వీరేనా? యువతరం అంటే ఎలా ఉండాలి యువకుల పరుగులు చూసి కుర్ర కారుకు ఏ పేరు పెట్టాలని ఆలోచిస్తున్న పోలీస్ శాఖ నేటి యువతరం కష్టాలు కన్నీళ్ళకు అండగా ఉండాలని సమయానికి అనుకూలంగా మారుమూల గ్రామాలలో దిశ మహిళలను రక్షణగా ఉంచితే బాగుంటుంది! ప్రభుత్వం దిశ చట్టాన్ని పత్రికల్లో చదువుతున్న. ఆపదలో ఉన్న మహిళలకు అనుకూలంగా నేటి యువతరానికి అందుబాటులో ఉన్న సెల్ ఫోన్స్ సౌకర్యాన్ని కలిగించిన "పోలీస్ శాఖలో దిశా చట్టం "అమూల్యమైనది! పెద్దలకు ఆందోళన కలగకుండా ఉండే ధైర్యాన్ని ఇచ్చిన ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేస్తూ. నేటితరం కన్నవాళ్ళు యువకులకు యువతరం పోలీసులు ఉంటేనే బాగుంటుందని నేటి తరం కోసం న్యూ సెల్ఫోన్ సంస్థలు ప్రారంభ దశలో నుంచి యూత్ కి వెలుగులోకి వచ్చిన మార్పు వల్లనేమో అసభ్యకరమైన కార్యకలాపాలు యువతరం ఆశయాలకు అడ్డు తెరగా వారికి వారే ఖైదీలుగా బేడీలకు ఆస్కారంగా మారుతున్నారు! అనుకుంటున్న ప్రభుత్వం యువత వయసు అలాంటిది . కాలంతో రోజులు మారుతున్న న్యాయస్థానం కళ్ళు మూసుకుంది .అనుకున్నా కొత్త రకమైన ఆలోచనతో పునాదిరాళ్లు అని చెప్పుకోవాలన్నదే నేటి యువతరం ముందడుగులోనే ఉంది. నేటి తరానికి మార్పు తేవడానికి దిశా చట్టం అమల్లో ఉంది. నేటి తరానికి రక్షణగా యువతకు సమాజంలో ఎన్నో మార్పులు తీసుకొస్తున్న అధికారులకు సపోర్టుగా నేటి తరం సందేశం కావాలన్నదే ప్రజల ఆకాంక్ష



**టీ భవాని**
**విజయవాడ-12**

# ఓటరు మీటరు

రథాలమీద స్వాములు
వరాలమీదవరాల జల్లు
వశీకరణ చినుకులు
నమ్మితే పెరిగేవి అప్పులు
వాడి కుర్చీ కోసం
వాడి హెూదా కోసం
వాడి ఆస్తుల కోసం
ఉచితాల వలలు
ప్రజల డబ్బు తో విలాసాలు
ప్రజల డబ్బు తో దానధర్మాలు
ప్రజల డబ్బు ప్రజలకివ్వడానికి
దాతలాగ నటించే మహా నటుడు
మంది మార్బలంతో రథమెక్కాడు
ఓట్లడగ వస్తున్నాడు మరోసారి...
ఎన్ని ఏండ్లు గతించి పోయే
ఎన్ని దుఃఖాలు ఉండి పోయే
పొట్టకు బట్టకు బతుకు కుమిలి పోయే
ఆకలి తీర్చే వాడు రావాలి
అనాథ పదం మారిపోవాలి
అప్పులు చేయని ప్రజలు
అప్పులు చేయని నేతలు
అప్పు లేని వాడు సంపన్నుడు
నానుడి నిజం చేయగల వాడే
రాష్ట్రాన్నినల్లేరుపై నడిపించే వాడే
ప్రజానేత జనం శ్రేయోభిలాషి...
ఎన్నుకో ఓటరు
ఎన్నుకో ఓటరు
నీ చేతిలోనే మీటరు
నీవే వెలిగించు కొత్తదీపం

**రేడియమ్**
**9291527757**

# నేను కవినై కలం పట్టానంటే..?

నా అక్షరాలు రక్షణ కవచాలై...
ఆడపిల్లలను రక్షించాల్సిందే...
నేను కవినై కలం పట్టానంటే...
నేను కలం కత్తిని నూరానంటే...
కామాంధుల తలలు తెగిపడాల్సిందే...
నేను కవినై పట్టానంటే కలం ...
ఇక నా కలంలో ప్రవహించేది
సిరా కాదు...పవిత్ర గంగా జలం...
నేను కవినై కలం పట్టానంటే...
గాయత్రి మంత్రాన్ని జపించానంటే...
ప్రేమనదులు పొంగి ప్రవహించాల్సిందే...
నేను కవినై కలం పట్టానంటే...
నేను కలం కత్తిని ఝులిపించానంటే...
నా కవితలు...అగ్గిపుల్లలై...
అవినీతిపరులను దహించాల్సిందే...
నా కవితలు...కుక్కపిల్లలై...
నా చుట్టూ
కుయ్ కుయ్ మంటూ తిరగాల్సిందే...
నా కవితలు...సుబ్బు బిళ్ళలై...
సమాజంలో కుళ్ళును కడగాల్సిందే...
నా కవితలతో...కులం విషవృక్షాన్ని
కూకటి వేళ్లతో సహా పెకలించాల్సిందే...
నా కవితలతో...రాక్షస రాజకీయాలను
గంగా నదిలా ప్రక్షాళన చేయాల్సిందే...
నా కవితలతో...మతోన్మాదులంతా ఇక
మానవత్వమే మతమని జపించాల్సిందే..

**పోలయ్య కూకట్లపల్లి**
**అత్తాపూర్ హైదరాబాద్**
**9110784502**

# చేవెళ్ల అభివృద్ధికి 'విశ్వన్న' రెడీ

- తెలంగాణ రాష్ట్ర సమస్యలకు పరిష్కారించడమే ప్రధాని మోడీ బాధ్యత
- చేవళ్ల పార్లమెంట్ నియోజకవర్గ బిజెపి అభ్యర్థి కొండ విశ్వేశ్వర్ రెడ్డి




**శేరిలింగంపల్లి, మార్చి16 (జ్వరంసాక్షి) :**
తెలంగాణ రాష్ట్ర ప్రజల సమస్యలను పరిష్కరించడమే భారత ప్రధాని నరేంద్ర మోడీ ప్రధాన బాధ్యతగా తీసుకున్నారని.. చేవెళ్ల పార్లమెంటు నియోజకవర్గం సమగ్ర అభివృద్ధికి 'విశ్వన్న'(కొండా విశ్వేశ్వర్ రెడ్డి) రెడీ అని చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గ బిజెపి అభ్యర్థి కొండ విశ్వేశ్వర్ రెడ్డి స్పష్టం చేశారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం కొండాపూర్ డివిజన్ మై హోమ్ భుజ గేటెడ్ కమ్యూనిటీ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం ఏర్పాటుచేసిన ఆత్మీయ సమ్మేళనానికి కొండా విశ్వేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పలువురు సాఫ్ట్వేర్ రంగ నిపుణులు, సీనియర్ సిటిజెన్లతో ఆయన ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ... భారతదేశ అభ్యున్నతి, తెలంగాణ రాష్ట్ర సంక్షేమ భారత ప్రధాని నరేంద్ర మోడీ బాధ్యత అని... శేరిలింగంపల్లి పార్లమెంటు నియోజకవర్గం సమగ్రాభివృద్ధి పార్లమెంటు భాజపా అభ్యర్థిగా తాను తీసుకోబోతున్నానని ఆయన హామీని ఇచ్చారు. దేశానికి అందుతున్న అభివృద్ధి ఫలాలు తెలంగాణ రాష్ట్రానికి సైతం అందాలని, అది తెలంగాణ రాష్ట్ర ప్రజల హక్కు అని భాజపా నేతలు స్పష్టం చేశారు.
దేశ అభివృద్ధి, అణగారిన వర్గాల సంక్షేమం భారత ప్రధాని మోడీ ప్రభుత్వంతోనే సాధ్యమవుతుందని ప్రజలు నమ్ముతున్నారని అన్నారు. మోడీ సంక్షేమ పథకాల పట్ల ప్రజల నుండి మంచి స్పందన ఉందని, ఇదే సమయంలో గత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేసిన మోసాలపై ప్రజలకు అవగాహనా ఉందని, కుటుంబ పార్టీలను నమ్మరని, రామరాజ్యం రావాలని ముక్తకంఠంతో కోరుకుంటున్నారని అన్నారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో కేంద్రంలో మళ్ళీ మోడీ ప్రధాన మంత్రి కావాలని ప్రజలు కోరుకుంటున్నారని, మూడవ సారి ఆయన ప్రధాని కావడం ఖాయమని, తెలంగాణా నుండి అత్యధిక ఎంపి సీట్లు గెలవబోతున్నామని వారు ధీమాను వ్యక్తంచేసారు. ఈ కార్యక్రమంలో మై హోమ్ భుజ అసోసియేషన్ ప్రతినిధులు నరసింహారాజు, పవన్, అరవింద్, సంతోష్ ప్రసాద్, పురుషోత్తం, అనితారెడ్డి, రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, డివిజన్ నాయకులు, వివిధ మోర్చల నాయకులు, కార్యకర్తలు అభిమానులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## పార్క్ పనులను పరిశీలించిన ఉప్పల్ ఎమ్మెల్యే

**కాప్రా మార్చి 16 (జనం సాక్షి)**
చర్లపల్లి డివిజన్ ఈసీ నగర్ పరిధిలో గల తెలంగాణ దశాబ్ది పార్క్ (జెన్ గార్డెన్) పనులను పరిశీలించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్క్ పనులను త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఇలాంటి పార్కులను కాలనీ వాసులు వినియోగించుకోవాలి అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో చర్లపల్లి డివిజన్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఏఎస్ఆర్టీయూ స్టాండింగ్ కమిటీ చైర్మన్‌గా వీసీ సజ్జనర్



**హైదరాబాద్, మార్చి 16 (జనం సాక్షి):**
కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ అయిన అసోసియేషన్ ఆఫ్ స్టేట్ రోడ్డు ట్రాన్స్‌పోర్ట్ అండర్‌టేకింగ్స్ (ఏఎస్ఆర్టీయూ) స్టాండింగ్ కమిటీ నూతన చైర్మన్‌గా టీఎస్ఆర్టీసీ ఎండీ సజ్జనర్, ఐపీఎస్ ఎన్నికయ్యారు. న్యూఢిల్లీలోని ఇండియా హబిటెంట్ సెంటర్ లో జరిగిన ఏఎస్ఆర్టీయూ 54వ జనరల్ బాడీ మీటింగ్‌లో స్టాండింగ్ కమిటీ నూతన చైర్మన్‌గా దేశంలోని ఆర్టీసీల ఎండీలు టీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనర్, ఐపీఎస్‌ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ పదవీలో ఆయన ఏడాది పాటు కొనసాగుతారని ఏఎస్ఆర్టీయూ ప్రకటించింది. అలాగే స్టాండింగ్ కమిటీ మెంబర్‌గా టీఎస్ ఆర్టీసీ చీఫ్ మెకానిక్ ఇంజనీర్(సీఎంఈ) రఘునాథ రావు ఎన్నికైనట్లు తెలిపింది. స్టాండింగ్ కమిటీ నూతన చైర్మన్‌గా ఎన్నికైన వీసీ సజ్జనర్, ఐపీఎస్‌కి ఏఎస్ఆర్టీయూ వైస్ ప్రెసిడెంట్, ఏపీఎస్ఆర్టీసీ ఎండీ ద్వారక తిరుమల రావు, ఐపీఎస్, ఇతర రాష్ట్రాల ఆర్టీసీ ఎండీలు అభినందనలు తెలియజేశారు. తనను ఎన్నుకున్న ఆర్టీసీల ఎండీలకు ధన్యవాదాలు తెలిపిన వీసీ సజ్జనర్.. స్టాండింగ్ కమిటీ చైర్మన్‌గా ప్రజా రవాణా వ్యవస్థ బలోపేతానికి తన వంతుగా కృషి చేస్తానని పేర్కొన్నారు.

## ప్రతిపక్షాల పుట్టి ముంచడమే..మోడీ సర్కార్ రాజనీతి

**శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ**



**శేరిలింగంపల్లి, మార్చి 16 (జనం సాక్షి) :**
దేశంలో బిఆర్ఎస్ పార్టీ రాజకీయ ఎదుగుదలను ఓర్వలేకే కుయుక్తులతో ఎమ్మెల్సీ కవితను అరెస్టు చేయడం జరిగిందని..రాజకీయ ప్రతిపక్షాల పుట్టి ముంచడమే భారతీయ జనతా పార్టీ, భారత ప్రధాని నరేంద్ర మోడీ రాజనీతి అని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ అన్నారు. ఈ మేరకు శుక్రవారం రాత్రి ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టరేట్ అధికారులు ఎమ్మెల్సీ కవితను అక్రమంగా అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ శనివారం మధ్యాహ్నం శేరిలింగంపల్లి నియోజకవర్గ కార్పోరేటర్లతో కలిసి మియాపూర్ చౌరస్తా వద్ద కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా ధర్నా కార్యక్రమాన్ని కొనసాగించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రస్తుత రాజకీయాలు అవకాశవాదాన్ని పెంచి పోషిస్తున్నాయని, రాజకీయాలు సేవారంగం నుంచి స్వార్థం వైపు పరుగులు తీస్తున్నాయన్నారు. కేంద్రంలో భారతీయ జనతా పార్టీ దిగజారుడు రాజకీయాలకు నెలువుగా మారిందని.. ప్రజాస్వామ్య పద్ధతిలో ఎదుర్కొనలేకే అడ్డగోలు నిందలను మోపుతూ.. ఈడిని, సిబిసిఐడిని అడ్డుపెట్టుకొని రాజకీయంగా తొక్కిపడేయడానికి కుట్రలు చేస్తుందని ఆరోపించారు. రాష్ట్ర ముఖ్యమంత్రిగా రెండు దఫాలుగా పని చేసిన కెసిఆర్ బిజెపి బెదిరింపులకు భయపడరని, కచ్చితంగా ప్రజాస్వామ్య పద్ధతిలో దీటైన జవాబు నిచ్చి ఎమ్మెల్సీ కవితను ఈడీ చెరనుంచి విడిపించడమే కాకుండా పార్లమెంటు ఎన్నికలలో మెజార్టీ స్థానాలను కైవసం చేసుకుంటుందని ఎమ్మెల్యే భరోసాని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు రాగం నాగేందర్ యాదవ్, నార్నె శ్రీనివాసరావు, ఉప్పలపాటి శ్రీకాంత్, మంజుల రఘునాథరెడ్డి, మాధవరం రోజాదేవి, మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



## పలు అభివృద్ధి పనులకు చైర్మన్ చంద్రారెడ్డి శంకుస్థాపన

**కీసర, మార్చి 16 (జనం సాక్షి)**
అన్ని వార్డులలో మౌలిక వసతులు కల్పిస్తూ, నాగారం పట్టణ అభివృద్ధిని ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి అన్నారు. శనివారం నాగారం మున్సిపాలిటీ పరిధిలోని 5వ వార్డులోని బౌద్ధ నగర్‌లో మున్సిపల్ జనరల్ ఫండ్స్ రూ.5 లక్షలతో నిర్మించిన పార్క్ ప్రహరీకి ప్రారంభోత్సవం నిర్వహించారు. 18వ వార్డులో రూ.3 లక్షలతో చెపడుతున్న సీసీ రోడ్డు నిర్మాణం,19వ వార్డులోని అరవింద్ నగర్ కాలనీలో రూ.13.30 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణానికి ఛైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మున్సిపల్ పరిధిలోని అన్ని వార్డుల్లో అందరి సహకారంతో అభివృద్ధి పనులు చేపట్టానున్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఛైర్మన్ మల్లేశ్ యాదవ్, కౌన్సిలర్‌లు అన్నంరాజు లావణ్య శ్రీనివాస్, సుర్వి శ్రీనివాస్ గౌడ్, పంగ హరిబాబు, కాలనీవాసులు పాల్గొన్నారు.



## ఉత్తమ ఆశ వర్కర్‌గా సబిత గౌడ్

**రాజేంద్రనగర్, మార్చి 16 (జనం సాక్షి)**
రాజేంద్రనగర్‌లోనే ఉత్తమ ప్రతిభ కనపరిచిన ఆశ వర్కర్‌గా అత్తాపూర్‌కు చెందిన వై. సబితా గౌడ్‌కు శనివారం రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్ చేతుల మీదుగా ప్రశంస పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కరోనా విపత్తు పరిస్థితుల్లో సైతం ప్రజలకు ఎనలేని సేవ చేసినందుకు గాను, అలాగే అనునిత్యం ప్రజలకు వ్యాక్సినేషన్, గర్భిణీలకు పలు విషయాలపై అవగాహన కల్పించడంలో విజయవంతం చేసినందుకు గాను ఈ ప్రశంసా పత్రాన్ని అందజేశామని తెలిపారు గతంలో కూడా సబితా గౌడ్‌కు ప్రశంస పత్రాలతో సన్మానించారు.

## ఎన్నికల కోడ్ అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు

**తహశీల్దార్ యాదగిరి రెడ్డి**

శామీర్ పేట్ మార్చి 16 (జనం సాక్షి):
ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ఎవరైనా నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని ఏఎఆర్ఓ, షామీర్పేట తాసిల్దార్ యాదగిరి రెడ్డి తెలిపారు. షామీర్పేట్ తహసిల్దార్ కార్యాలయంలో ఆయన మాట్లాడారు. శనివారం మూడు గంటల నుంచి ఎన్ని కల కోడ్ అమల్లోకి వచ్చిందని చెప్పారు. ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయాలలో పార్టీ లకు సంబంధించిన కటౌట్లు, బ్యానర్లు, పార్టీల జెండాలు తీసివేయాలని చెప్పారు. ఏ పార్టీ వారైనా సభలు సమావేశాలు నిర్వహించాలంటే అనుమతులు తప్ప కుండా తీసుకోవాలని సూచించారు. ఎన్నికల కోడ్ పార్లమెంట్ ఎన్నికలు అయ్యేంతవరకు అమల్లోకి ఉంటుందని చెప్పారు. వివిధ పార్టీలకు సంబంధించిన వాల్ పోస్టర్లు, బ్యానర్లు, ప్రహరీలపై రాతలు ఉంటే వెంటనే తీసేయాలని సూచించారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఈ సూచనలు చేయడం జరిగిందని తెలిపారు. ఎవరైనా నిబంధన లకు విరుద్ధంగా ప్రవర్తిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## ఎన్నికల నిబంధనలను పకడ్బందీగా అమలు చేయాలి

**జిల్లా ఎన్నికల అధికారి, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతం**



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మార్చి 16 (జనం సాక్షి)**
ఎన్నికల నిబంధనలను పకడ్బందీగా అమలు చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతం నోడల్ అధికారులను ఆదేశించారు. శనివారం నాడు భారత ఎన్నికల సంఘం సార్వత్రిక ఎన్నికల షెడ్యూలు విడుదల చేసిన నేపథ్యంలో, ఆయన వివిధ విభాగాల నోడల్ అధికారులతో సమావేశమైనారు. భారత ఎన్నికల కమిషన్ పార్లమెంట్ ఎన్నికల నిర్వహణకు సంబంధించి, షెడ్యూల్ విడుదల చేసిందని, ఎన్నికలకు సంబంధించి నోటిఫికేషన్ ఏప్రిల్ 18న వస్తుందని, ఏప్రిల్ 18 నుంచి ఏప్రిల్ 25 తేదీ వరకు నామినేషన్ల స్వీకరణ ఉంటుందని, ఏప్రిల్ 26 వరకు నామినేషన్ల స్క్రూటినీ, ఏప్రిల్ 29 వరకు నామినేషన్ల ఉపసంహరణ గడువు ఉంటుందని, మే 13న పోలింగ్, జూన్ 4న కౌంటింగ్ నిర్వహణ జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఎన్నికల నిబంధనలను పకడ్బందీగా క్షేత్రస్థాయిలో అమలు చేయాలని, 24,48,72 గంటలలో నిబంధనల మేరకు ప్రభుత్వ కార్యాలయాలు, పబ్లిక్, ప్రయివేటు స్థలాలలో పోస్టర్లు, బ్యానర్లు, ఫ్లెక్సీలు, అడ్వర్టయిజ్మెంట్స్, కటౌట్స్ తొలగించాలని ఆదేశించారు. 1950 ద్వారా కంట్రోల్ రూమ్ ద్వారా వచ్చిన ఫిర్యాదులను పరిష్కరించాలని, అలాగే 'సి' విజిల్ యాప్ ఫిర్యాదులను వంద నిమిషాలలో పరిష్కారం చేయాలని ఆదేశించారు. ఎంసిసిటీములు క్షేత్రస్థాయిలో నిబంధనలు అమలయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి హరిప్రియ, నోడల్ అధికారులు, ఎన్నికల సూపరింటెండెంట్ రాజేశ్వర్ రెడ్డి, కలెక్టరేట్ ఎన్నికల విభాగం సిబ్బంది పాల్గొన్నారు.

**ప్రజావాణి రద్దు**

ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం ప్రతి సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దుచేయడం జరిగిందని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్ ఒక ప్రకటనలో తెలిపారు. పార్లమెంట్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ఈ నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. ఎన్నికల ప్రక్రియ ముగిసిన అనంతరం ప్రజావాణి కార్యక్రమం తిరిగి, యధావిధిగా కొనసాగుతుందని తెలిపారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించి జిల్లా యంత్రాంగానికి సహకరించాలని కోరారు.


## గ్రామీణ ప్రాంతాలలో నాణ్యమైన విద్యకు ప్రాధాన్యత ఇవ్వాలి




- పోలీస్ కమిషనర్ కే శ్రీనివాస్ రెడ్డి
- యశోద ఫౌండేషన్ 'మస్తీ' ఆవిష్కరణ

**హైదరాబాద్, మార్చి 16 (జనం సాక్షి):**
గ్రామీణ ప్రాంతాలలో నాణ్యమైన విద్యకు ప్రాధాన్యత ఇవ్వాలని పోలీస్ కమిషనర్ కే శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. నిరుపేద చిన్నారుల జీవితాలలో మార్పే లక్ష్యంగా యశోద ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 'మస్తీ'ని బంజారాహిల్స్‌లో రాష్ట్ర పోలీస్ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ లో పోలీస్ కమిషనర్ కే శ్రీనివాస్ రెడ్డి, ఎమర్జింగ్ టెక్నాలజీస్ డైరెక్టర్, ఐటీ, కమ్యూనికేషన్స్ డిపార్ట్‌మెంట్, తెలంగాణా స్టార్ట్ అప్ తెలంగాణా ఓఎస్డీ ఎల్ రమాదేవి శనివారం లాంచనంగా ప్రారంభించారు. ఎంఏఎస్ టీఐ అనగా మ్యూజిక్, ఆర్ట్స్, సైన్స్, టెక్నాలజీ, ఇన్నోవేషన్ (సంగీతం, కళలు, సైన్స్, టెక్నాలజీ, ఇన్నోవేషన్) అని అర్థం. ఈ కార్యక్రమానికి గౌరవ అతిథులుగా ఎఫ్టీసీసీఐ ప్రెసిడెంట్ మీలా జయదేవ్, ఫిక్కీ ఎఫ్ఎల్వో చైర్‌పర్సన్ రీతు షా, ఆడియో ఇంజనీర్ సాజిదా ఖాన్, సీసీఎంబీ సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ సోమదత్తా కారక్, బచ్‌పన్ బచావో ఆందోళన్‌కు లీగల్ కన్సల్టెంట్ శ్రీహర్షిత చడా, ఫుడ్4థాట్ సహ వ్యవస్థాపకుడు షెఫాలీ రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా కే శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ మస్తీ పిల్లలకు నేర్చుకునే ఒక ఆహ్లాదకరమైన కార్యక్రమం అన్నారు. యశోద ఫౌండేషన్ గిరిజన పిల్లలతో సహా 1600 పైగా పిల్లలకు విద్యను అందించడం అభినందనీయమన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయులు మంచి వారేనన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో పరిస్థితులు వారికి అనుకూలంగా లేవన్నారు. వారి పనికి గుర్తింపు దక్కడం లేదన్నారు. స్వచ్ఛంద సంస్థలు ముందుకు వచ్చి గ్రామీణ పిల్లలను చదివించాల్సిన అవసరం ఉందన్నారు. స్త్రీలు చదువుకుంటే కుటుంబం మొత్తం చదువుకున్నట్టేనన్నారు. అదే పురుషుడు చదువుకుంటే అది తనకు మాత్రమే పరిమితం అవుతుందన్నారు. సమాజాభివృద్ధికి మహిళలు సాధికారత సాధించాల్సిన అవసరం ఉందన్నారు.

## సగర కార్పొరేషన్ ఏర్పాటుకు సిఎం, మంత్రిని కలిసిన రాష్ట్ర సగర సంఘం





**కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చిన మంత్రి పొన్నం**

**హైదరాబాద్, మార్చి 16( జనం సాక్షి)**
సగర కులానికి కార్పొరేషన్ ఏర్పాటు చేసి పాలకమండలితో పాటు బడ్జెట్ కేటాయించాలని కోరుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌లను తెలంగాణ సగర సంఘం రాష్ట్ర కమిటీ కలిసి విజ్ఞప్తి చేసింది. సగరుల జీవనస్థితిగతులను వివరిస్తూ శనివారం రాష్ట్ర సగర సంఘం అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సగర ఆధ్వర్యంలో రాష్ట్ర నాయకులు వినతి పత్రాన్ని అందజేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించారు. అనంతరం రాష్ట్ర బిసి మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కలిసిన సగర సంఘం నాయకులు కులవృత్తి నిర్మాణ రంగం పైనే ఆధారపడిన తమకు ఫెడరేషన్ కాకుండా కార్పొరేషన్ ఏర్పాటు చేసి పాలకమండలిని వేయడంతో పాటు అవసరమైన బడ్జెట్ కేటాయించాలని కోరారు. అందుకు మంత్రి పొన్నం సానుకూలంగా స్పందిస్తూ పార్లమెంట్ ఎన్నికల అనంతరం ఇతర బిసి కులాలతో పాటుగా సగర కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సగర సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సగర, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌరక్క సత్యం సగర, మహిళా సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు గాండ్ల స్రవంతి సగర, హన్మకొండ కార్పొరేటర్ గుంటి రజిత శ్రీనివాస్ నగర, మాజీ కార్పొరేటర్లు విద్యాసాగర్, రవీందర్ సగర, సీనియర్ నాయకులు నలుబాల సతీష్ సగర తదితరులున్నారు.

## యూపిఎస్‌సి, సివిల్ సర్వీసెస్ సిఎస్ఏటి-2025 పరీక్ష

- మైనారిటీ అభ్యర్థులకు ఉచిత శిక్షణ
- మైనారిటీ సంక్షేమ అధికారి కె.వీణ

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మర్చి 16 (జనం సాక్షి)**
తెలంగాణ రాష్ట్ర మైనారిటీస్ స్టడీ సర్కిల్, మైనారిటీల సంక్షేమ శాఖ, హైదరాబాద్ యూపిఎస్‌సి, సివిల్ సర్వీసెస్ సిఎస్ఏటి-2025 పరీక్ష కోసం 2024-25 విద్యా సంవత్సరంలో మైనారిటీ అభ్యర్థులకు, ఉచిత కోచింగను నిర్వహిస్తోంది. ఇట్టి శిక్షణకు రిజర్వేషన్ల నియమం ప్రకారం,మహిళా అభ్యర్థులకు 33.33% సీట్లు, అన్ని రిజర్వ్ కేటగిరీలలో వికలాంగులకు 05% సీట్ల కేటాయించామని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మైనారిటీస్ సంక్షేమ అధికారి కె.వీణ తెలిపారు. హైదరాబాద్లోని తెలంగాణ రాష్ట్ర మైనారిటీస్ స్టడీ సర్కిల్ లో మొదటిసారి ప్రవేశం పొందే అభ్యర్థులందరూ, ప్రవేశ పరీక్షకు దరఖాస్తు చేసుకొనవలెను, ప్రవేశం పూర్తిగా మెరిట్ ప్రాతి పదికన ఉంటుంది అన్నారు. యూపిఎస్‌సి, సిఎస్ఏటి -2024 సివిల్ సర్వీసెస్ ఆప్టిట్యూడ్ టెస్ట్‌లో ప్రవేశం కోసం తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాలలోని సాధారణ, ప్రొఫెషనల్ డిగ్రీ పూర్తి చేసిన మైనారిటీ అభ్యర్థుల మర్చి 15 నుండి వెబ్సైట్ ద్వారా స్వీకరించబడతాయి. దరఖాస్తులు స్వీకరించడానికి చివరి తేదీ ఏప్రిల్ 12, ఈ ప్రవేశ పరీక్ష అన్ని జిల్లా కేంద్రములలో గల తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలలలో నిర్వహించబడును. అర్హులైన ఆసక్తి కలిగిన, మైనారిటీ విద్యార్థులు, ఈ సదవకాశాన్ని సద్వినియోగపర్చుకోగలరని జిల్లా మైనారిటీస్ సంక్షేమ అధికారి కె.వీణ తెలియజేసినారు.




## పోలింగ్ కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలి

**జిల్లా ఎన్నికల అధికారి రోనాల్డ్ రోస్**

**హైదరాబాద్ సిటీ, మార్చి 16(జనం సాక్షి):**
పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో అన్ని పోలింగ్ కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని హైదరాబాద్ జిల్లా ఎన్నికల అధికారి, జిహెచ్ఎంసి కమిషనర్ రోనాల్డ్ రోస్ అన్నారు. టాయిలెట్, త్రాగు నీరు ఎలక్ట్రిసిటీ తప్పని సరిగా ఉండాలని, ఈ విషయంలో అసెంబ్లీ నియోజకవర్గాల సహాయ రిటర్నింగ్ అధికారులు తమ పరిధిలో గల పోలింగ్ స్టేషన్ వందకు వంద శాతం పరిశీలించి కావాల్సిన ఏఎంఎఫ్‌పై నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. అదే విధంగా ఏఎంఎఫ్ నోడల్ అధికారి కూడా అవసరమైన కావాల్సిన సదుపాయాలపై కూడా ప్రతిపాదించి నివేదిక అందజేయాలని జిల్లా ఎన్నికల అధికారి రోనాల్డ్ రోస్ ఆదేశించారు. శనివారం సాయంత్రం రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి(సీఈఓ) వికాస్ రాజ్ డిజిపి రవిగుప్తాలతో కలిసి ఎన్నికల నోటిఫికేషన్ విడుదల సందర్భంగా జిల్లా కలెక్టర్‌లు, ఎస్‌పిలతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ తదుపరి జిల్లా ఎన్నికల అధికారి జిల్లా స్థాయి నోడల్ అధికారులు ఏఈఆర్ లు నియోజకవర్గ పోలీస్ నోడల్ అధికారుల తో పాటు హైదరాబాద్ సిపి కొత్త శ్రీనివాస్ రెడ్డి, అడిషనల్ సీపీ విక్రమ్ సింగ్ మాన్‌లతో కలిసి ఎన్నికల ఏర్పాట్లపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ.. ఎఫ్ఎస్‌టి, ఎస్ఎస్‌టి టీమ్‌లు నేటి నుండి పని పనిచేస్తున్నాయని, ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో మూడు చొప్పున టీమ్‌లు మూడు షిఫ్ట్‌లు 24 గంటల పాటు పనిచేసే విధంగా ఏర్పాటు చేయాలని అవసరమైన సిబ్బంది నియమానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎన్నికల నియమావళి శనివారం నుండి అమలులోకి వచ్చినందున ప్రభుత్వ కార్యాలయాలలో ప్రైవేట్ ప్రాపర్టీ, వెబ్ సైట్‌లలో ఉన్న ప్రజా ప్రతినిధులకు సంబంధించిన ఫోటోలు, ఫ్లెక్సీలు, వాల్ రైటింగ్ నిర్దేశించిన కాల పరిమితి కంటే ముందే తొలగించి నివేదిక ఇవ్వాలని ఎంసీసీ నోడల్ అధికారిని ఆదేశించారు.

**సువిధ ద్వారానే అనుమతులు...**

ఎన్నికల ప్రచారం కోసం సింగిల్ విండో పద్ధతిలో అనుమతులు ఆన్‌లైన్‌లో సువిధ ద్వారానే అనుమతులు ఇవ్వాలని దీనికి సంబంధించిన నియమ నిబంధనపై త్వరలో జరిగే ఆల్ పార్టీ మీటింగ్‌లో వివరించడం జరుగుతుందని జిల్లా ఎన్నికల అధికారి పేర్కొన్నారు. ఈ సమావేశంలో హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశట్టి, సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, అడిషనల్ కలెక్టర్(రెవెన్యూ) హేమంత్ కేశవ్ పాటిల్, ఈవిడిఎం డైరెక్టర్ ప్రకాష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు సేవ చేయాలన్నదే నా లక్ష్యం

## ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి



**మహబూబ్‌నగర్ బ్యూరో మార్చి 16 (జనం సాక్షి)**

నిజాయితీగా ప్రజలకు సేవ చేయాలన్నదే నా లక్ష్యమని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి100 రోజులు పూర్తి అయిన సందర్భంగా శనివారం మహబూబ్ నగర్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నన్ను గెలిపించిన నియోజకవర్గ ప్రజల రుణం తీర్చుకునేందుకు ప్రతి క్షణం కృషి చేస్తానని ఆయన చెప్పారు. ప్రజా సమస్యలు తమ దృష్టికి తెస్తే వాటిని వీలైనంత త్వరగా పరిష్కరిస్తానని ఆయన చెప్పారు. గృహ జ్యోతి పథకం కింద 200 యూనిట్ల లోపు వచ్చే వారికి ఎన్నికల కోడ్ ముగిసిన తర్వాత జీరో బిల్లు వస్తుందని, ఎవరు ఇబ్బంది పడాల్సిన అవసరం లేదని, గృహజ్యోతి పథకానికి మహబూబ్ నగర్లో 10 వేల మంది, హన్వాడలో 7 వేల మంది, మహబూబ్ నగర్ మున్సిపల్ పరిధిలో 14662 మందికి మేలు జరగబోతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే పాలమూరు విశ్వవిద్యాలయానికి 100 కోట్ల రూపాయలు నిధులు తీసుకురావడం జరిగిందన్నారు . గతంలో మహబూబ్ నగర్ జిల్లా వ్యాప్తంగా సుమారు 10 వేల మంది విద్యార్థులు ఇంజనీరింగ్ మరియు లా విద్య అభ్యసించేందుకు ఇతర ప్రాంతాలకు తరలి పోతున్నారని, అందుకే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మహబూబ్ నగర్‌లో లా కళాశాల మరియు ఇంజనీరింగ్ కళాశాల ఆవశ్యకత గురించి వివరించి, మహబూబ్ నగర్ జిల్లా విద్యార్థులకు అందుబాటులో ఇంజనీరింగ్ మరియు లా కళాశాలను పాలమూరు విశ్వవిద్యాలయంలో ఏర్పాటు చేయుటకు ఒప్పించడం జరిగిందని ఆయన చెప్పారు. మహబూబ్ నగర్ జిల్లా ను కేవలం ఒక విద్యలో నే కాకుండా, స్కిల్ డెవలప్మెంట్ లో కూడా అభివృద్ధి చేయాలనే ఉద్దేశంతో 20 కోట్ల రూపాయల తో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ను ప్రారంభిస్తున్నట్లు ఆయన తెలిపారు. వృత్తి మరియు సాంకేతిక విద్య అభివృద్ధికి రెండు ఐటిఐ కళాశాల లకు 7.7 కోట్ల నిధులు మంజూరు చేయించినట్లు ఆయన పేర్కొన్నారు. అమృత్ పథకం కింద మహబూబ్ నగర్ జిల్లా లో 216 కోట్ల తో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ని పూర్తి చేయుటకు 70 శాతం కేంద్ర ప్రభుత్వ నిధులు, 30 శాతం రాష్ట్ర ప్రభుత్వ నిధులతో పూర్తి చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఉర్దూ ఘర్ ఐదు అంతస్థుల భవన నిర్మాణం కోసం 15 కోట్లు, షాదిఖాన 25 కోట్లు ఆలాగే మౌలాలి గుట్ట దగ్గర అన్ని మతాల వారికి (హిందూ, ముస్లిం, క్రిస్టియన్) సంబంధించిన స్మశాన వాటికల కోసం ఐదు ఎకరాల చొప్పున భూమిని కేటాయిస్తున్నట్లు ఆయన చెప్పారు. అలాగే చనిపోయిన వారి అంతిమ యాత్ర కోసం భౌతిక దేహాన్ని తరలించేందుకు ఎస్డిఎఫ్ నిధులనుంచి రెండు వాహనాలు ఏర్పాటు చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. గతంలో ముఖ్యమంత్రి ఏ ప్రాంతానికి వెళ్లిన ఆ ప్రాంతంలోని ప్రతిపక్ష నాయకులను ఎందరినో గృహనిర్బంధం చేసేవారని, కొందరు పత్రికా విలేఖరులను సైతం గృహనిర్బంధం చేసిన విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. కానీ పార్టీలకు అతీతంగా మా ముఖ్యమంత్రి వచ్చినప్పుడు వారిని పరిచయం చేస్తూ, వారి సమస్యల పరిష్కారానికి కృషి చేశామని, ఇప్పుడు ఉన్నది ప్రజాస్వామ్య ప్రభుత్వమని, ప్రజల సమస్యల్ని పరిష్కరించడానికి కృషి చేస్తున్నామని ఆయన స్పష్టం చేశారు. చట్టవిరుద్ధంగా ఎవరు ఏ పనులు చేసినా సహించమని, ప్రభుత్వ భూములలో ప్రభుత్వ అభివృద్ధి పనులు చేయాల్సిందే తప్ప ఈజ్ భూమిని ఆక్రమించిన చర్యలు తప్పు అని ఆయన హెచ్చరించారు. వచ్చే 20–25 సంవత్సరాలకు ఏఏ అభివృద్ధి పనులు మహబూబ్ నగర్ జిల్లాలో చేయాల్సి ఉందో వాటికోసం పనిచేయడమే మా లక్ష్యమని, ఎవరు కూడా తమ వద్దకు భూమి పంచాయతీ, ఉద్యోగాలు అంటూ రావద్దని ఆయన సూచించారు సూచించారు. పాలమూరు విశ్వవిద్యాలయం దగ్గర 33/11 సబ్ స్టేషన్ ఏర్పాటు చేస్తూ నాణ్యమైన విద్యుత్ అందించేందుకు కృషి చేస్తామన్నారు. కుల సంఘాల భవనాలు నిర్మాణాలను స్వాగతిస్తానని, నిబంధనలకు విరుద్ధంగా ఎవరు నిర్మాణాలు చేపట్ట రాదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి వినోద్ కుమార్, కాంగ్రెస్ పార్టీ జిల్లా మీడియా కన్వీనర్ సిజె బెనహర్ తదితరులు పాల్గొన్నారు.



## సీఎం సహాయనిధి చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే

**వనపర్తి బ్యూరో మార్చి 16 (జనం సాక్షి)**

వనపర్తి నియోజకవర్గం గోపాల్పేట మండల కేంద్రానికి చెందిన శివశంకర్ కరెంట్ షాక్ కు గురై ప్రైవేట్ హాస్పిటల్లో చికిత్స చేయించుకున్నారు. ఇందుకు సంబంధించి వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి సహకారంతో సీఎం ఆర్ఎఫ్ మంజూరికి దరఖాస్తు చేసుకోగా రూ 60 వేలు మంజూరయ్యాయి. మంజూరైన చెక్కును శనివారం ఎమ్మెల్యే వనపర్తిలోని తన నివాసంలో లబ్ధిదారులకు అందజేశారు. గత ప్రభుత్వ పాలనలో సీఎం అర్ఎఫ్ చెక్కుల మంజూరికి సంవత్సరాల తరబడి ఎదురుచూసే వాళ్ళమని నేటి కాంగ్రెస్ ప్రభుత్వం మూడు నెలల్లోనే తమకు చెక్కులను మంజూరు చేసిందని లబ్ధిదారుడు ఎమ్మెల్యేకి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు సత్యశీలరెడ్డి, శివన్న, చంద్రశేఖర్, మల్లేష్, నాగ శేషు, వెంకటయ్య, వెంకట్రాములు, భాస్కర్, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.



## ముదిరాజ్ కార్పొరేషన్ ఏర్పాటుపై హర్షం

### మహబూబ్ నగర్ ముదిరాజ్ సంఘం నాయకులు

**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మొట్టమొదటిసారి ముదిరాజ్‌ల కొరకు ముదిరాజ్ కార్పొరేషన్ ఏర్పాటు చేసినందుకుగాను మహబూబ్ నగర్ శాసనసభ్యులు యెన్నం శ్రీనివాస్ రెడ్డినీ శనివారం ముదిరాజ్ సంఘం నాయకులు మర్యాదపూర్వం కలిసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ముదిరాజ్ సంఘం నాయకులు జి ఆశన్న ముదిరాజ్, పెద్ద విజయ్ కుమార్ ముదిరాజ్, కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ కార్యదర్శి ఆంజనేయులు, మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కే రామచంద్రయ్యలు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో ముదిరాజ్ కార్పొరేషన్ ఏర్పాటు చేయడం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. గత పది సంవత్సరాలుగా అధికారంలో ఉన్న టిఆర్ఎస్ ప్రభుత్వానికి ఎన్నిసార్లు మొరపెట్టుకున్న ముదిరాజ్ కార్పొరేషన్ ఏర్పాటు చేయలేదని ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగు గూడెం ముదిరాజ్ సంఘం నాయకులు రామకృష్ణ యాదయ్య, వెంకటేష్, శేఖర్, భీమయ్య, కోడూరు రామస్వామి, శ్రీనివాసులు, చందు, చెన్నయ్య, అప్పయ్య పల్లి చెన్నయ్య, మాచన్పల్లి మొగులయ్య, దాసు చౌదర్పల్లి సంజీవులతో పాటు వివిధ గ్రామాల ముదిరాజ్ సంఘం నాయకులు పాల్గొన్నారు.




## సంక్షేమ పథకాలు లబ్ధిదారులకు పారదర్శకంగా అందాలి

### జిల్లా పరిషత్ ప్రాదేశిక సభ్యురాలు కాత్రావత్ లక్ష్మి

**వనపర్తి బ్యూరో మార్చి 16 (జనం సాక్షి)**

ప్రభుత్వం ద్వారా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు లబ్ధిదారులకు పారదర్శకంగా అందించే విధంగా చూడాలని జిల్లా పరిషత్ ప్రాదేశిక సభ్యురాలు కాత్రావత్ లక్ష్మి అన్నారు. శనివారం జిల్లా కార్యాలయం జడ్పి సిఈఓ చాంబర్‌లో 6వ స్థాయి సంఘ సమావేశం నిర్వహించగా పానగల్ జడ్పీటిసి కే.లక్ష్మి అధ్యక్షత వహించారు. 6వ స్థాయి సంఘ సమావేశంలో జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి, బిసి సంక్షేమ శాఖ, గిరిజన అభివృద్ధి, మైనారిటీ సంక్షేమ శాఖలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ ప్రభుత్వం పేదలకు ఇస్తున్న సంక్షేమ పథకాలు పారదర్శకంగా అర్హులైన వారందరికీ అందేవిధంగా చూడాలని సూచించారు. జడ్పిసిఈఓ యాదయ్య, కోఆప్షన్ సభ్యులు మునిరుద్దిన్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కోడేరు ఎంపీఓపై చెప్పుతో దాడి చేసిన ఎంపీపీ

**కోడేరు (జనం సాక్షి) మార్చి 16**



మండల కేంద్రంలో ఎంపిఓ శ్రవణ్ కుమార్‌ను ఎంపీపీ కొండ రాధా సుధాకర్ రెడ్డి తన ఛాంబర్‌లోకి పిలిపించుకొని ఎంపీటీసీ నిధులకు సంబంధించి గతంలో ఇచ్చిన ప్రొసీడింగ్స్ కాన్సల్ చేయాలని కోరగా ఎన్నికల కోడ్ ఉందని ఎవరికి పనులు చేయలేమని చెప్పడంతో ఎంపీపీ ఆగ్రహం వ్యక్తం చేస్తూ చెప్పుతో యంపిఓ శ్రవణ్ కుమార్‌పై చేయి చేసుకున్నారు. వెంటనే ఎంపీపీ చాంబర్‌లో నుంచి ఎంపిఓ వెళ్లి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఎంపీఓపై ఎంపిపి చేయి చేసుకోవడాన్ని కార్యాలయ సిబ్బంది, నియోజకవర్గంలోని వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు ఖండిస్తూ ఆగ్రహం వ్యక్తం చేస్తూ సంఘటనను ఖండించారు. ఎంపీపీపై శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని ఎస్ఐని కోరారు.

## విద్యార్థుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి

### స్వేరో సర్కిల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఇబ్రహీంబాద్ లక్ష్మణ్

**నారాయణపేట జిల్లా బ్యూరో మార్చి 16 (జనం సాక్షి):**



రాష్ట్ర ప్రభుత్వం ఈ మధ్యకాలంలో ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలతో సమావేశం ఏర్పాటు చేసి,వారికి సంబంధించిన సమస్యలపై చర్చించడం శుభపరిణామం. అలాగే పాఠశాలల్లో, కళాశాలల్లో, యూనివర్సిటీలలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై కూడా విద్యార్థి సంఘాలతో సమావేశం ఏర్పాటు చేసి, విద్యార్థులు సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని స్వేరో సర్కిల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఇబ్రహీంబాద్ లక్ష్మణ్ అన్నారు. పాఠశాలల్లో,కళాశాలల్లో సమస్యలు శివతాండవం చేస్తున్నాయి.మౌళిక వసతులు లేక,సరిపడు బోధన సిబ్బంది లేక అరకొర చదువులు సాగుతున్నాయి.వాటిపై ప్రభుత్వం దృష్టి సారించి, నాణ్యమైన విద్యను అందించాలని లక్ష్మణ్ ఒక ప్రకటనలో తెలిపారు. పాఠశాల స్థాయిలో కళాశాల స్థాయిలోయూనివర్సిటీ స్థాయిలోప్రాథమిక విద్య మొదలుకొని ఉన్నత విద్య వరకు రకరకాల సమస్యలు వెంటాడుతున్నాయి. వాటన్నింటినీ పరిష్కరించి విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు మార్గం చూపాల్సిన బాధ్యత ప్రభుత్వం పై ఉన్నది.కావునా విద్యార్థి సంఘాలతో, విద్యార్థులు మరియు తల్లిదండ్రులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి వారి సమస్యలు తెలుసుకొని ,వాటి పరిష్కారం కోసం ప్రభుత్వం అడుగులు వేయాలని లక్ష్మణ్ కోరారు.

# రాజీ మార్గమే రాజ మార్గం

## జిల్లా జడ్జి అబ్దుల్ రఫీ

**నారాయణపేట జిల్లా బ్యూరో (జనం సాక్షి):**

రాజీమార్గమే రాజ మార్గమని, రాజిమార్గంతో ఎలాంటి కేసులైనా పరిష్కరించుకోవచ్చుని ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జి కం చైర్మన్ డిఎల్ఎస్ఎ నారాయణపేట మహమ్మద్ అబ్దుల్ రఫీ అన్నారు. శనివారం కోర్టు ఆవరణలో జరిగిన లోక్ అదాలత్ కార్యక్రమంలో డిఎల్ఎస్ఎ కార్యదర్శి కం సీనియర్ సివిల్ జడ్జి జి. శ్రీనివాస్, జూనియర్ సివిల్ జడ్జి మహమ్మద్ ఉమర్, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి జకియా సుల్తానా, అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ సురేష్ కుమార్, పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఆకుల బాలప్ప, లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్స్, ఇతర న్యాయవాదులు కలిసి లోక్ అదాలత్‌కు వచ్చిన వివిధ రకాల కేసులను రాజీమార్గం ద్వారా పరిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ ప్రజలకు సేవ చేయడం మన కర్తవ్యం అన్నారు. ప్రజలు తమకు అండగా నిలిచి సహకరించాలని కోరారు. కాగా శనివారం నాటి లోక్ అదాలత్‌లో నారాయణపేట జిల్లా కోర్టు పరిధిలో 51820 కేసులను రాజీ మార్గం ద్వారా పరిష్కరించారు. జిల్లాలో 12 పోలీస్ స్టేషన్లతో పాటు రెండు ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ల కోస్గి, నారాయణపేట కోర్టుల పరిధిలో ఉన్న కేసులకు న్యాయవాదులు సహకరించి పరిష్కారానికి కృషి చేశారు. ఈ సందర్భంగా రాజీ అయిన వ్యక్తులకు జిల్లా ప్రధాన న్యాయమూర్తి మొక్కను అందజేసి అభినందించారు. కాగా మొత్తం కేసుల పరిష్కారానికి గాను రూ.86 లక్షల 14 వేల 137 ఆదాయం ప్రభుత్వానికి సమకూరిందని కోర్టు సిబ్బంది తెలిపారు. ఈ సందర్భంగా సీనియర్ సివిల్ జడ్జి జి. శ్రీనివాస్ మాట్లాడుతూ.. ఇరువురు అవగాహనతో కేసులను రాజీ చేసుకుని సంతోషంగా ఉండాలని సూచించారు. జూనియర్ సివిల్ జడ్జి మహమ్మద్ ఉమర్ మాట్లాడుతూ లోక్ అదాలత్ మంచి




అవకాశమని లోక్ అదాలత్ లో ఇద్దరూ గెలుస్తారని తెలిపారు. అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ సురేష్ కుమార్ మాట్లాడుతూ ప్రతి రెండు నెలలకు ఒకసారి జాతీయ లోక్ అదాలత్ జరుగుతుందన్నారు. చీఫ్ డిఫెన్స్ కౌన్సిల్ కే. లక్ష్మీపతి గౌడ్ మాట్లాడుతూ ఆర్థిక స్తోమత లేని వారి కేసులను ఉచితంగా వాదించడానికి న్యాయవాదులను నియమిస్తుందని, అలాగే లోక్ అదాలత్ కేసుల సమస్యల కోసం 15100 టోల్ ఫ్రీ నంబర్ ను ఉపయోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇతర న్యాయవాదులు కక్షిదారులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

# బిజెపిలో పనిచేసే వారికి గుర్తింపు లేదు

- పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపే ధ్యేయంగా పనిచేస్తాం
- ఢిల్లీలో రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక అధికార ప్రతినిధి, క్రీడల వ్యవహారాల ప్రభుత్వ సలహాదారు ఏపీ జితేందర్ రెడ్డి



**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)**

బిజెపిలో రాష్ట్ర నాయకత్వ లోపం వల్లే బిజెపి పార్టీ భ్రష్టు పట్టిందని, క్రమశిక్షణ గల పార్టీలో సిద్ధాంతాలు లేకుండా పోయాయని ఢిల్లీలో రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక అధికార ప్రతినిధి, క్రీడల వ్యవహారాల రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు ఏపీ జితేందర్ రెడ్డి అన్నారు. బిజెపి నుండి కాంగ్రెస్ పార్టీలో చేరిన జితేందర్ రెడ్డి మొదటిసారి శనివారం జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయానికి వచ్చారు. ఈ సందర్భంగా ఆయనకు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి, మహబూబ్ నగర్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి చెల్లా వంశీచంద్ రెడ్డి తదితరులు స్వాగతం పలికి ఘనంగా సన్మానించారు. అనంతరం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జితేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు సేవ చేసే వారికి బిజెపి పార్టీలో గుర్తింపు లేకుండా పోయిందని అన్నారు. మహబూబ్ నగర్ పార్లమెంటు సీటు ఆశించిన నాకు టికెట్ రాకపోవడంతో రాష్ట్ర నాయకులు ఒకరు కూడా నాతో మాట్లాడకపోవడం ఎంతో బాధ కలిగించిందన్నారు. గౌరవం లేని చోట తాను ఉండలేనని, అందుకే రాష్ట్ర ముఖ్యమంత్రి పాలమూరు ముద్దుబిడ్డ రేవంత్ రెడ్డి స్వయంగా మా ఇంటికి వచ్చి పార్టీలోకి రావాలని ఆహ్వానించడం ఎంతో ఎంతో ఆనందంగా ఉందన్నారు. అందుకే కాంగ్రెస్ పార్టీలో చేరానని ఆయన చెప్పారు. రాబోయే 10 ఏళ్లు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉంటుందని, 100 రోజుల్లో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేయడం జరుగుతుందని అన్నారు. ముఖ్యంగా జిల్లాలో పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులను పూర్తి చేస్తామని అన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి వంశీ చంద్ రెడ్డి గెలుపే ధ్యేయంగా పనిచేస్తానన్నారు. మహబూబ్ నగర్ లో కాంగ్రెస్ అభ్యర్థి గెలుపు ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. అనంతరం జితేందర్ రెడ్డి తనయుడు ఏపీ మిథున్ రెడ్డి మాట్లాడుతూ బిజెపి పార్టీలో గ్రూపు రాజకీయాలు మొదలయ్యాయని, పార్టీ కోసం పనిచేసే వారికి గుర్తింపు లేకుండా పోయిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అందుకే గత అసెంబ్లీ ఎన్నికల్లో మహబూబ్ నగర్ నుంచి పోటీ చేసేందుకు ఏ ఒక్కరు ముందుకు రాలేదని, అందుకే తాను పోటీ చేయాల్సి వచ్చిందన్నారు . బిజెపి పార్టీలో ప్రస్తుతం ఉన్న కార్యకర్తలకు గౌరవం లేకుండా పోయిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం జిల్లా పార్టీ అధ్యక్షులు, దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో పార్టీ కోసం కష్టపడి పని చేసే అందరికీ గుర్తింపు ఉంటుందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ బలమైన శక్తిగా ఎదిగిందని, అందుకే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మహబూబ్ నగర్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వంశీచంద్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు వినోద్ కుమార్, చంద్రకుమార్ గౌడ్, ఎన్ పి వెంకటేష్, సీజే బెనహర్, సాయిబాబా, లక్ష్మణ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



## మానవసేవయే మాధవసేవ

### ప్రతి ఒక్కరిలో సేవాభావం పెరగాలి

### ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)**

మానవసేవయే మాధవ సేవ అని అందుకే ప్రతి ఒక్కరిలో సేవాభావం పెరగాలని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శనివారం స్థానిక తెలంగాణ చౌరస్తా వద్ద కీ.శే.కొత్తూరు లక్ష్మి దేవి జ్ఞాపకార్థం వారి కుమారుడు కొత్తూరు శ్రీనివాస్ రెడ్డి ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజానికి అవసరమైనప్పుడు సేవ చేయాలనే ఆలోచన రావడం అభినందించాల్సిన విషయమన్నరు. ఎండాకాలం ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేయడం గొప్ప ఆలోచన అన్నారు. ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాన్ని ఏర్పాటుచేసిన కొత్తూరు శ్రీనివాస్ రెడ్డిని ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, కౌన్సిలర్ బాషా, అంజద్ తదితరులు పాల్గొన్నారు.

# పదో తరగతి పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి

- జిల్లా విద్యాశాఖాధికారి డాక్టర్ ఎం గోవిందరాజులు
- పరీక్షా కేంద్రాల్లోకి 5 నిమిషాల సమయం ఆలస్యం వరకు మాత్రమే అనుమతి

**నాగర్ కర్నూల్ జిల్లా బ్యూరో, మార్చి 16(జనం సాక్షి):**

పదో తరగతి పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని జిల్లా విద్యాశాఖాధికారి డాక్టర్ ఎం గోవిందరాజులు తెలిపారు. శనివారం నాగర్ కర్నూల్ పట్టణంలోని పలు పరీక్ష కేంద్రాల్లో చేసిన ఏర్పాట్లు ఆయన పరిశీలించారు. పదో తరగతి పరీక్షలకు విధించిన నిభంధనల గురించి వివరించారు.నాగర్ కర్నూల్ జిల్లాలో పదో తరగతి వార్షిక పరీక్షలను పకడ్బందీగా నిర్వహించేందుకు విద్యాశాఖ ఏర్పాట్లు పూర్తి చేశారు. ఈనెల 18వ తేదీ నుంచి ఏప్రిల్ 2వ తేదీ వరకు పరీక్షలు జరగనుండగా..జిల్లాలో 10,526 మంది విద్యార్థుల కోసం 59 కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఇందుకు జిల్లాలోని ప్రభుత్వ, గురుకుల, ప్రైవేట్ 303 పాఠశాలల్లోని 10,526 మంది విద్యార్థులు హాజరవుతారు. ఉదయం 9–30 నుంచి మధ్యాహ్నం 12–30 గంటల వరకు పరీక్షలు జరుగుతాయని అయితే, ఫిజిక్స్, బయాలజికల్ సైన్స్ పరీక్షలు మాత్రం ఉదయం 11గంటల వరకే ఉంటాయి. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖాధికారి గోవిందరాజులు ఎస్సెస్సీ పరీక్షల నిర్వహణకు చేస్తున్న ఏర్పాట్లను వెల్లడించారు.



### ఆ వివరాలు ఆయన మాటల్లోనే

### కంట్రోల్ రూమ్ ఏర్పాటు

విద్యార్థులకు ఎదురయ్యే సందేహాలను నివృత్తి చేసేందుకు కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశాం. 24గంటల పాటు సిబ్బంది అందుబాటులో ఉంటుండగా.. 7702775340 నంబర్‌కు ఫోన్ చేసి సమస్యలు తెలపొచ్చు. అయితే, సెంటర్లు ఏర్పాటు చేసిన కొన్ని పాఠశాలల పేర్లు ఒకే తరహాలో ఉన్నందున కేంద్రాలను ముందురోజే చూసుకుంటే ఇబ్బంది ఉండదు.

### నిఘా పటిష్టం

ప్రతీ పరీక్షా కేంద్రంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశాం..ప్రశ్నాపత్రాలను పటిష్టభద్రత వాహనాల్లో మాత్రమే తరలించేలా ఆదేశాలు జారీ చేశాం. కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేయడమే కాక సమీపంలోని జిరాక్స్ సెంటర్లను మూసివేయిస్తాం. వైద్యసిబ్బంది సైతం అందుబాటులో ఉంటారు.

### హాల్‌టికెట్లు ఇవ్వకుంటే చర్యలు

ఎస్సెస్సీ విద్యార్థులకు ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజులు, ఇతర కారణాలతో యాజమాన్యాలు హాల్‌టికెట్లు ఇవ్వకపోతే చర్యలు తీసుకుంటాం. విద్యార్థులు తమ హాల్‌టికెట్లను వెబ్ సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. ఇక ఎవరైనా మాల్ ప్రాక్టీస్‌కు పాల్పడితే చర్యలు ఉంటాయి. ఇన్విజిలేటర్లు, ఇతర సిబ్బంది దీన్ని ప్రోత్సహించినట్లు తేలితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం. పరీక్షా కేంద్రాల్లోకి సెల్ ఫోన్లు అనుమతి లేదు ఎవరైనా అతిక్రమిస్తే శాశ్వతంగా ఉద్యోగాలు పోతాయని ఆయన ఈ సందర్భంగా హెచ్చరించారు.

మహిళా స్వరాజ్యం

ఆదివారం 17 మార్చి 2024

తెలంగాణ

జనంసాక్షి www.janamsakshi.org







దళిత మహిళలకు సంబంధించి ఆధిపత్య వ్యవస్థలన్నీ ప్రతికూలంగా చుట్టుముట్టి ఉంటయి. ఇంత ప్రతికూల పరిస్థితుల్లో దళిత మహిళలు చదువుకోవడమే ఒక యుద్ధం. చదువుకొని రచయిత్రులుగా సాహిత్యాల్లోకి రావడం పెద్ద యుద్ధమే. వీరి రచనలు వెలుగు చూడడం చిన్న విషయం కాదు. వీరి రచనలు బూతుగా ఉన్నాయనీ, అర్థం కావడం లేదని, వీరి సాహిత్యాల్ని సాహిత్య చరిత్రలు పక్కనబెట్టి అవాచ్యమ్ చేసినయి.

సాహిత్య సమాజాల మీద 'విమర్శ'గా వచ్చిన ఒక జడివాన జల్లు- 'బహుళ' విమర్శ వ్యాసాల సంకలనం. సాహిత్య సిద్ధాంతాలు, ప్రమేయాలు, పరికరాలు రాళ్లవానగా సాహిత్యాన్ని కొంతవరకైనా పొక్కిలించిన పర్‌స్పెక్టివ్ 'బహుళ' కృషి అభినందనీయం. బహుళ సంపాదకత్వ ముందు మాటలో "ఇది సర్వ సమగ్రమని అనుకోవడం లేదు" అని వారి పరిమితులు చెప్పుకున్నంక కూడా సాహితీ మిత్రుడు బివిఎన్ స్వామి వివిధ 27-7-2020లో ప్రతిపాదించినట్లు 'సమగ్రము' అనలేము.

శనివారం సంచిక తరువాయి

# సాహిత్యంలో దళిత మహిళ స్థానమెక్కడ?



చేసుకుని లోబర్చుకోవడం. ఈ పితృస్వామ్యం కేవలం ఆడవాళ్లమీద మగవాళ్లు చేసే పెత్తనం కాదు.

తమ ఆడవారిని 'న స్త్రీ స్వాతంత్రమర్హతి' అని వంటిళ్లకు పరిమితం చేసి, అసూర్యంపశ్యలను చేసిన మగస్వామ్యం పితృస్వామ్యం. భర్తవుంటేనే బతుకు, లేకుంటే భర్తతో చావాలని 'సతి', భర్త చనిపో యినా, వేరుబడినా పునర్వివాహాలు నిషిద్ధం చేసిన క్రూరత్వాలు పితృ స్వామ్యం. ఈ క్రూరత్వాలు బహుజన కులాల్లో ఆడవాళ్ల మీద కనబడవు. ఊరూవాడా మహిళల కాళ్లకు చెప్పులు తొడిగే మగవాళ్లని, ఊరి మహిళల ముట్టుబట్టలు ఉతికే మగవాళ్లని, మహిళల కాలిగోళు తీసి కాలిమైల కడిగే మగవాళ్లని... బహుజన కులాల్లోనే చూస్తాం గానీ ఆధిపత్య హిందూ కులాల మగవాళ్లల్లో చూడం.

బహుజన మగసమాజం ఇంటి ఆడవాళ్లమీద అజమాయిషీ, జులుం చేస్తుంది, బైటికిబోతే దానిది బానిస బతుకు. ఈ అజమాయిషీలను, హింసలను కూడా బహుజన కులాల మహిళ నిరసించా ల్సిందే, రూపుమాపాల్సిందే. ఐతే- ఇంటి ఆడవాళ్లని, బైట వ్యవస్థల్నీ కూడా శాసించే, అణచివేసే మగస్వామ్యాలనూ ఇంట్ల పెత్తనం, బయట బాంచరికం చేసే మగ స్వామ్యాలనూ ఒకటే గాట కట్టి అధ్యయనం చేయడం వల్ల బహుజన కుల సమా జాలు నష్టపోతున్నాయి.

దళిత మహిళలకు సంబంధించి ఆధిపత్య వ్యవస్థలన్నీ ప్రతికూలంగా చుట్టుముట్టి ఉంటయి. ఇంత ప్రతికూల పరిస్థితుల్లో దళిత మహిళలు చదువుకోవడమే ఒక యుద్ధం. చదువుకొని రచయిత్రులుగా సాహిత్యాల్లోకి రావడం పెద్ద యుద్ధమే. వీరి రచనలు వెలుగు చూడడం చిన్న విషయం కాదు. వీరి రచనలు బూతుగా ఉన్నాయనీ, అర్థం కావడం లేదని, వీరి సాహిత్యాల్ని సాహిత్య చరిత్రలు పక్కనబెట్టి అవాచ్యమ్ చేసినయి.

డీ క్లాస్, డీ కాస్ట్, డీ జెండర్ కావడం సమ సమాజ నిర్మాణం కోసమే కాదు సాహిత్య విమర్శను ప్రజాస్వామ్యీకరించడం కోసం కూడా అవ సరమని చెప్పిన చేరా డీ సవర్ణ జెండర్ సాహిత్య విమర్శకాన్నే ఆగి పోయిండు. నాలుగు దశాబ్దాల కిందనే (1980) సవర్ణ రచయిత్రులు సాహిత్యాల మీద వివరణాత్మక విశ్లేషణలు చేసి తెలుగు సాహిత్య విమర్శలోకి జెండర్ రాజకీయ అవగాహనకు దోహదం చేశాడు. కానీ తన విమర్శను దళిత జెండర్ సాహిత్యాలకు దూరంబెట్టి అప్రజా స్వామికాల్నే కనబరిచిండు. బహుజన విమర్శకులు కూడా చేరా దారులనే అనుసరిస్తున్నారు గానీ దళిత మహిళా సాహిత్యాల పట్ల మౌనమే కనబరుస్తున్నారు. సమాజంలోని ఆఖరి అంచుల జెండర్ అస్తిత్వ సమూహాల సాహిత్యాల అధ్యయన పరికరాలను, పద్ధతులను, సిద్ధాంతాలను నిర్మించే, నిర్ధారించే కృషి ప్రజాస్వామిక సాహిత్య సమాజాల మీద మిగిలే ఉంది.

ఈ వాదం దళిత మహిళల జీవితాలకు సరిపోని వాదము. అయినా 'దళిత స్త్రీవాదులు' అని దళిత మహిళని చూపిస్తుంది. 'బహుళ' జెండర్ రాజకీయ విమర్శ వ్యాసంలో కూడా ఇదే జరిగింది. రేపు బీసీ స్త్రీవాదం, ఆదివాసీ స్త్రీవాదం కూడా ప్రకటించినా ఆశ్చర్యం లేదు.

కారంచేడు, చుండూరు ఉద్యమాల అనంతర కాలం నుంచి దళిత రచయిత్రులు ప్రధానంగా మాదిగ, మాల మహిళల రచనలు వెలుగు చూస్తున్నయి. విజయభారతి, చల్లపల్లి స్వరూప రాణి, జూపాక సుభద్ర, వినోదిని, మెర్సీమార్గరెట్, ఝాన్సీ కేవీ కుమారి, గోగుశ్యామల, జాజులగౌరి, మేరీమాదిగ, తాళ్లపెల్లి యాకమ్మ, సిస్టర్ అనసూయ, కన్నారం ఝాన్సీ మొదలగు దళిత రచయిత్రులు మగపెత్తనాలకన్నా తమ చుట్టూత చుట్టుముట్టిన కులహింసల్ని, వివక్షల్ని, సామాజిక అణచివేతల్ని తమ సాహిత్యాల్లో విస్తృతంగా వస్తువీకరించారు. తాము అనుభ వించే హింసల్లో అణచివేతల్లో పదిట్ల పదకొండోదిగ మగపెత్త నాల్ని, అణచివేతల్ని వెలువరిస్తే... మగపెత్తనమే ప్రధాన హింసగా దళిత మహిళలు ఎదుర్కుంటున్నారని ప్రచారం చేస్తున్నది స్త్రీవాద సాహిత్యము.

పాశ్చాత్య ఫెమినిజం పరిభాషను అనువదించుకున్న భారత స్త్రీవాదము- పురుషులు స్త్రీలను వ్యవస్థీకృతంగా లోబర్చుకోవడాన్ని 'పితృస్వామ్యం'గా నిర్వచించి ఈ అవ గాహనలనే ఆయుధంగా చరిత్రలను, సాహిత్యాల్ని, ఉద్యమాలని అధ్యయనం చేస్తుంది. కానీ ఈ నిర్వ చనాలు భారతదేశ కుల సమాజానికి సరిపోని పరికరాలు. ఇక్కడ ఏ కులపురుషులు ఏ కులస్త్రీలను వ్యవస్థీకృతంగా లోబర్చుకున్నారనే చర్చ ఉండది.

కుల సమాజంలో పితృస్వామ్యమంటే- ఆర్థిక, రాజ కీయ, సామాజిక వ్యవస్థల్ని నియంత్రించే అతికొద్ది జనాభాగా ఉన్న ఆధిపత్య హిందూ కుల మగ సమాజం మనువాద సూత్రాలతో, పురుష సూక్తాలతో తమ కులాల్లోని ఆడవాళ్లనేగాక, మొత్తం బహుజన కులాల ఆడ మగ సమాజాన్ని వ్యవస్థీకృతంగా బానిసలు

# న్యాయం కోసం!!

## వివాహ బంధంలో పెరుగుతున్న వైరుధ్యాలు

- మూన్నాళ్ల ముచ్చటగా మూడుముళ్ల బంధం
- అడ్జస్ట్మెంట్ అవ్వలేక కోర్టు మెట్లు ఎక్కుతున్న భార్యలు
- భర్తను దారిలో పెట్టుకునేందుకు పోలీస్ స్టేషన్ల ఆశ్రయిస్తున్న కొందరు భార్యామణులు
- భర్తను,అత్తమామను కేసుల్లో ఇరికిస్తున్న నయా కోడళ్ళు
- నూటికి 50 శాతం తప్పుడు కేసులే
- రోజు రోజుకీ పెరుగుతున్న గృహహింస కేసులు
- అమాయక కుటుంబాలు సైతం నలిగిపోతున్న వైనం



వివాహ జీవితంలో భర్త,భార్యల బంధం ఒక అందమైన అద్భుతం. భిన్న ప్రాంతాలలో,భిన్నమైన దినచర్యలతో పెరిగి యుక్త వయస్సులో పెళ్లి అనే రెండక్షరాలతో రెండు కుటుంబాలు, రెండు మనసుల మధ్య ఏడడుగుల సాక్షిగా జీవితాంతం తోడుంటానని కుదుర్చుకునే అందమైన ఒప్పందమే వివాహం.అంతటి విలువతో కూడిన వివాహ బంధం కొందరు సంస్కృతీ-సాంప్రదాయాలకు విలువివ్వని స్వార్థప రుల వల్ల నీరు కారిపోతుందనేది వాస్తవం.పాశ్చాత్య దేశాలతో దేశ అభివృద్ధిలో పోటీ పడుతున్నట్లుగానే వివాహ జీవితంలోనూ పొరుగు దేశాల విధానాలను అవలంబిస్తున్నారు.దే శంలో భార్య భర్తలు ఎక్కడో ఒక చోట, పురుషులతో పోల్చినప్పుడు స్త్రీలు ఎక్కువగా బాధితులవుతున్నారనేది ఎవరూ కాదనలేరు. పురుషులతో పోల్చిన ప్పుడు స్త్రీ అన్నివిధాలుగా శక్తి తక్కువ ఉన్నదనేది ఒప్పుకోవాల్సిన విషయమే.అందుకే భారతీయ శిక్షాస్మృతి బాధిత మహిళలకు ధైర్యంగా ఉంటూ న్యాయం జరిగేందుకు ఎన్నో సవరణలు, మరెన్నో చట్టాలు అమలుచేసింది.కానీ ప్రస్తుతం ఎక్కువ సందర్భాలలో చట్టాలు తప్పుదోవ పడుతున్నాయనేది బహిరంగరహస్యం.భర్త భార్యల వివాదాలలో తప్పుడు ఆరోపణలతో భార్య పోలీసులను ఆశ్రయించి నప్పుడు భర్తలు దీనికి ఎక్కువగా గురవుతారు.సెక్షన్ 498ఏ ఐపీసీ అనేది వాస్తవానికి భర్త,అతని కుటుంబం నుండి ఇబ్బందులను ఎదుర్కొనే మహిళలను రక్షించడానికి రూపొందించబడింది. అయితే దురదృష్టవశాత్తు ఈ చట్టం ద్వారా అమాయక పురుషులు,వారి కుటుంబాలు హింసించబడుతున్న ఘటనలు పెరుగుతున్నాయి.

భారతీయ చట్టం ప్రకారం,ఒక స్త్రీని క్రూరత్వానికి గురిచేసిన భర్త,భర్త యొక్క బంధువు నేరారోపణ రుజువైతే ఐపీసీ సెక్షన్ 498ఏ ప్రకారం వారికి మూడు సంవత్సరాల జైలు శిక్ష,జరిమానా కూడా విధించబ డుతుంది.సెక్షన్ 498ఏ భారతదేశంలోని ఒక మహిళ తన భర్తపై మానసిక,శారీరక వేధింపుల కోసం ఫిర్యాదు చేయడానికి ఉపయోగి స్తుంది. వైవాహిక క్రూరత్వానికి వ్యతిరేకంగా భార్య 498ఏ ఒక ఆయుధంగా కలిగి ఉంది.గత 7 దశాబ్దాల భారత చరిత్రలో అనేక మహిళా రక్షణ చట్టాలు భారతీయ మహిళల హక్కులను ఉద్ధరించడా నికి, రక్షించడానికి ఒక దృక్కోణం నుండి మాత్రమే రూపొందించి సవరించబడ్డాయి.

### 498ఏ తో బెదిరించడానికే మొగ్గు చూపిస్తున్న భార్యలు:

గత కొన్ని సంవత్సరాలుగా అనేక మంది ఇటువంటి చట్టాలకు వ్యతిరేకంగా తమ గళాన్ని పెంచుతున్నారు.కొన్ని సంవత్సరాలుగా సెక్షన్ 498ఏ ఐపీసీ దుర్వినియోగంతో తప్పుడు 498ఏ కేసులు చాలా పెరిగాయి.కొందరు భార్యలు వివాహం జరిగిన కొద్దిరోజులకే భర్త నడవడిక నచ్చకపోయినా, కుటుంబంలో చిన్న చిన్న సమస్యలు ఏర్పడినా, భర్త తనకు,తన కుటుంబానికి నచ్చిన విధంగా నడుచుకోకపోయినా భర్త నుండి వేరుపడి భర్త,అతని కుటుంబీకులను కేసుల్లో ఇరికిస్తూ అధిక మొత్తంలో డబ్బులు పొందేందుకు యత్నిస్తూ తెలిసీ తెలియక జీవితాలను నాశనం చేసుకుంటున్న వారు రోజు రోజుకీ పెరుగుతున్నారు.

### అత్తమామలను సైతం కేసుల్లోకి లాగుతున్న కోడళ్ళు:

భార్య,భర్తల గొడవల్లో ఎక్కడో దూరంగా ఉంటున్న భర్త తల్లిదండ్రులు కూడా నలిగిపోతున్నారు. ఉద్యోగ రీత్యా లేదా ఇతర కారణాల రీత్యానో తల్లిదండ్రులకు దూరంగా కాపురముంటున్నప్పటికీ భర్త పై పగసాదించేందుకు అత్తమామలను కూడా ఇబ్బందులకు గురిచేస్తున్నారు ఈతరం కోడళ్ళు. సాధారణంగా కొడుకు పెళ్లి వయసుకు వచినప్పుడు తల్లిదండ్రుల వయసు 55 సంవత్సరాలపైనే ఉంటుంది. వృద్ధాప్య వయసులో మనుమళ్ళు, మానవరాళ్ళతో సరదాగా గడపాల్సిన వాళ్ళు పోలీస్ స్టేషన్ లు,కోర్టుల చుట్టూ తిరుగుతూ నరకం చూస్తున్నారు.

### చెప్పుడు మాటలతో తప్పుడు నిర్ణయాలు!?

నిజానికి గృహహింస తో నష్టపోయే అమాయకపు భార్యలకు న్యాయం జరిగింది చాలా తక్కువ.ఎందరో గృహిణిలు పైషాచిక భర్తల హింసతో ప్రాణాలు పోగొట్టుకున్న నేపథ్యంలో ఆడపిల్లలకు అండగా నిలబడేందుకు కంచుకోటల వెలిసిందే గృహ హింస నిరోధక చట్టం 498ఏ. మానసికంగానో శారీరకంగానో హింసలకు గురై బలై పోయిన స్త్రీలకు న్యాయం జరగకపోయినా వేరే స్త్రీ గృహహింస భారీన పడకుండా సుప్రీం తీసుకొచ్చిన ఆయుధం కొందరి స్వార్థపూరిత మహిళ చేతుల్లో పావులా మారింది.ఇలాంటి కొందరు భార్యల తల్లి పాత్రనే అధికం. అత్తారింట్లో

రేపటి సంచికలో

# బీటెక్ చేస్తేనే ఉద్యోగం రాదు.. అది అర్హత మాత్రమే





- గురు నానక్ విద్య సంస్థలో "హెచ్ ఆర్ - కాంక్లేవ్ 2024 సదస్సు
- పాల్గొన్న 20 బహుళ జాతి కంపెనీలు

**ఇబ్రహీంపట్నం, మార్చి 16 (జనంసాక్షి) :** రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం సమీపంలోని గురు నానక్ విద్యా సంస్థలో జాతీయస్థాయిలో మొదటిసారిగా 20 బహుళజాతీయ కంపెనీలకు సంబంధించిన వివిధ రాష్ట్రాలనుండి వచ్చిన మానవ వనరుల (హ్యూమన్ రిసోర్స్) ప్రతినిధుల సమక్షంలో గురునానక్ విద్య సంస్థల యాజమాన్యం విద్యార్థుల భవిష్యత్తు ఉద్యోగకల్పనలో భాగంగా ప్రతిష్టాత్మకంగా "హెచ్ ఆర్ కాంక్లేవ్ 2024 " అనే పేరుతో దాదాపుగా 2500 మంది విద్యార్థుల హాజరుతో జాతీయ స్థాయి సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమంకు 20 బహుళ జాతి కంపెనీ ప్రతినిధులు హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి వారు మాట్లాడుతూ.. కేవలం బీ టెక్ చేసినంత మాత్రాన ఉద్యోగ కల్పన సాధ్యం కాదని, అది ఒక అర్హత అనే చెపుతూ బహుళజాతి కంపెనీలలో ఉద్యోగాలు పొందాలంటే అర్హతతో పాటుగా తమ సాఫ్ట్ వేర్ కి సంబందించిన అంశాలు, పరివర్తన, నడవడిక, మాట్లాడే విధానం, వేసుకోవలసిన డ్రెస్సు, సాఫ్ట్ స్కిల్స్, బహు బాషా పరిజ్ఞానం, ఎదుటివారిని నొప్పించకుండా మాట్లాడగలిగే నైపుణ్యం, అసలు మనం ఏ కంపెనీ ఇంటర్వ్యూకి హాజరు అవుతున్నాము, ఆ కంపెనీ పూర్వాపరాలు ఏంటి, ఆ కంపెనీకి ఉన్న ఉద్దేశాలు, గోల్స్ ఏమిటి, కంపెనీకి మనమెంతవరకు మన సహకారాన్ని మన నైపుణ్యాన్ని కలిపి ఆ కంపెనీ ఉన్నతికి ఎంతవరకు సహాయపడగలం అనే అంశాలను దృష్టిలో పెట్టుకుని పట్టుదలతో గురి తప్పకుండ సాధిస్తామనే సంకల్పంతో హాజరై తమ తమ గమ్యాలను చేరుకోవాలని వారు సూచించారు. విద్యార్థులు తమ అనుమానాలను నివృత్తి చేసుకునేందుకు కంపెనీ ప్రతినిధులతో నేరుగా మాట్లాడి వారి సలహాలను తీసుకున్నారు.

విద్యాసంస్థల వైస్ చైర్మన్ గగన్ దీప్ సింగ్ కోహ్లీ, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ హెచ్ ఎస్ సైని సదస్సును ఉద్దేశించి మాట్లాడుతూ ఇంత పెద్ద బహుళ జాతి కంపెనీల ప్రతినిధులు ఏకకాలంలో తమ విద్యా సంస్థలకు రావడం వారి కంపెనీల విశిష్టతను, నియామక విధి విధానాలను, ప్యాకేజీలను, తద్వారా విద్యార్థులు తమ కంపెనీలలో చేరడానికి కావలసిన నైపుణ్యాలు విధానాలను విద్యార్థులకు తెలియచేసి ఆదిశగా వారిని ప్రోత్సహించినందుకు వారికి ధన్యవాదాలు తెలిపి సత్కరించారు. కార్యక్రమంలో డైరెక్టర్ డాక్టర్ కే వెంకట రావు , ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ శ్రీనాథ రెడ్డి, అసోసియేట్ డైరెక్టర్ డాక్టర్ రిషిసాయల్, జాయింట్ డైరెక్టర్ డాక్టర్ పార్థసారథి, డాక్టర్ రంగనాయకులు ఇతర విభాగ అధిపతులు పాల్గొన్నారు. ముఖ్య కార్యనిర్వహణ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించి జయప్రదం చేసిన కళాశాల డైరెక్టర్ కార్పొరేట్ రిలేషన్స్ వినయ్ చోప్రా, సిబ్బందిని యాజమాన్యం, కంపెనీ ప్రతినిధులు ప్రత్యేకంగా అభినందనలను తెలియచేసారు.

# కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే మహిళలకు పెద్దపీట

## హఫీజ్ పేట్ డివిజన్ కార్పొరేటర్ పూజిత జగదీశ్వర్ గౌడ్



**శేరిలింగంపల్లి, మార్చి 16 (జనంసాక్షి) :** రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో మహిళలకు సముచిత గౌరవం, అన్ని రంగాలలో పెద్దపీట వేయడం జరుగుతుందని సీనియర్ కాంగ్రెస్ నాయకురాలు, హఫీజ్పేట్ డివిజన్ కార్పొరేటర్ పూజిత జగదీశ్వర్ గౌడ్ అన్నారు. ఈ వేరకు శేరిలింగంపల్లి నియోజక వర్గం పరిధిలోని భారతీనగర్ డివిజన్ పరిధి ఓల్డ్ ఎమ్ఐజి లో కాంగ్రెస్ శ్రేణులు ఏర్పాటు చేసిన మహిళా దినోత్సవ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పూజతా జగదీశ్వర్ గౌడ్ మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర మహిళలకు అన్ని రంగాలలో సముచిత గౌరవాన్ని అందిస్తుందని, ప్రభుత్వ ప్రవేశపెట్టిన పథకాలలో సింహభాగం మహిళల ఆర్థిక సాధికారతకు దోహదపడేలా తీర్చిదిద్దడం హర్షించదగ్గ విషయం అన్నారు. మహాలక్ష్మి పథకం ద్వారా ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణం, 500 కి గ్యాస్ సిలిండర్ ను అందజేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం గృహలక్ష్మి పథకంద్వారా సొంతింటి కలను నెరవేర్చడానికి 60 గజాల స్థలం, 5 లక్షల రూపాయల నగదు ను అందించి ప్రోత్సహించడం గర్వకారణమన్నారు. మహిళలు కుటుంబ బాధ్యతలను మోస్తూ బాంధవ్యాలకు, వంటింటికే పరిమితం కాకుండా అన్ని రంగాలలో రాణిస్తూ ఆర్థిక స్వావలంబన, రాజకీయ చైతన్యం, దేశ, రాష్ట్ర ప్రగతిలో ప్రధాన భాగస్వామి కావాలని పూజిత జగదీశ్వర్ గౌడ్ పిలుపునిచ్చారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను 100 రోజులలోపే అమలు చేసిన ఘనత రాష్ట్ర సర్కారుకు దక్కుతుందని... వడ్డీ లేని రుణాన్ని పొదుపు సంఘాల ద్వారా అందించడం వల్ల మహిళలలో కోటీశ్వరులను చేయాలనుకోవడం ఒక్క ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సర్కార్ కే దక్కుతుందని హూ ఇస్ ద జగదీశ్వర్ గౌడ్ పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ నాయకురాళ్లు, మహిళలు పాల్గొన్నారు.

# సిరి స్వచ్ఛంద సంస్థకు అవార్డులు

## అవార్డు అందుకున్న మున్సిపల్ చైర్మన్ సుస్మారెడ్డి.

**శంషాబాద్, మార్చి 16 (జనంసాక్షి) :** రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను నిర్వహించారు. అనంతరం సిరి స్వచ్ఛంద సంస్థ సేవలను గుర్తించి మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అవార్డులను ప్రధానం చేశారు. సిరి స్వచ్ఛంద సంస్థ తరఫున మున్సిపల్ చైర్ పర్సన్ సుష్మా రెడ్డి వేడుకలో పాల్గొని అవార్డును అందుకున్నారు. సిరి స్వచ్ఛంద సంస్థ సేవలను గుర్తించి అవార్డు రావడం చాలా సంతోషం అన్నారు, మరిన్ని సేవలు చేయడానికి ఈ అవార్డు కొత్త ఉత్తేజాన్ని నింపుతుందన్నారు.



# అపోలోలో డాక్టర్ మో సోభి 'ప్రత్యేక మాస్టర్‌క్లాస్'



**హైదరాబాద్, మార్చి 16 (జనంసాక్షి) :** యునైటెడ్ కింగ్‌డమ్‌లో తమ కెరీర్‌లో ముందుకు సాగాలని అనుకునే వైద్య నిపుణులు, విద్యార్థుల కోసం అపోలో మెడికల్ కాలేజీలో అపోలో ఎడ్యుకేషన్ యూకే ఆధ్వర్యంలో శనివారం ప్రపంచ ప్రఖ్యాత ఉక్మాలా/ప్లాబ్ సీఈవో, ఫౌండర్ డాక్టర్ మో సోభి 'ప్రత్యేక మాస్టర్‌క్లాస్' తీసుకున్నారు. భారతదేశం, యూకే మధ్య వైద్య విద్య శిక్షణా అవకాశాలను మెరుగుపరచడానికి అపోలో ఎడ్యుకేషన్ యూకే అడుగులో ఇది ఒక భాగం. ఈ సందర్భంగా డాక్టర్ మో సోభి మాట్లాడుతూ ఇంగ్లాండ్‌లో ప్రాక్టీస్ చేయడానికి కావాల్సిన లైసెన్స్ పొందడానికి మూడు దశలు ఉన్నాయన్నారు. అవి ఒకటి ఇంగ్లీష్ పరీక్ష అన్నారు. ఇంగ్లీష్ పరీక్షలో ఉత్తీర్ణత సాధించిన రెండేళ్లలోపు ఉక్మాలా స్టెప్ 1, స్టెప్ 2 ఈ రెండు పరీక్షలను పూర్తి చేయాల్సి ఉందన్నారు. దీని కోసం మీరు మెడికల్ డిగ్రీ, ఇంటర్న్‌షిప్ పూర్తి చేసి ఉండాలన్నారు.



# చేవెళ్ల ఎంపీ రంజిత్ రెడ్డిని కలిసిన కౌన్సిలర్లు

**రాజేంద్రనగర్, మార్చి 16 (జనం సాక్షి)** శనివారం చేవెళ్ల ఎంపీ రంజిత్ రెడ్డి ని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసిన నార్సింగి మున్సిపా లిటీ కౌన్సిలర్లు శివారెడ్డి, పత్తి ప్రవీణ్, నాయకులు గోపాల సునీత గణేష్, ప్రేమ్ రఘు సంతోష్ మోహన్ సింగ్ పాల్గొన్నారు.

## విశ్వబ్రాహ్మణులకు ప్రత్యేక

# కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

## రాష్ట్ర స్వర్ణకార సంఘం నాయకులు వజ్రోజు రవీంద్ర ఆచారి

**మహేశ్వరం, మార్చి 16 (జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని కులాల వారికి కార్పొరేషన్ ఏర్పాటు చేసిన విధంగానే విశ్వబ్రాహ్మణ (విశ్వకర్మ) లకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని తెలంగాణ రాష్ట్ర స్వర్ణకార సంఘం సీనియర్ నాయకులు వజ్రోజు రవీంద్ర చారి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా రవీంద్రాచారి మాట్లాడుతూ అనాదిగా గ్రామీణ ప్రాంతాలలో కులవృత్తులను నమ్ముకుని జీవనం కొనసాగిస్తున్న విశ్వబ్రాహ్మణ (విశ్వకర్మలు) పనులు లేక అర్ధాకలితో అలమటిస్తున్నారని అన్నారు. తెలంగాణ రావడానికి కీలక పాత్ర పోషించిన విశ్వబ్రాహ్మణులు గత ప్రభుత్వం విశ్వబ్రాహ్మణ (విశ్వకర్మ) లకు న్యాయం చేయలేదని విశ్వబ్రాహ్మణ కులం కలసికట్టుగా అందరం గ్రామీణ ప్రాంతాలలో కాంగ్రెస్ పార్టీకి అండగా నిలబడి గెలిపించుకున్నామని కానీ ప్రభుత్వం ఏర్పాటుచేసిన 16 కార్పొరేషన్లలో మా విశ్వబ్రాహ్మణ కులానికి అన్యాయం జరిగిందని అన్నారు .మాసంఘంలో పలు సంఘాలకు రాష్ట్ర నాయకులని చెప్పుకొని తిరుగుతూ కేవలము ఫోటో ఫోజులకే పరిమితం అవుతున్నారని ఆయన విమర్శించారు. మన కార్పొరేషన్ ఏర్పాటుకు పోరాడే నాయకులు లేరా అని ప్రశ్నించారు. స్వాతంత్రం వచ్చినప్పటి నుండి గత 70 సంవత్సరాలుగా మా కులానికి ఎలాంటి రాజకీయ లబ్ధి పొందలేదని మేం కాంగ్రెస్ పార్టీకి అండగా నిలబడ్డాం..గత ప్రభుత్వాలయంలో నిర్మించి నిరుపయో గంగా ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను అర్హులైన నిరుపేద విశ్వబ్రాహ్మణులకు కేటాయించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కోరుచున్నామని తెలంగాణ రాష్ట్ర స్వర్ణకార సంఘం సీనియర్ నాయకులు వజ్రోజు రవీంద్ర చారి విజ్ఞప్తి చేశారు.

# కార్మికులను విస్మరిస్తే కాంగ్రెస్‌కు నష్టం

### పోరాటాలు, త్యాగాలతోనే హక్కుల సాధన

### శాసన సభ్యులు, కూనంనేని సాంబశివరావు

ఖమ్మం ఆర్బి,మార్చి16(జనంసాక్షి)
పోరాటాలు, త్యాగాలతోనే కార్మికులకు హక్కులు సాధించబడ్డాయని అదే కోవలో హక్కులు, సంక్షేమ పథకాల కోసం పోరాడక "తప్పదని కొత్తగూడెం శాసన సభ్యులు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు తెలిపారు. 100 ఏళ్ల చరిత్ర ఏఐటియుసి సొంతమని కార్మిక పక్షాన కడ వరకు నిలిచిన ఘన చరిత్ర తమ సంఘానిదని ఆయన తెలిపారు. ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ మూడవ రాష్ట్ర మహాసభలు స్థానిక బివి రామారావు ప్రాంగణం (టిఎన్జవోస్ ఫంక్షన్ హాల్)లో ఘనంగా ప్రారంభమయ్యాయి. మహాసభల ప్రారంభ సూచికగా ఎంప్లాయిస్ యూనియన్ పతాకాన్ని సీనియర్ నాయకులు పద్మాకర్ ఆవిష్కరించగా అమరుల స్తూపాన్ని తిమ్మినేని రామారావు ఆవిష్కరించారు. అనంతరం ఎస్. బాబు అధ్యక్షతన ప్రారంభమైన మహాసభలో సాంబశివరావు మాట్లాడుతూ 1956లో ఆర్టీసీలో ఉద్భవించిన మొట్టమొదటి సంఘం ఎంప్లాయిస్ యూనియన్ ఆర్టీసీ కార్మికులకు అనేక హక్కులను -సాధించిపెట్టిందన్నారు. సంఘాన్ని చీల్చేందుకు అనేక మార్లు ప్రయత్నం జరిగినా ద్రోహులకు బుద్ధి చెబుతూ కార్మికులు ఏఐటియుసి అనుబంధ ఎంప్లాయిస్ -యూనియన్ పక్కనే నిలిచారని ఆయన గుర్తు చేశారు. గుర్తింపు సంఘంగా అనేక మార్లు ఎంప్లాయిస్ యూనియన్ గెలుపొందిందని సింగరేణి సహా పలు సంస్థల్లో ఏఐటియుసి అనుబంధ సంఘాలు గుర్తింపు సంఘంగా తమ సత్తాను చాటుతున్నాయని ఆయన తెలిపారు. కానీ కొంత మంది నాయకులు పదవుల కోసం కార్మికుల త్యాగాలను ఫణంగా పెట్టి విచ్ఛిన్నకర శక్తులతో చేతులు కలుపుతున్నారని అంతిమంగా ఎర్ర జెండానే కార్మికులకు అండగా నిలుస్తుందన్నారు. "నిబద్ధత లేని కార్మిక సంఘాలతో ఎప్పుడైనా ప్రమాదమేనన్నారు. సింగరేణిని ఉదాహరణగా తీసుకుంటే కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు ఐఎన్టియుసి, -బిఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు టిబిజికెఎస్ సంఘంగా ఉంటున్నారని ప్రతిసారి వారిని ఏఐటియుసినే ఢీ కొంటుందన్నారు. ఆర్టీసీలో సైతం ఎంప్లాయిస్ "యూనియన్ను విచ్ఛిన్నం చేసి పబ్బం గడుపుకోవాలని కొందరు ప్రయత్నించారని వారు శాశ్వతంగా చరిత్ర హీనులుగా మిగిలిపోక తప్పదన్నారు. బిఆర్ఎస్, -బిజెపి రెండు కార్మిక వ్యతిరేక పార్టీలేనని కాంగ్రెస్ కూడా తన వైఖరిని మార్చుకుంటే మంచిదన్నారు. బిజెపి కార్మికులను బానిసల్లా చూస్తుందని బిజెపి పాలనలో -ఆర్థిక అంతరాలు పెరిగిపోతున్నాయన్నారు. కాంగ్రెస్ పార్టీ కార్మికుల పక్షాన ఆలోచన చేయాలని మూడు నెలల్లో 22 కోట్ల మంది మహిళలను గమ్యాలకు చేర్చిన ఆర్టీసీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలన్నారు. ఫిట్మెంట్ పెంచాలని, పెండింగ్లో ఉన్న డిఏలను వెంటనే విడుదల చేయాలని కూనంనేని డిమాండ్ చేశారు. ఆర్టీసీ కార్మికులుగా ఇదే చివరి మహాసభ కావచ్చునని భవిష్యత్తులో ప్రభుత్వ ఉద్యోగులుగా ఉండే అవకాశం ఉందని ఎక్కడ ఉన్నా వామపక్ష భావాజాలాన్ని నిలుపుకుని ముందుకు సాగాలన్నారు. మనకెందుకులే అన్న ధోరణిని వదిలేసి అందరం ఐక్యంగా పోరాడితేనే సమస్యలు పరిష్కారం "అవుతాయన్నారు. త్వరలోనే ఆర్టీసీ కార్మికుల సమస్యలపై ముఖ్యమంత్రిని కలుద్దామని కూనంనేని భరోసా ఇచ్చారు. కాంగ్రెస్ కూడా కార్మిక సంఘాలతో "జరిగిన సమావేశాలకు ఎంప్లాయిస్ యూనియన్ను ఆహ్వానించక పోవడం శోచనీయమన్నారు. బిజెపి రాముడి పేరుతోనో లేదా విపక్షాలను




భయభ్రాంతులకు గురి చేయడం ద్వారా గెలుపొందాలని చూస్తుందని దీనిపై కార్మికులు ఆలోచన చేయాల్సి ఉందన్నారు. బిఆర్ఎస్ సెంటిమెంట్తో అధికారంలోకి వచ్చిందని -అధికారం కోల్పోయిన తర్వాత ఆ పార్టీ అడ్రస్ గల్లంతవుతుందని కూనంనేని తెలిపారు. కవిత అరెస్టు రాజకీయ ఎత్తుగడగా ఆయన అభివర్ణించారు. -తెలంగాణలో లబ్ది పొందేందుకు బిజెపి, బిఆర్ఎస్ ఒకటి కాదని చెప్పేందుకు కవితను అరెస్టు చేశారు తప్ప దీనిపై చిత్తశుద్ధి లేదన్నారు. ఈ సభలో సిపిఐ జాతీయ -సమితి సభ్యులు భాగం హేమంతరావు, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు విఎస్ బోస్, సిపిఐ ఖమ్మం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శులు పోటు ప్రసాద్, ఎస్ కె -సాబీర్పాషా, ఎంప్లాయిస్ యూనియన్ సీనియర్ నాయకులు పద్మాకర్, గౌరవాధ్యక్షులు వెంకట్ గౌడ్, ఏఐటియుసి వర్కింగ్ ప్రెసిడెంట్ నర్సింహాన్, ఏఐటియుసి జిల్లా కార్యదర్శి రామాంజనేయులు, ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు దామోదర్, నర్సయ్య, కె. భాస్కర్రావు, తిమ్మినేని రామారావు, పాటిఅప్పారావు, పిల్లి రమేష్ పాల్గొన్నారు. రాష్ట్రంలోని అన్ని డిపోలకు ప్రాతినిధ్యం వహిస్తూ 250 మంది ప్రతినిధులు ఈ మహాసభలకు హాజరయ్యారు.

## మరోమారు పాపాలు చేసేందుకు సిద్ధమైన బిజెపి

### కాంగ్రెస్ ఒంటెద్దు పోకడ దేశానికి నష్టం

### 100 రోజుల కాంగ్రెస్ పాలన సంతృప్తికరం

### మీడియా సమావేశంలో కూనంనేని



**ఖమ్మం ఆర్బి, మార్చి 16 (జనంసాక్షి) :**
పార్లమెంటుకు మే 13న జరగనున్న ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రం నుంచి సిపిఐ పోటీలో ఉంటుందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసన సభ్యులు కూనంనేని సాంబశివరావు తెలిపారు. ఐదు నియోజక వర్గాల్లో ఏదో ఒక దాని నుంచి పోటీకి అవకాశం కల్పించాలని మిత్రపక్షమైన కాంగ్రెస్ దృష్టికి తీసుకు వచ్చామని ఆయన తెలిపారు. శనివారం ఖమ్మంలో జరిగిన మీడియా సమావేశంలో కూనంనేని మాట్లాడుతూ మిత్రపక్షాలను కలుపుకుని పోయి బిజెపిని ఓడించాల్సిన ప్రధాన బాధ్యత కాంగ్రెస్ పార్టీపై ఉందన్నారు. లౌకికవాద పార్టీయైన కాంగ్రెస్ ఒంటెద్దు పోకడ పోతే దేశానికి ప్రమాదమని మరోసారి మతోన్మాద శక్తులు అధికారంలోకి వచ్చే ప్రమాదం ఉందని కూనంనేని తెలిపారు. పెద్దపల్లి, వరంగల్, నల్గొండ, భువనగిరి, ఖమ్మం నియోజక వర్గాల్లో ఒక స్థానం నుంచి సిపిఐకి పోటీ చేసే అవకాశం కల్పించాలని ఇప్పటికే కాంగ్రెస్ దృష్టికి తీసుకుపోయామని ఈనెల 21, 22 తేదీలలో జరిగే రాష్ట్ర సమావేశాల్లో పోటీపై తుది నిర్ణయం తీసుకుంటామన్నారు. దేశంలో ప్రమాదకరమైన -పరిస్థితులు నెలకొన్నాయని బిజెపి మరోమారు పాపాలు చేసేందుకు సిద్ధమైందని కూనంనేని తెలిపారు. ఎన్నికల -ముందు రామ మందిరం, తలంబ్రాలు అంటూ ప్రజలను వంచించే ప్రయత్నం చేసిందని ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ప్రజల మధ్య మతం పేరిట విభజన తీసుకు వచ్చి ప్రజల మధ్య చిచ్చుపెట్టే ప్రయత్నం చేస్తుందన్నారు. ఉద్యోగాల కల్పన జరగకపోయినా, పేదరికం పెరిగిపోయిన పట్టించుకోని బిజెపి రాముని పేరుతో ఓట్లు పొందాలని చూస్తుందన్నారు. ఎలక్ట్రోరల్ బాండ్స్ పేరుతో బిజెపి కోట్లాది రూపాయల అవినీతికి పాల్పడిందని కూనంనేని ఆరోపించారు. క్విట్ ప్రోకో పద్దతిలో బిజెపికి పారిశ్రామిక వేత్తల నుండి కార్పోరేట్ సంస్థల నుండి కోట్ల రూపాయల నిధులు సమకూరాయన్నారు. అదిరించో, బెదిరించో ప్రాంతీయ పార్టీలను తమ వైపుకు తిప్పుకునే ప్రయత్నంలో సిబిఐ, ఈడి లాంటి సంస్థలను బిజెపి ప్రయోగిస్తుందన్నారు. కవిత అరెస్టు గురించి కూనంనేని మాట్లాడుతూ అరెస్టు చేసిన పద్దతిని ఖండిస్తున్నామన్నారు. తెలంగాణలో బిజెపి, బిఆర్ఎస్ ఒకటి కాదని చెప్పేందుకే కవితను అరెస్టు చేశారని తద్వారా రాజకీయ లబ్ది పొందాలని చూస్తున్నారని ఆరోపించారు. సంవత్సర కాలంగా దొరకని ఆధారాలునిన్ననే దొరికాయా అని ఆయన ప్రశ్నించారు. సిసోడియా సంవత్సరం నుంచి జైలులో ఉంటున్న సంగతి సిబిఐ,ఈడికి తెలియదా అన్నారు. ప్రస్తుతానికి తెలంగాణలో పొత్తు ధర్మాన్ని పాటిస్తామన్నారు. తెలంగాణ రాష్ట్రంలోను మతోన్మాద బిజెపికి అవకాశం ఇవ్వరాదని తెలంగాణ ప్రజలకు కమ్యూనిస్టు పార్టీ పక్షాన పిలుపునిస్తున్నామన్నారు. బిఆర్ఎస్ లేని శూన్యతలో బిజెపికి అవకాశం ఇవ్వవద్దన్నారు. తమిళనాడులో కమ్యూనిస్టులతో డిఎంకె కలుపుకుపోతుందని కొంత మేర త్యాగాలకు సిద్ధమైందని తెలంగాణ కాంగ్రెస్ కూడా ఆవిధమైన ఆలోచన చేసి పొత్తుకు సానుకూల వాతావరణాన్ని తీసుకు రావాల్సిన బాధ్యత ఆ పార్టీ నాయకత్వంపై ఉందన్నారు. 100 రోజుల పాలనపై మీడియా అడిగిన ప్రశ్నకు స్పందిస్తూ 100 రోజుల పాలన సంతృప్తికరంగా ఉందన్నారు. ముఖ్యంగా ప్రజలు స్వేచ్ఛను అనుభవిస్తున్నారన్నారు. ఆర్థిక కుంభకోణాలను వెలుగులోకి తీసుకు రావడం, విద్యుత్, ఇరిగేషన్ లోసుగులు బయటకు రావడం అన్నింటికి మించి హామీల అమలు సంతృప్తికరంగా ఉందన్నారు. మీడియా సమావేశంలో సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు, ఉభయ జిల్లాల కార్యదర్శులు పోటు ప్రసాద్, -ఎస్ కె సాబీర్ పాషా తదితరులు పాల్గొన్నారు.

## చెప్పిన ప్రతి మాట..
## ఇచ్చిన ప్రతి హామీ నిలబెట్టుకుంటాం

### మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



**నేలకొండపల్లి ,మార్చి16 (జనంసాక్షి) :**
చెప్పిన ప్రతి మాట.... ఇచ్చిన ప్రతి హామీ కాంగ్రెస్ పార్టీ నిలబెట్టుకుంటుందని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. నేలకొండపల్లి మండలం చెన్నారంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన, కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. చెరువుమదారం గ్రామంలో సీసీ రోడ్లకు శంకుస్థాపన , కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. పైనంపల్లిలో ఓ వివాహ వేడుకకు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయా ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో మంత్రి పొంగులేటి మాట్లాడారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు. అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోపే ఐదు గ్యారెంటీ లను అమలు చేశామన్నారు. ఎన్నికల కోడ్ ముగిశాక మరో హామీని కూడా నెరవేరుస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమాల్లోఎంపీపీ వజ్జ రమ్య, శాఖమూరి రమేష్, నెల్లూరి భద్రయ్య, కుక్కల హనుమంతరావు, మామిడి వెంకన్న, వెన్నపూసల సీతారాములు, కొడాలి గోవింద రావు, అరేకట్ల గురవయ్య, ఈపూరి శ్రీనివాస రెడ్డి, రాము, బట్ట పోతుల కిరణ్, పుల్లయ్య, సైదులు, వెంకటేశ్వరరావు, అంజని, నాగరాజు, రమేష్, కట్టేకొల సుధాకర్, మైసా శంకర్, బొడ్డు బొందయ్య, మదార్, శ్రీను, రామారావు, సుభాని తదితరులు ఉన్నారు.

## పాలేరు నియోజకవర్గ సమగ్రాభివృద్ధికి చర్యలు

### మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి



**కూసుమంచి,మార్చి16(జనంసాక్షి):**
పాలేరు నియోజకవర్గ సమగ్రాభివృద్ధికి చర్యలు చేపట ్టనున్నట్లు రాష్ట్ర రెవిన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖామాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. శనివారం మంత్రి పాలేరు నియోజకవర్గంలో పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంఖుస్థాపలు చేశారు. కూసుమంచి మండల కేంద్రంలో రూ. 28.80 లక్షలతో చేపట్టే (6) అంతర్గత సిసి రోడ్ల నిర్మాణ పనులకు, జీళ్ళచెరువు గ్రామంలో రూ. 57.80 లక్షలతో చేపట్టే (8) అంతర్గత సిసి రోడ్ల నిర్మాణ పనులకు, నేలకొండపల్లి మండలం చెన్నారం గ్రామం వద్ద రూ 20 కోట్ల వ్యయంతో చేపట్టే రాజేశ్వరపురం- చెన్నారం-పోలారం- జక్కేపల్లి ఆర్ అండ్ బి రహదారి విస్తరణ, పటిష్ట పరుచు పనులకు, చెరువుమాధారం గ్రామంలో రూ. 20 లక్షలతో చేపట్టే (4) అంతర్గత సిసి రోడ్ల నిర్మాణ పనులకు, ఖమ్మం నగరపాలక సంస్థ పరిధిలోని 1వ డివిజన్ కైకొండాయగూడెం వద్ద రూ. 1 కోటి వ్యయంతో చేపట్టే సిసి రోడ్, సైడ్ కాల్వల నిర్మాణ పనులకు శంఖుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పనులు ప్రారంభించిన అంతర్గత రోడ్ల నిర్మాణాలు రాబోయే 2 నెలల్లో, వేసవిలోగా పూర్తి చేయాలన్నారు. అభయహస్తం ద్వారా ఇచ్చిన 6 గ్యారంటీల్లో ఇప్పటికే 5 గ్యారంటీలు అమలుచేశామన్నారు. ఎన్నికల కోడ్ వల్ల 6వ గ్యారంటీ అమలు కాలేదని, కోడ్ తర్వాత ఆ హామీని పేదవాడి ఇంటికి చేరుస్తామని అన్నారు. ప్రభుత్వం ఏర్పడ్డ 48 గంటల్లోనే 2 హామీలు అమలు చేసినట్లు ఆయన అన్నారు. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించినట్లు, గడచిన 98 రోజుల్లో 29 కోట్ల మంది ఆడబిడ్డలు ఉచిత ప్రయాణాలు చేసినట్లు ఆయన అన్నారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా పేదవారికి రూ. 10 లక్షల వరకు ఉచిత వైద్యం అందిస్తున్నామన్నారు. రూ. 500 లకే గ్యాస్ సిలిండర్ అందిస్తున్నట్లు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నట్లు ఆయన తెలిపారు. తెల్ల రేషన్ కార్డులు అర్హులైన ప్రతి ఒక్కరికి అందజేస్తామన్నారు. ఇందిరమ్మ ఇండ్లను మొదటి విడతగా స్థలం ఉన్నవారికి రూ. 5 లక్షల చొప్పున అందజేయనున్నట్లు, రెండో విడతలో స్థలంతో పాటు, ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి రూ. 5 లక్షలు ఇవ్వనున్నట్లు ఆయన అన్నారు. ఇంకనూ రావాల్సిన వారందరికీ పెన్షన్లు అందజేస్తామన్నారు. ప్రభుత్వం ఏర్పడ్డ 75 రోజుల్లోనే 31 వేల ఉద్యోగ నియామకాలు చేసినట్లు ఆయన తెలిపారు. టీఎస్ పిఎస్సి ని ప్రక్షాళన చేసి, గ్రూప్-1 నుండి గ్రూప్-4 వరకు వేల ఉద్యోగాలకు నోటిఫికేషన్లు ఇచ్చినట్లు ఆయన అన్నారు. మెగా డిఎస్సి ప్రకటించి, 11062 ఉద్యోగ నియామకాలు చేపట్టనున్నట్లు మంత్రి అన్నారు. రాబోయే సంవత్సర కాలంలో పాలేరు నియోజకవర్గంలో ప్రతి గ్రామం, ప్రతి కాలనీలో ఒక్క మట్టి రోడ్డు లేకుండా అన్ని సిసి రోడ్ల నిర్మాణం చేయనున్నట్లు ఆయన తెలిపారు. త్రాగునీరు, సాగునీరు సమస్యలను శాశ్వతంగా పరిష్కరించనున్నట్లు, విద్య, వైద్య రంగాల్లో అభివృద్ధి పర్చనున్నట్లు ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ ఆదర్శ్ సురభి, అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్, ఆర్ అండ్ బి ఎస్ఇ శ్యామ్ ప్రసాద్, పీఆర్ ఎస్ఇ చంద్రమౌళి, జిల్లా ఉపాధికల్పన అధికారి కె. శ్రీరామ్, మిషన్ భగీరథ ఇఇ లు పుష్పలత, వాణిశ్రీ, పబ్లిక్ హెల్త్ ఇఇ రంజిత్, మునిసిపల్ ఇఇ కృష్ణ లాల్, ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాల నిర్వహణ బాధ్యతలను స్వశక్తి మహిళా సంఘాలకు అప్పగింత

### మహిళాశక్తి కార్యక్రమం పై జిల్లా కలెక్టర్ సమీక్ష



**ఖమ్మం బ్యూరో, మార్చి16(జనంసాక్షి)**
ప్రభుత్వ పాఠశాలల్లో అమ్మ ఆదర్శ కమిటీలు ఏర్పాటుచేసి, కనీస మౌళిక వసతుల కల్పనకు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ గౌతమ్ తెలిపారు. శనివారం నూతన కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఎంపిడివోలు, ఎంపీవోలు, ఏపీఎంలతో మహిళాశక్తి కార్యక్రమంపై జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాల నిర్వహణ బాధ్యతలను స్వశక్తి మహిళా సంఘాలకు అప్పగిస్తున్నట్లు తెలిపారు. ఈమేరకు ప్రతీ పాఠశాలలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలు ఏర్పాటు చేయాలని, కమిటీకి మహిళా సంఘం నాయకురాలు అధ్యక్షురాలిగా, హెచ్ఎం మెంబర్ కన్వీనర్ గా ఉంటారని తెలిపారు. గ్రామంలో రెండు, మూడు సంఘాలు ఉంటే పాఠశాలకు సమీపంలోని సంఘానికి తొలుత అవకాశం ఇవ్వాలని సూచించారు. ఆ తర్వాత రెండేళ్లకు కొనసాగే కమిటీలో విద్యార్థుల తల్లులను సభ్యులుగా ఎంపిక చేయాలని ఆయన అన్నారు. కమిటీ పేరిట బ్యాంక్ ఖాతా తెరవాలని ఆయన సూచించారు. పాఠశాలలో విద్యార్థులకు కావలసిన వసతులు ఏం కావాలో నివేదికను రూపొందించుకొని, వాటిని సమకూర్చుకోవాలన్నారు. తరగతి గదిలో సరిపోను వెలుతురు వుండేలా ఎల్ఇడి లైట్లు, మంచి గాలి వచ్చే విధంగా కంపెనీ ఫ్యాన్లు అమర్చాలన్నారు. వేసవి సెలవులు తర్వాత విద్యార్థులు మళ్ళీ తిరిగి స్కూల్ కు వచ్చే సమయానికి మొత్తం మార్పు రావాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల యూనిఫామ్ కుట్టే బాధ్యతను సైతం స్వశక్తి మహిళా సంఘాలకు కేటాయిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. విద్యార్థుల సంఖ్య ఆధారంగా యూనిఫాం కుట్టే సామర్థ్యం కలిగిన మహిళా సంఘాలను గుర్తించి ఆర్డర్ ఇవ్వాలని సూచించారు. ఇక తాగునీటి సౌకర్యం, తరగతి గదుల మరమ్మతులు, టాయిలెట్లను వినియోగంలోకి తీసుకురావడం, బాలికల కోసం అదనపు టాయిలెట్ల నిర్మాణం, విద్యుత్ వసతుల కల్పన బాధ్యతలను జూన్ 10వ తేదీలోగా అమ్మ పాఠశాల కమిటీల ద్వారా చేపట్టాల్సి ఉంటుందని తెలిపారు.సమావేశంలో అదనపు కలెక్టర్ లు బి. సత్యప్రసాద్, డి. మధుసూదన్ నాయక్, జిల్లా విద్యా శాఖధికారి సోమశేఖర శర్మ, జిల్లా గ్రామీణభివృద్ది అధికారి సన్యాసయ్య, జిల్లా పరిషత్ సిఇఓ వినోద్, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.


## క్షణికావేశం అనర్థాలకు మూలం

### - రాజీ మార్గమే రాజమార్గం



**హుజూర్ నగర్, మార్చి 16 (జనంసాక్షి):**
అన్ని అనర్థాలకు మూలం క్షణికావేశమేనని సీనియర్ సివిల్ జడ్జి జిట్టా శ్యాంకుమార్ అన్నారు. శనివారం కోర్టు ప్రాంగణంలో జరిగిన జాతీయ మెగా లోక్ అదాలత్ లో కక్షిదారులను, న్యాయవాదులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. రాజీ మార్గమే రాజమార్గమని తమ సమస్యలను సామరస్యంగా పరిష్కరించుకున్నట్లయితే ఇరుపక్షాల మధ్య వివాదాలు, మనస్పర్ధలు తొలగిపోయి స్నేహబంధాలు మెరుగుపడతాయన్నారు. జూనియర్ సివిల్ జడ్జి మారుతీ ప్రసాద్ మాట్లాడుతూ ఈరోజున ఒక్క రూపాయికి ఎంత విలువ ఉంటుందో ఇంకా నాలుగు ఐదు సంవత్సరాల తర్వాత కూడా అదే రూపాయికి అదే విలువ ఉంటుందని ఆ విలువలో ఎటువంటి మార్పు ఉండదని, అందువల్ల ప్రామిసరీ నోటు కేసులలో డబ్బులు లావాదేవీల కేసులలో పంతాలకు, పట్టింపులకు పోకుండా ఇరు పక్షాలు పట్టువిడుపు దోరణిలో వ్యవహరించి సామరస్యంగా పరిష్కరించుకోవాలని కోరారు. ఈ లోక్ అదాలత్ లో సివిల్ కేసులు నిల్, క్రిమినల్ కేసులు 1850 రాజీ అయ్యాయి. కక్షిదారులు వివిధ బ్యాంకులకు చెల్లించవలసిన రూపాయల బకాయిలను వివిధ బ్యాంకులకు చెల్లించారు. యాక్సిడెంట్ పరిహారం 1,95,000, బ్యాంకు లోన్స్ రికవరీ 7,000 రూపాయలు, వివిధ కేసులలో కక్షిదారులు జరిమానాల రూపంలో 4,95,000 రూపాయలను కోర్టుకు చెల్లించగా వాటిని ప్రభుత్వ ఖజానాకు జమ చేయాలని న్యాయమూర్తులు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో లోక్ అదాలత్ సభ్యులు చల్లా కృష్ణయ్య, కమతం నాగార్జున, జుట్టుకొండ సత్యనారాయణ, గొట్టె ప్రశాంత్, పాలేటి శ్రీనివాసరావు, బానోతు శంకర్ నాయక్, అదనపు పి.పి. బొబ్బా కోటిరెడ్డి, ఏ.జీ.పీ. ఉప్పల గోపాలకృష్ణ మూర్తి, న్యాయవాదులు కాల్వ శ్రీనివాసరావు, ఎం.ఎస్. రాఘవరావు, కుక్కడపు నరసింహ రావు, కొట్టు సురేష్, వెంకటేష్ నాయక్, శ్రీను నాయక్, రామ లక్ష్మారెడ్డి, వెంకటరెడ్డి, మహిళా న్యాయవాదులు ప్రదీప్తి, రమాదేవి, న్యాయ సేవాధికార సంస్థ సిబ్బంది, పారా లీగల్ వాలంటీర్లు, వివిధ బ్యాంకుల అధికారులు, పోలీసు, రెవెన్యూ, ఎక్సైజ్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## నామ కు రాష్ట్రపతి పుట్టిన రోజు శుభాకాంక్షలు



ఖమ్మం బ్యూరో,మార్చి16(జనంసాక్షి)
బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు పుట్టిన రోజు సందర్భాన్ని పురస్కరించుకుని రాష్ట్రపతి ద్రౌపది ముర్మ్ నామకు శు భాకాంక్షలు తెలియజేస్తూ ప్రత్యేక సందేశం పంపారు. భగవంతుడు నామకు మంచి ఆరోగ్యం, సంతోషాన్ని ఇవ్వాలని కోరుకుంటున్నట్లు పేర్కొన్నారు. అనేక సంవత్సరాల పాటు దేశానికి నిరంతరం , అంకితభావంతో సేవ చేసేలా నామను భగవంతుడు ఆశీర్వదిస్తాడని తన సందేశం లో పేర్కొన్నారు.ఎంపీ నామ నాగేశ్వరరావు చిన్న కుమారుడు భవ్య తేజ - శేష మన్నో జ్యోతి లను ఆశీర్వదిస్తూ ప్రముఖ పాత్రికేయులు , ఈనాడు గ్రూపు సంస్థల చైర్మన్ సీహెచ్ రామోజీరావు ప్రత్యేక సందేశం పంపారు. ఆరోగ్యం, సంపద, సఖ్యత లతో నిండిన వైవాహిక జీవితంలో సంతోషకరమైన జీవితాన్ని గడపాలని ఆయన హృదయపూర్వకంగా ఆకాంక్షిస్తూ నూతన జంటను దీవించారు. అలాగే ఐడీబీఐ ఎండీ %ఢ% సీఈవో రాకేష్ శర్మ కూడా నూతన వధూవరులను దీవిస్తూ సందేశం పంపారు. జీవితాంతం సుఖ, సంతోషాలతో వర్ధిల్లాలని ఆశీర్వదించారు. ఇంకా పలువురు ప్రముఖులు నూతన జంటను ఆశీర్వదిస్తూ సందేశాలు పంపారు.

## ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఖచ్చితంగా అమలుచేయాలి

### జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వి.పి. గౌతమ్

**ఖమ్మం బ్యూరో, మార్చి16(జనంసాక్షి)**
ఎన్నికల ప్రవర్తనా నియమావళి ని ఖచ్చితంగా అమలుచేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వి.పి. గౌతమ్ ఒక ప్రకటనలో తెలిపారు. లోకసభ సాధారణ ఎన్నికల షెడ్యూల్ విడుదల నేపథ్యంలో శనివారం ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులోకి వచ్చినట్లు ఆయన అన్నారు. రాజకీయ పార్టీ లు, రాజకీయ పార్టీలకు చెందిన వ్యక్తుల ఫ్లెక్సీలు, బ్యానర్లు, గోడ వ్రాతలు తొలగిస్తున్నట్లు ఆయన తెలిపారు. విగ్రహాలకు ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలు ఉన్నంత వరకు వస్త్రంతో కప్పివుంచడం చేయాలన్నారు. కార్యాలయాలు, ప్రభుత్వ ఆస్తులపై రాజకీయ పక్షాల ఫోటోలు ఉన్న వాటిని తొలగించడం,ప్రభుత్వవెబ్సైట్లలో, క్యాలండర్లపై రాజకీయ పక్షాల ఫోటోలు తొలగించడం చేయాలన్నారు.

## రాజీమార్గంలో సమస్యల పరిష్కారం-శాంతి భద్రతలకు సూచిక

### ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఏ ప్రదీప్ పిలుపు




**రామన్నపేట మార్చి 16 (జనంసాక్షి)**
రాజీమార్గంలో సమస్యల పరిష్కారం, శాంతిభద్రత లకు సూచిక అని ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ప్రదీప్ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జ్ చందనాలు పిలుపునిచ్చారు. మెగా లోకదాలతో భాగంగా ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్ట్ ఆవరణలో కార్యక్రమానికి ప్రారంభానికి ముందు జరిగిన సమావేశంలో వారు పాల్గొని మాట్లాడుతూ సివిల్, క్రిమినల్, ఏ కేసులు ఐన పరిష్కారం ఇరు పార్టీలు వచ్చి సమస్యలు పరిష్కరించుకోవచ్చుని తద్వారా గ్రామాలలో శాంతిభద్రతలు నెలకొంటాయని వారు అన్నారు. లోకదాలత్ లో కేసుల పరిష్కారానికి న్యాయవాదులు, పోలీసులు, ప్రజాప్రతినిధులు, అందరు కూడా కృషి చేయాలని వారు కోరారు. కక్షిదారులు కోర్టును సంప్రదించి వారి సమస్యలు పరిష్కరించుకోవాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ శోభన్ బాబు, ప్రభాకర్, మొగులయ్య డేవిడ్ ,మామిడి వెంకట్ రెడ్డి, యాదాసు యాదయ్య, దినేష్, సత్తయ్య , సిఐ వెంకటేశ్వర్లు, ఎస్ఐ మల్లయ్య, కోర్టు సూపర్డెంట్లు నారగోని గంగాభవాని, బాలగోని శివరాజు, మండల లీగల్ సర్వీస్ అథారిటీ కమిటీ బి సాయిదీప్, కోర్ట్ ,పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సత్తా చాటిన బాలాజీ స్కూల్ విద్యార్థులు




**కల్లూరు మార్చి 16 (జనంసాక్షి):**
ఈనెల 14వ తేదీన ప్రకటించిన ఆల్ ఇండియా సైనిక్ స్కూల్ ఆరవ తరగతి ప్రవేశ పరీక్ష ఫలితాలలో కల్లూరు బాలాజీ హై స్కూల్ కు చెందిన 14 మంది విద్యార్థులు అర్హత సాధించినట్లు కరస్పాండెంట్ వలసాల బాలాజీ శనివారం తెలిపారు. అర్హత సాధించిన విద్యార్థులు ఎం శ్రీమాన్ దీపఖ్ (239), ఆర్ సత్య బోధన్ (220), టి క్షేత్రజ్ఞ (215), సహర్షిత్(198), లతోపాటు మరో పదకొండు మంది ఆర్ శ్రీ నరేష్, టి జాహ్నవి, కే శ్రీ సాయి తేజస్, కే విజయ వెంకట్, జె సాయి చరణ్, జే హర్షిత, కే నిశాంత్, కే చరణ్ తేజ, ఎం ప్రసన్న, ఎన్ అభినవ్ లు అర్హత సాధించినట్లు బాలాజి తెలిపారు, ప్రతి సంవత్సరం వలె ఈ సంవత్సరం కూడా తమ స్కూల్ నుండి విద్యార్థులు సైనిక్ స్కూల్ ప్రవేశ పరీక్షల నందు అర్హత సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ విద్యార్థులకు అభినందనలు తెలిపారు.

# 1 శాతం ఎల్ఐసీ ఉద్యోగుల వేతన సవరణ పెంపు




**న్యూఢిల్లీ, మార్చి 16 (జనంసాక్షి) :** సార్వత్రిక ఎన్నికల ముందు కేంద్ర ప్రభుత్వం దేశీయ జీవిత బీమా దిగ్గజం ఎల్ఐసీ ఉద్యోగులకు భారీ శుభవార్త చెప్పింది.ఉద్యోగుల 17 శాతం వేతన సవరణ పెంపునకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంతో 1.10 లక్షల మంది ఉద్యోగులు లబ్ధి పొందనున్నారు. ప్రభుత్వ బీమా రంగ సంస్థ అయిన లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఉద్యోలకు కేంద్ర ప్రభుత్వం తీపి కబురు చెప్పింది. ఎల్ఐసీ ఉద్యోగుల 17 శాతం వేతన పెంపు ప్రతిపాదనను అమలు చేయడానికి అనుమతులు మంజూరు చేయనున్నట్లు వెల్లడించింది. ప్రభుత్వరంగ బ్యాంకుల ఉద్యోగుల జీతాలు పెంచిన కొద్ది రోజులకే కేంద్రం ఈ నిర్ణయం తీసుకోవడం విశేషం. 2022 ఆగష్టు 1వ తేదీ నుంచి ఈ వేతన పెంపు అమలులోకి వస్తుందని కేంద్రం తెలిపింది. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం ద్వారా ఎల్ఐసీలో పనిచేస్తున్న 1.10 లక్షల మంది ఉద్యోగులు లబ్ధి పొందనున్నారు. దీంతో పాటుగా మరికొన్నింటికి కేంద్ర ప్రభుత్వం నుంచి ఆమోద ముద్ర లభించింది. 2010 ఏప్రిల్ 1 తర్వాత ఉద్యోగంలో చేరిన దాదాపు 24,000 మంది ఎల్ఐసీ ఉద్యోగుల నేషనల్ పెన్షన్ సిస్టమ్ కంట్రిబ్యూషన్‌ను చందాను 10 నుంచి 14 శాతానికి పెంచేందుకు కూడా ప్రభుత్వం ఆమోద ముద్ర వేసినట్లు ప్రకటించింది. దీంతో పాటుగా పెన్షనర్లకు వన్ టైమ్ ఎక్స్‌గ్రేషియా చెల్లింపునకూ కేంద్రం పచ్చజెండా ఊపింది. ఈ నిర్ణయంతో దాదాపు 30,000 మంది పెన్షనర్లు, కుటుంబ పెన్షనర్లు లబ్ధి పొందనున్నారు. ప్రభుత్వం ఇప్పటికే పలుమార్లు కుటుంబ పెన్షన్లను పెంచింది. ఇప్పటికే కేంద్రం 21,000 కంటే ఎక్కువ కుటుంబాలకు సహాయం చేసింది.గత కొన్నేళ్లుగా బ్యాంక్ ఉద్యోగులు కోరుతున్న జీతాలు పెంపు, వారానికి 5 రోజుల పని దినాల డిమాండ్ లను కూడా కేంద్ర ప్రభుత్వం ఇటీవలే గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ డిమాండ్లకు సంబంధించి భారతీయ బ్యాంకుల సమాఖ్య, బ్యాంకు ఉద్యోగుల సంఘాల మధ్య ఒప్పందం కుదిరింది. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంతో బ్యాంకు ఉద్యోగుల వార్షిక వేతనం 17 శాతం పెరగనుంది. దీంతో పాటుగా ఇక మీదట వారానికి ఐదు రోజులు మాత్రమే పని చేయనున్నారు. 2022 నవంబర్ నుంచి జీతాల పెంపు అమల్లోకి రానుంది. వేతనాల పెంపుతో ప్రతి ఏడాది అదనంగా రూ. 8284 కోట్ల భారం పడనుంది. ఈ జీతాల పెంపు కారణంగా 8 లక్షల మంది బ్యాంకు ఉద్యోగులు లబ్ధి పొందనున్నారు.

# లక్షద్వీప్‌లో పెట్రోల్, డీజిల్ ధరలు రూ.15 తగ్గింపు

**న్యూఢిల్లీ, మార్చి 16 (జనంసాక్షి) :** కేంద్రపాలిత ప్రాంతమైన లక్షద్వీప్‌లో కేంద్ర ప్రభుత్వం ఒక్కసారిగా పెట్రోల్, డీజిల్ ధరలను భారీగా తగ్గించింది. లక్షద్వీప్‌లో పెట్రోల్, డీజిల్ ధరలను ప్రభుత్వం రూ.15 తగ్గించింది. లక్షద్వీప్‌లోని ఆంద్రోట్, కల్పేని దీవుల్లో లీటరుకు రూ.15.3, కవరత్తి, మినికాయ్‌లో లీటరుకు రూ.5.2 తగ్గింది. ఈ మేరకు కేంద్ర పెట్రోలియం శాఖ మంత్రి హర్‌దీప్ సింగ్ పూరీ వెల్లడించారు. లోక్‌సభ ఎన్నికల వేళ ప్రభుత్వం పెట్రోల్, డీజిల్ ధరలను తగ్గించింది. దేశంలో మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమల్లోకి రాక ముందే.. ప్రభుత్వం ఇంధన ధరలను తగ్గిస్తున్నట్లు ప్రకటించింది. ప్రభుత్వం శుక్రవారం (మార్చి 15) పెట్రోల్, డీజిల్ ధరలను రెండు రూపాయలు తగ్గించిన సంగతి తెలిసిందే. కేంద్ర పాలిత ప్రాంతంలో పెట్రోల్, డీజిల్ ధరలను తగ్గిస్తున్నట్లు కేంద్ర మంత్రి హర్దీప్ సింగ్ పూరీ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ఎక్స్‌లో ప్రకటించారు. లక్షద్వీప్ ప్రజలకు శుభవార్త అని ఆయన అన్నారు. ఆంద్రోట్, కల్పేని దీవుల్లో పెట్రోల్, డీజిల్ ధరలు లీటరుకు రూ. 15.3, కవరత్తి, మినీకాయ్‌లో లీటరుకు రూ. 5.2 చొప్పున తగ్గాయి. ఆయన మాట్లాడుతూ.. 'ఇంతకుముందు నాయకులు కుటుంబ సమేతంగా సెలవుల కోసం ఇక్కడికి వచ్చి వెళ్లిపోయేవారు. లక్షద్వీప్ ప్రజలను తన కుటుంబంగా భావించిన తొలి నాయకుడు ప్రధాని నరేంద్ర మోడీ అని పేర్కొన్నారు. అదే సమయంలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలుకు ఒకరోజు ముందు పెట్రోల్, డీజిల్ ధరలు లీటరుకు రూ.2 తగ్గాయి. దాదాపు రెండేళ్లుగా పెట్రోల్, డీజిల్ ధరలు స్థిరంగా ఉన్నాయి. దేశ రాజధానిలో లీటర్ పెట్రోల్ ధర రూ.96.72తో పోలిస్తే ఇప్పుడు రూ.94.72 కాగా, డీజిల్ ధర రూ.89.62కి బదులుగా రూ.87.62గా ఉందని ప్రభుత్వ రంగ ఇంధన రిటైలర్ల ధర నోటిఫికేషన్ తెలిపింది.

| నెక్ గుడ్ల ధరలు | ఫామ్‌గేట్ | డజన్ |
|---|---|---|
| హైదరాబాద్ | ₹ 400 | ₹ 48 |
| వరంగల్ | ₹ 400 | ₹48 |

బంగారం ధరలు (10 గ్రాములు)
హైదరాబాద్

| | |
|---|---|
| ₹66,100 (24 క్యారెట్లు) | ₹60,590 (22 క్యారెట్లు) |

చెన్నై

| | |
|---|---|
| ₹61,150 (22 క్యారెట్లు) | ₹50,090 (18 క్యారెట్లు) |

వెండి ధరలు (కేజీ)
హైదరాబాద్
₹80,300

# ప్రసారభారతి చైర్మన్‌గా నవనీత్ కుమార్

**న్యూఢిల్లీ, మార్చి 16 (జనంసాక్షి) :**గత నాలుగేళ్లుగా ఖాళీగా ఉన్న ప్రసార భారతి చైర్మన్ పదవికి రిటైర్డ్ ఐఎఎస్ అధికారి నవనీత్ కుమార్ సెహ్గల్ నియామకమయ్యారు. ఈ పదవిలో అంతకు ముందున్న ఎ. సూర్యప్రకాష్‌కు 70 ఏళ్లు రావడంతో ఆయన పదవీకాలం 2020 ఫిబ్రవరితో ముగిసింది. ప్రసారభారతి చైర్మన్ పదవిలో ఉన్న వారి గరిష్ట వయోపరిమితి 70 ఏళ్లు. నవనీత్ కుమార్ సెహ్గల్ ను ఎంపిక చేస్తూ సెలెక్షన్ కమిటీ చేసిన సిఫార్సును రాష్ట్రపతి ఆమోదించారు. బాధ్యతలు స్వీకరించిన నాటి నుంచి మూడేళ్ల వరకు లేదా 70 ఏళ్లు వయోపరిమితి వచ్చే వరకు ఈ పదవిలో సెహ్గల్ కొనసాగుతారు. ఈమేరకు సమాచారం, బ్రాడ్‌కాస్టింగ్ మంత్రిత్వశాఖ మార్చి 15న ఉత్తర్వులు జారీ చేసింది. ఉపరాష్ట్రపతి జగ్‌దీప్ ధంకర్ నేతృత్వంలో సెలెక్షన్ ప్యానెల్ నవనీత్ కుమార్ సెహ్గల్‌ను ఎంపిక చేసింది.

# ఎయిర్ ఇండియాలో 180 మందిపై వేటు

**న్యూఢిల్లీ, మార్చి 15:** టాటా గ్రూపునకు చెందిన విమానయాన సంస్థ ఎయిర్ ఇండియా ఉద్యోగులకు షాకిచ్చింది. 180 మంది నాన్-ఫ్లైయింగ్ సిబ్బందిని తొలగించినట్లు ప్రకటించింది. సంస్థ ఇటీవల ప్రకటించిన స్వచ్ఛంద పదవీ విరమణ పథకం(వీఆర్ఎస్), పునరుద్ధరణ అవకాశాలు ఎంచుకోకపోవడం వల్లనే వీరిపై వేటు వేసినట్లు కంపెనీ వర్గాలు సూచన ప్రాయంగా వెల్లడించాయి. ఎయిర్ ఇండియాలో 18 వేల మంది సిబ్బంది ఉన్నారు.

# క్రిప్టో కింగ్‌కి 40 నుంచి 50 ఏళ్ల జైలు శిక్ష?

**వాషింగ్టన్ :** ప్రపంచంలోనే అపరకుబేరుడు, క్రిప్టో కింగ్, ఎఫ్‌టీఎక్స్ ఫౌండర్ శామ్ బ్యాంక్‌మ్యాన్ ఫ్రైడ్ 40 నుంచి 50 ఏళ్ల పాటు జైలు శిక్షను అనుభవించనున్నారా? తప్పు చేశానని ఒప్పుకుంటూనే తానెవరిని మోసం చేయలేదన్న శామ్ బ్యాంక్‌మాన్ ఫ్రైడ్‌ను కఠినంగా శిక్షించాలని ప్రభుత్వం తరుపున వాదించే ప్రాసిక్యూటర్లు న్యాయస్థానాన్ని ఎందుకు కోరుతున్నారు.
క్రిప్టో మొగల్ శామ్ బ్యాంక్‌మ్యాన్ ఫ్రైడ్‌కు 40 నుంచి 50 ఏళ్ల మధ్య జైలు శిక్ష విధించాలని ప్రాసిక్యూటర్లు కోర్టును అభ్యర్థించారు. సుదీర్ఘంగా ఎందుకు జైలు శిక్ష విధించాలో చెబుతూ.. కస్టమర్లను 8 బిలియన్ల భారీ మోసానికి పాల్పడ్డా రంటూ అందుకు తగ్గ ఆధారాల్ని కోర్టుకు అందజేశారు.

# మీ లెక్క తప్పు.. సరిచూసుకోండి

## ఎన్నికల బాండ్లు.. కిరణ్ మజుందార్‌షా రిప్లై



ఎన్నికల బాండ్ల పథకం రాజ్యాంగ విరుద్ధమని సుప్రీం కోర్టు ఇటీవల స్పష్టం చేసింది. ఎన్నికల బాండ్ల జారీని బ్యాంకులు తక్షణమే నిలిపివేయాలని సర్వోన్నత న్యాయస్థానం ఆదేశించింది.దాంతో సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు భారతీయ స్టేట్ బ్యాంక్ సమర్పించిన డేటాను ప్రజలకు అందుబాటులో ఉంచింది. మొత్తం 763 పేజీలతో ఎలక్షన్ కమిషన్ వెబ్‌సైట్‌లో వివరాలను అప్‌లోడ్ చేసింది. అందులో చాలా కంపెనీలకు చెందిన యాజమాన్యాలు ఈ బాండ్లను కొనుగోలు చేశాయి. తాజాగా సామాజిక మాధ్యమాల్లో ఎలక్టోరల్ బాండ్‌కు సంబంధించి వివిధ సమాచారం వైరల్‌గా మారుతుంది.
తాజాగా కిరణ్ మజుందార్‌షా ప్రాతినిధ్యం వహిస్తున్న బయోకాన్ కంపెనీ తరఫున నెలకు రూ.5 కోట్ల చొప్పున ఎన్నికల బాండ్లు కొనుగోలు చేసినట్లు 'ఎస్.' అనే ఎక్స్‌ఖాతాలో పోస్ట్‌లు వెలిశాయి. ఈ వ్యవహారం కర్ణాటక ఎన్నికల ముందే జరిగినట్లు అందులో తెలిపారు. వెంటనే దానికి షా 'అది తప్పు. దయచేసి లెక్కలు సరిచేసుకోండి' అంటూ బదులిచ్చారు.
ఎలక్టోరల్ బాండ్ల ద్వారా కిరణ్‌షా రూ.6 కోట్లు విరాళంగా ఇచ్చినట్లు తెలిసింది. 'ఇది వాస్తవానికి రూ.6 కోట్లు. మీరు ఆ మొత్తాన్ని ఇతర పద్ధతుల ద్వారా చెల్లించారని భావిస్తే, దయచేసి వాటి వివరాలు చెప్పండి' అని మరో యూజర్ స్పందించారు. దాంతో తాను ఎల్లప్పుడూ పారదర్శకంగా ఉంటానని షా బదులిచ్చారు. మీరు సవరించినట్లు మొత్తం రూ.6కోట్లు బాండ్ల కొనుగోలు చేసినట్లు చెప్పారు.
బయోకాన్‌తోపాటు అనేక లిస్టెడ్, అన్‌లిస్టెడ్ హెల్త్‌కేర్, ఫార్మాస్యూటికల్ కంపెనీలు బాండ్ల పథకంలో పాల్గొన్నాయి. వీటిలో ప్రముఖ పారాసెటమాల్ బ్రాండ్ డోలో, అరబిందో ఫార్మా, మ్యాన్‌కైండ్ ఫార్మా, డాక్టర్ రెడ్డీస్ లేబొరేటరీస్, జైడస్ హెల్త్‌కేర్, నాట్కో, సన్ ఫార్మా, టోరెంట్ ఫార్మా, పిరమల్ ఫార్మా, సిప్లా, గ్లెన్‌మార్క్, లుపిన్, ఇప్కా, అజంతా ఫార్మా ఉన్నాయి.
అన్‌లిస్టెడ్ కంపెనీల్లో హెటెరో డ్రగ్స్, హెటెరో ల్యాబ్స్, హెటెరో బయోఫార్మా, ఎంఎస్ఎన్ ల్యాబ్స్, మైక్రో ల్యాబ్స్, యూఎస్‌వీ, భారత్ బయోటెక్, చిరోన్ బెహ్రింగ్, బయోలాజికల్ ఇ, యశోద సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ సంస్థలు విరాళాలు ఇచ్చాయి.
కంపెనీలు ఇచ్చే విరాళాలు పూర్తిగా క్విడ్ ప్రోకో ప్రయోజనాలకు అనుకూలంగా ఉండటంతో పారదర్శకత లోపించిందని.. అందువల్ల ఎన్నికల బాండ్ల ద్వారా వచ్చే విరాళాలను తప్పనిసరిగా బహిర్గతం చేయాల్సిందేనని తేల్చి చెప్పింది. సంస్థల నుంచి అపరిమిత రాజకీయ విరాళాలను అనుమతించే 'కంపెనీల చట్టం'లో చేసిన సవరణలు ఏకపక్షంగా, రాజ్యాంగ విరుద్ధంగా ఉన్నాయని సుప్రీం తన తీర్పులో పేర్కొంది.

# రూ.7 లక్షల్లోపు ఎస్‌యూవీ కార్లివే




కరోనా మహమ్మారి తర్వాత ప్రతి ఒక్కరూ పర్సనల్ మొబిలిటీకి ప్రాధాన్యం ఇస్తున్నారు. కుటుంబ సభ్యులంతా హాయిగా ప్రయాణించడానికి వీలుగా ఉన్న ఎస్‌యూవీ కార్లపై మోజు పెంచుకుంటున్నారు. రోజురోజుకి ఎస్‌యూవీ కార్ల విక్రయాలు పెరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో తక్కువ ధర అంటే రూ.7 లక్షల్లోపు ధరకు అందుబాటులో ఉన్న ఎస్‌యూవీ కార్ల గురించి తెలుసుకుందామా...

**హ్యుండాయ్ ఎక్స్‌టర్ ఇలా**
దక్షిణ కొరియా ఆటో మేజర్ హ్యుండాయ్ మోటార్ ఇండియా ఆవిష్కరించిన ఎస్‌యూవీ ఎక్స్‌టర్ కారు ధర రూ.6.13 లక్షల (ఎక్స్ షోరూమ్) నుంచి ప్రారంభం అవుతుంది. 1.2-లీటర్ల కప్పా పెట్రోల్ ఇంజిన్‌తో వస్తుంది. ఈ ఇంజిన్ గరిష్టంగా 83 పీఎస్ విద్యుత్, 114 ఎన్ఎం టార్క్ వెలువరిస్తుంది. 5- స్పీడ్ మాన్యువల్ ట్రాన్స్‌మిషన్, 5-స్పీడ్ ఏఎంటీ ఆప్షన్లలో అందుబాటులో ఉన్నది.

**ఇలా టాటా పంచ్**
టాటా మోటార్స్ మైక్రో ఎస్‌యూవీ టాటా పంచ్ ధర రూ.6.13 లక్షల (ఎక్స్ షోరూమ్) నుంచి ప్రారంభం అవుతుంది. ఈ కారు 1.2 లీటర్ల రివోట్రాన్ పెట్రోల్ ఇంజిన్ తో వస్తుంది. ఈ ఇంజిన్ గరిష్టంగా 88 పీఎస్ విద్యుత్, 115 ఎన్ఎం టార్క్ వెలువరిస్తుంది. 5-స్పీడ్ మాన్యువల్ ట్రాన్స్ మిషన్, 5-స్పీడ్ ఏఎంటీ ఆప్షన్లలో లభిస్తుంది.

**రూ.6 లక్షలకే నిసాన్ మ్యాగ్నైట్**
జపాన్ కార్ల తయారీ సంస్థ నిసాన్ మ్యాగ్నైట్ కారు బీ4డీ 1.0-లీటర్ల నేచురల్లీ ఆస్పిరేటెడ్ పెట్రోల్ ఇంజిన్ తో వస్తున్నది. ఈ ఇంజిన్ గరిష్టంగా 72 పీఎస్ విద్యుత్, 96 ఎన్ఎం టార్క్ వెలువరిస్తుంది. ఇది 5-స్పీడ్ మాన్యువల్ ట్రాన్స్ మిషన్, 5-స్పీడ్ ఏఎంటీ ఆప్షన్లలో లభిస్తుంది. మ్యాగ్నైట్ మాన్యువల్ ట్రాన్స్ మిషన్ ధర రూ.6 లక్షలు (ఎక్స్ షోరూమ్), మ్యాగ్నైట్ ఏఎంటీ ధర రూ.6.60 లక్షలు (ఎక్స్ షోరూమ్) పలుకుతుంది. దేశంలో అత్యంత చౌకగా అందుబాటులో ఉన్న ఆటోమేటిక్ ఎస్‌యూవీ కార్లలో ఇదొకటి.

**రూ.6 లక్షలకే రెనాల్ట్ కైగర్**
రెనాల్ట్ కైగర్ కారు రూ.6 లక్షల (ఎక్స్ షోరూమ్) నుంచి ప్రారంభం అవుతుంది. 1.0 లీటర్ల ఎనర్జీ నేచురల్లీ ఆస్పిరేటెడ్ పెట్రోల్ ఇంజిన్ తో వస్తున్నది. 5-స్పీడ్ మాన్యువల్ ట్రాన్స్ మిషన్ ఆప్షన్ గల కారు ఇంజిన్ గరిష్టంగా 72 పీఎస్ విద్యుత్, 96 ఎన్ఎం టార్క్ వెలువరిస్తుంది. రెనాల్ట్ కైగర్ ఏఎంటీ ధర రూ.7 లక్షల (ఎక్స్ షోరూమ్) పైమాటే.

# మానవ జాతికి మహిళ ఒక వరం





**హైదరాబాద్, మార్చి 16 (జనంసాక్షి) :** రవీంద్రభారతిలో శ్రీ సాయి అలేఖ్య సాంస్కృతిక సంఘ సేవ సంస్థ అలేఖ్య ఆధ్వర్యంలో తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ వారి సౌజన్యంతో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు - 2024 చాకలి ఐలమ్మ " స్త్రీ శక్తి " పురస్కారాలు ప్రదానోత్సవం కార్యక్రమంలో ముఖ్య అతిథిగా అంతర్జాతీయ వైశ్య ఫెడరేషన్ -ఐవిఎఫ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు, ఐవిఎఫ్ నేషనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పల శ్రీనివాస్ గుప్త .. విచ్చేసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సమాజ శ్రేయస్సుకు పాటుపడుతున్న మహిళలకు"శ్రీమతి చాకలి ఐలమ్మ స్త్రీ శక్తి పురస్కారాలు" ఇవ్వడం జరిగింది..లైఫ్ టైం అచీవ్మెంట్ అవార్డు పొందిన శోభ రాజు, తెలంగాణ బోనాల ఐకాన్ కె. శ్యామల దేవికు,శాలువతో సన్మానించడం జరిగింది. మరియు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలలో వివిధ రంగాలలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన వారికి పురస్కారాలు అందజేసిన రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ పూర్వ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్తని శాలువతో సన్మానించారు.
తదనంతరం ఈ సందర్భంగా ఉప్పల శ్రీనివాస్ గుప్త మాట్లాడుతూ.. కుటుంబ అభివృద్ధిలో గృహిణిగా స్త్రీ పాత్ర ఎంతో గొప్పదని త్యాగపూరితమైందని అన్నారు. అన్నీ తానై కుటుంబాన్ని చక్కబెట్టుకుంటూ అందరి ఆలనా పాలనా చూస్తూ మహిళలు ముందుకు సాగుతన్నారని స్పష్టం చేశారు. మానవ జాతికి మహిళ ఒక వరం అని అన్నారు. మహిళలు అన్ని రంగాలలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని మగవాళ్ళకి దీటుగా అన్ని రంగాల్లో రాణించాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో.. తెలంగాణ రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్ మెంట్ కార్పోరేషన్ మాజీ చైర్మన్ సముద్రాల వేణుగోపాలచారి, సాయి అలేఖ్య సాంస్కృతిక సంఘ సేవ సంస్థ వ్యవస్థాపకులు ఉపద్రుష్ట అరుణ అశోక్ , సరస్వతీ ఉపాసకులు దైవజ్ఞ శర్మ, బండి రమేష్ కుకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి పాల్గొన్నారు.

జాతీయం అంతర్జాతీయం

# యాదగిరిగుట్ట ఇవోగా అడిషనల్ కలెక్టర్

## అదనపు బాధ్యతలు స్వీకరించిన భాస్కరావు

**యాదగిరిగుట్ట ,మార్చి 16 (జనంసాక్షి) :**
యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం ఈవోగా అడిషనల్ కలెక్టర్ భాస్కర రావుని ప్రభుత్వం నియమించింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే ఉత్తర్వులు జారీ చేయగా శనివారం రోజున ఆయన బాధ్యతలు స్వీకరించారు. రెవెన్యూ డిపార్ట్‌మెంట్‌లో పని చేస్తున్న ఆయనను డిప్యుటేషన్ పైన ఈవోగా నియమించారు. యాదగిరిగుట్ట ఆలయానికి మొదటిసారిగా అడిషనల్ కలెక్టర్ స్థాయి అధికారి నియామకం కావడం విశేషం. యాదాద్రి ఆలయంపైన భాస్కరరావుకు పూర్తిస్థాయి అవగాహన ఉండడంతో ప్రభుత్వం ఆయన నియమించింది. అంతకుముందు ఉన్న ఈవో రామకృష్ణ రావు పై ప్రభుత్వం బదిలీ వేటు వేసింది. ఇటీవల సీఎం, డిప్యూటీ సీఎం, మంత్రులు యాదగిరిగుట్ట పర్యటనలో భాగంగా రామకృష్ణ ప్రొటోకాల్ పాటించలేదన్న ఆరోపణలతో దేవాదాయ ధర్మాదాయశాఖ బదిలీ చేసింది.

# 15 ఏళ్లుగా ఎంపీగా ఈ పనులు చేశా

- నిరాధారమైన ఆరోపణలకు గురవుతున్నాను
- యూడీఎఫ్ అభ్యర్థి శశి థరూర్ కీలక వ్యాఖ్యలు
- డెవలప్‌మెంట్ రిపోర్టు విడుదల




**తిరువనంతపురం,మార్చి 16 (జనంసాక్షి) :**
తిరువనంతపురం లోక్‌సభ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ నేతృత్వంలోని యూడీఎఫ్ అభ్యర్థి శశి థరూర్ గత 15 సంవత్సరాలుగా నియోజక వర్గానికి ఎంపీగా చేసిన సేవలను వివరిస్తూ 68 పేజీల బుక్‌లెట్‌ను శనివారం విడుదల చేశారు. ఇక్కడ జరిగిన సభలో శశి థరూర్ మాట్లాడుతూ.. తాను పోటీ చేసినప్పుడల్లా నిరాధారమైన ఆరోపణలకు గురవుతున్నానని, గత 15 ఏళ్లుగా నియోజకవర్గానికి చేసిందేమీ లేదని ఈసారి అభియోగం మోపారన్నారు. గత 15 ఏళ్లుగా నేనేమీ చేయలేదని అభియోగం మోపారని.. అందుకే 68 పేజీల డెవలప్‌మెంట్ రిపోర్టును విడుదల చేస్తున్నానని శశిథరూర్ అన్నారు. 'మోడీయుడే గ్యారెంటీ' (మోడీ హామీ) అనే పదబంధాన్ని కూడా ఆయన అపహాస్యం చేసారు. వారు తమ హామీలను అమలు చేయరని మాత్రమే బీజేపీ హామీ అని ఆయన విమర్శలు గుప్పించారు. "జుమ్లా వారి ఏకైక హామీ" అన్నారాయన. ప్రముఖ మలయాళ చిత్ర దర్శకుడు అదూర్ గోపాలకృష్ణన్ బుక్‌లెట్ తొలి ప్రతిని అందుకున్నారు. శశి థరూర్ మాట్లాడుతూ.. తాను ముందుగా బుక్‌లెట్‌ను రాజకీయ నాయకుడికి అందజేయాలని భావించానని, ఆపై విస్తృతంగా గౌరవించబడిన ప్రజానాయకుడిని ఆహ్వానించాలని నిర్ణయించుకున్నానని చెప్పారు. "నా పనులు కేవలం కాంగ్రెస్ పార్టీకి మాత్రమే కాదు, ఈ రాష్ట్ర ప్రజల కోసం. కాబట్టి నేను ఈ అభివృద్ధి నివేదికను విస్తృతంగా ఆమోదించిన, గౌరవించే ఒక ప్రజా వ్యక్తికి ఇస్తే బాగుంటుందని భావించాను. అంగీకరించినందుకు అదూర్ గోపాలకృష్ణన్‌కి ధన్యవాదాలు." అని శశి థరూర్ అన్నారు.శశిథరూర్ నియోజకవర్గానికి తాను చేసిన అభివృద్ధి పనులను, జాతీయ రహదారి బైపాస్, విజింజం ఓడరేవు నిర్మాణం వంటి ప్రధాన పనులలో పోషించిన పాత్రలను జాబితాలో పేర్కొన్నారు. గత పదేళ్లలో తిరువనంతపురం కోసం బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ ఏమీ చేయలేదని కాంగ్రెస్ ఎంపీ విమర్శించారు. పార్లమెంటులో ఇచ్చిన హామీలను కూడా అమలు చేయలేదని శశిథరూర్ అన్నారు. ప్రస్తుత ఎన్డీయే అభ్యర్థి రాజీవ్ చంద్రశేఖర్ అభ్యర్థిగా ప్రకటించిన తర్వాత వాగ్దానాలు చేస్తున్నారని ఆయన అన్నారు. శశి థరూర్ కేవలం అభివృద్ధి ఆధారంగానే కాకుండా దేశంలోని ప్రధాన సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తున్న రాజకీయ వైఖరి కోసం కూడా ఓట్లు అడుగుతున్నానని చెప్పారు. బీజేపీపై తన పోరాటాన్ని కొనసాగించాలని, నియోజకవర్గం కోసం చేసిన మంచి పనిని కొనసాగించాలని ఓట్లు అభ్యర్థిస్తున్నట్లు తెలిపారు.

# హైతీలో క్షీణిస్తున్న శాంతి భద్రతలు

## నేరస్థుల ఆధీనంలో 90 మంది భారతీయ పౌరులు

**హైతీ, మార్చి 16 (జనంసాక్షి) :** హైతీలో క్షీణిస్తున్న శాంతి భద్రతల దృష్ట్యా కరేబియన్ దేశం 90 మంది పౌరులను స్వదేశాలకు పంపాలని చూస్తోంది. హైతీలో 75 నుంచి 90 మంది భారతీయులు ఉన్నారని, వీరిలో 60 మంది అవసరమైతే భారత్‌కు తిరిగి రావాలని భారత అధికారుల వద్ద పేర్లు నమోదు చేసుకున్నారని విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ తెలిపారు. కరేబియన్ దేశం ప్రస్తుతం హైతీ నేరస్తుల ఆధీనంలో ఉంది. హైతీ రాజధాని, ఇతర ప్రాంతాలను క్రిమినల్ ముఠాలు స్వాధీనం చేసుకున్నాయి. హైతీలో చిక్కుకుపోయిన 90 మంది భారతీయ పౌరులు భద్రతా పరిస్థితి క్షీణించిన తర్వాత తరలించడానికి సిద్ధంగా ఉన్నారు. హైతీ ప్రభుత్వ నిర్మాణాలు, సామాజిక వ్యవస్థ పతనం అంచున ఉంది. చిక్కుల్లో పడిన ప్రధాన మంత్రి ఏరియల్ హెన్రీ పదవీ విరమణ చేయడానికి సిద్ధమయ్యారు. ఇంతలో కరేబియన్ కమ్యూనిటీ, కామన్ మార్కెట్ గవర్నింగ్ కౌన్సిల్ ఏర్పాటు కోసం చర్చలు ప్రారంభించాయి. హైతీలో ఉన్న మదర్ థెరిసా స్థాపించిన కోల్‌కతాకు చెందిన మిషనరీస్ ఆఫ్ ఛారిటీ నుండి 30 మందికి పైగా సన్యాసినులను భారతదేశం సంప్రదించింది. అయితే వారందరూ తిరిగి రావడానికి రెడీగా ఉన్నారా అనేది ఇప్పటికైతే స్పష్టంగా తెలీదు. హైతీలో భారతదేశానికి రాయబార కార్యాలయం లేదు. దేశంలోని పరిస్థితిని డొమినికన్ రిపబ్లిక్ రాజధాని శాంటో డొమింగోలోని ఇండియన్ మిషన్, న్యూ ఢిల్లీలోని విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ పర్యవేక్షిస్తోంది. హైతీకి కూడా గుర్తింపు పొందిన శాంటో డొమింగోలోని భారత రాయబార కార్యాలయం, హైతీ రాజధాని పోర్ట్-ఓ-ప్రిన్స్.. దేశంలోని ఇతర ప్రాంతాలలోని భారతీయులందరితో సన్నిహితంగా ఉంది. హైతీ రాజకీయ నాయకులు, పార్టీల మధ్య అంతర్గత పోరు కారణంగా పరివర్తన మండలిని ఏర్పాటు చేయాలనే ప్రతిపాదన ఇబ్బందుల్లో పడింది. %ఖూ% సెక్రటరీ ఆఫ్ స్టేట్ ఆంటోనీ బ్లింకెన్ హాజరైన జమైకాలో జరిగిన సమావేశం తర్వాత %జూ=×జూవీ% రాష్ట్రాల నాయకులు సోమవారం కౌన్సిల్‌ను రూపొందించే ప్రణాళికను వెల్లడించారు. కౌన్సిల్‌ను ఏర్పాటు చేసిన వెంటనే పదవీ విరమణ చేస్తానని హైతీ ప్రధాన మంత్రి హెన్రీ హామీ ఇచ్చారు. ఫిబ్రవరి 29న క్రిమినల్ ముఠాలు హైతీ రాష్ట్ర సంస్థలు, పోలీసు స్టేషన్లు, అంతర్జాతీయ విమానాశ్రయం, రెండు అతిపెద్ద జైళ్లపై దాడి చేసి 4,000 మందికి పైగా ఖైదీలను విడిపించాయి. ఈ దాడుల్లో పెద్ద సంఖ్యలో ప్రజలు మరణించగా, 15,000 మందికి పైగా నిరాశ్రయులయ్యారు. డొమినికన్ రిపబ్లిక్‌లోని ఇండియన్ ఎంబసీ వెబ్‌సైట్ ప్రకారం, హైతీలోని భారతీయ సంఘంలో దాదాపు 100 మంది సభ్యులు ఉన్నారు. వీరిలో వైద్యులు, ఇంజనీర్లు, సాంకేతిక నిపుణులు, అనేకమంది మిషనరీలు వంటి నిపుణులు ఉన్నారు.



# పాకిస్తాన్‌లో ఆత్మాహుతి దాడి

## ఇద్దరు ఆర్మీ ఆఫీసర్లతో సహా ఏడుగురి మృతి

**వజీరిస్తాన్, మార్చి 16 (జనంసాక్షి) :**పాకిస్తాన్‌లో మరోసారి ఉగ్రదాడి జరిగింది. ఆఫ్ఘనిస్తాన్ సరిహద్దుల్లో ఉన్న ఉత్తర వజీరిస్తాన్ ప్రాంతంలో దాడి జరిగింది. గిరిజన జిల్లాలోని సెక్యూరిటీ చెక్‌పోస్టుపై శనివారం ఆరుగురు ఉగ్రవాదులు ఆత్మాహుతి దాడికి పాల్పడ్డారు. ఈ దాడిలో ఇద్దరు ఆర్మీ అధికారులతో సహా ఏడుగురు పాక్ ఆర్మీ సిబ్బంది మరణించారు. ఒక లెఫ్టినెంట్ కల్నల్, ఒక కెప్టెన్ మృతుల్లో ఉన్నారు. దాడికి పాల్పడిన ఆరుగురు ఉగ్రవాదుల్ని కాల్చి చంపారు. చొరబాటు ప్రయత్నాలు విఫలమైన తర్వాత, ఉగ్రవాదులు పేలుడు పదార్థాలతో కూడిన వాహనంతో చెక్‌పోస్టును ఢీకొట్టారని, ఆ తర్వాత అనేక ఆత్మాహుతి బాంబు దాడులు జరిగాయని పాక్ ఆర్మీ తెలిపింది. ఆ తర్వాత ఆరుగురు ఉగ్రవాదుల్ని మట్టుబెట్టినట్లు వెల్లడించింది. లెఫ్టినెంట్ కల్నల్ సయ్యద్ కాషిఫ్ అలీ మరియు కెప్టెన్ ముహమ్మద్ అహ్మద్ బదర్ మరణించినట్లు ప్రకటన పేర్కొంది. ఈ ప్రాంతంలో ఉన్న ఇతర ఉగ్రవాదుల్ని నిర్మూలించేందుకు ఆపరేషన్ నిర్వహిస్తున్నట్లు పాక్ ఆర్మీ తెలిపింది. ఖైబర్ ఫక్తుంఖ్వా ప్రావిన్సు ముఖ్యమంత్రి అలీ అమీన్ గండాపూర్ సైనికుల మరణానికి సంతాపాన్ని తెలిపారు. ఆఫ్ఘనిస్తాన్ సరిహద్దుల్లో ఉన్న ఖైబర్ ప్రాంతంలో ఇటీవల కాలంలో ఉగ్రవాద కార్యకలాపాలు పెరిగాయి. పాక్ తాలిబాన్లు, ఇతర ఉగ్ర సంస్థలు పోలీసులు, సైన్యం లక్ష్యంగా దాడులకు పాల్పడుతోంది. వీరికి ఆఫ్ఘాన్‌లోని తాలిబాన్ ప్రభుత్వం సహకరిస్తోందని పాక్ ఆరోపిస్తోంది. ఇక్కడి గిరిజన వజీరిస్తాన్ ప్రాంతంలో ఉగ్రవాదుల సమాంతర పాలన నడుస్తోంది. సెంటర్ ఫర్ రీసెర్చ్ అండ్ సెక్యూరిటీ స్టడీస్ జారీ చేసిన వార్షిక భద్రతా నివేదిక ప్రకారం, పాకిస్తాన్ 2023లో 789 తీవ్రవాద దాడులు మరియు ఉగ్రవాద వ్యతిరేక కార్యకలాపాలలో 1,524 మరణించగా, 1,463 గాయపడ్డారు. ఖైబర్ ఫఖ్తుంఖ్వా, బలూచిస్తాన్ ప్రావిన్సులు దాడులకు ప్రధాన కేంద్రాలుగా ఉన్నాయి. మొత్తం మరణాల్లో 90 శాతం, దాడుల్లో 84 శాతం ఇక్కడే జరిగాయి.

# రాజ్యాంగాన్ని మార్చే ఆలోచన లేదు

## కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ



**న్యూఢిల్లీ, మార్చి 16 (జనంసాక్షి) :**
బీజేపీ సీనియర్ నేత, కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీకి బీజేపీ ప్రకటించిన తొలి జాబితాలో సీటు రాకపోవడంతో కొద్దిగా సైలెంట్ గా ఉండిపోయిన ఆయన.. ఆ తర్వాత మహారాష్ట్ర నుంచి 20 మంది అభ్యర్థులతో కూడిన రెండో జాబితాలో నితిన్ గడ్కరీ పేరు వచ్చింది. దీంతో తన అభ్యర్థిత్వాన్ని ప్రకటించిన తర్వాత నితిన్ గడ్కరీ ప్రచారాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఓ టీవీ ఛానల్ కు ఇచ్చిన ఇంటర్వ్యూ.. కర్ణాటక బీజేపీ ఎంపీ అనంత్‌కుమార్ హెగ్డే వివాదాస్పద చట్టానికి సంబంధించిన ప్రశ్నపై చర్చించారు. లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీకి 400 సీట్లు వస్తే రాజ్యాంగంలో మార్పులు చేస్తుందని జరుగుతున్న ప్రచారంపై కేంద్ర రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ స్పందించారు. బీజేపీకి మూడింట రెండొంతుల మెజారిటీ వస్తే రాష్ట్రంలో హిందూ వ్యతిరేక మార్పులను రద్దు చేస్తామని కర్ణాటక బీజేపీ ఎంపీ అనంత్‌కుమార్ హెగ్డే అన్నారు. లేక తనకు మెజారిటీ వస్తుందో లేదో అని శాసనసభలో సమాధానం చెప్పాలని ఆయన ప్రశ్నించారు. రాజ్యాంగాన్ని మార్చాలనే ఉద్దేశం మాకు లేదు.. మేము అలాంటి ప్రణాళిక ఏదీ చేయలేదు.. రాజ్యాంగాన్ని మార్చడం తప్పు.. ప్రజల్లో గందరగోళం సృష్టించడానికి ఇలాంటివి మాట్లాడొద్దు అని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ పేర్కొన్నారు. ఎంపీ అనంత్‌కుమార్ హెగ్డే చేసిన వ్యాఖ్యల్లో వాస్తవం లేదన్నారు. అయితే, అనంత్‌కుమార్ హెగ్డే తన వ్యక్తిగత వ్యాఖ్యలను బీజేపీకి అంటించొద్దు అని గడ్కరీ పిలుపునిచ్చారు.

జనంసాక్షి
www.janamsakshi.org
ఆదివారం
17 మార్చి 2024
తెలంగాణ

# ఎమ్మెల్సీ కవిత అరెస్టుపై భగ్గుమన్న భారాస శ్రేణులు

**కవిత అరెస్టు అప్రజాస్వామికం**

**భాజపా కుట్ర .. కాంగ్రెస్ లోపాయికారి ఒప్పందం**

**మానకొండూరు మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్**

**మానకొండూరు, ఆర్ సి, (జనంసాక్షి) :**
భారత రాష్ట్ర సమితి పార్టీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ అక్రమంగా అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ మాన కొండూరు నియోజకవర్గ వ్యాప్తంగా భారాస శ్రేణులు బగ్గుమన్నాయి. నియోజకవర్గ కేంద్రమైన మానకొండూరులో గులాబీ దండు కదం తొక్కింది. నల్ల బ్యాడ్జీలు ధరించి తమ తీవ్ర నిరసనల గళం వినిపించారు. కవిత అరెస్టు అక్రమమంటూ ముక్తకంఠంతో నినదించారు. ప్రధాని మోదీ, భారతీయ జనతా పార్టీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. మండల కేంద్రమైన మానకొండూరులో శనివారం మానకొండూరు బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాళ్లపల్లి శేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి అరెస్టు అక్రమమని, భాజపా కక్ష సాధింపు రాజకీయాలకు ఒడిగడుతుందని ఆరోపించారు .భాజపా రాజకీయ వైఖరిని ఎండగట్టారు. భారాస మానకొండూరు మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, పార్టీ మండల అధ్యక్షుడు తాళ్లపల్లి శేఖర్ గౌడ్, నియోజకవర్గంలోని ఆయా మండలాల జడ్పీటీసీలు పార్టీ అధ్యక్షులు, నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు, మద్దతుదారులు భారీ సంఖ్యలో తరలి వచ్చి ధర్నా నిర్వహించారు. కవిత అరెస్టు ముమ్మాటికీ రాజకీయ కుట్రేనని పలువురు వక్తలు ధర్నాలో తేల్చి చెప్పారు. అరెస్టు పూర్తిగా అప్రజా స్వామికమని రాజకీయ కుట్రలో భాగమని మండిపడ్డారు. అరెస్టు రాజ్యాంగ సంస్థల దుర్వినియోగమేనని ఆందోళన వ్యక్తం చేశారు. కేసులు ,అరెస్టులు ఉద్యమ పార్టీ నాయకులకు కొత్తేమీ కాదని న్యాయపరంగా చట్ట పరిధిలో పోరాటం చేస్తామన్నారు. ప్రజలు అన్ని విషయాలు గమనిస్తున్నారని, ఏ విషయమైనా ప్రజాక్షేత్రంలో తేల్చు కుంటామని స్పష్టం చేశారు. ఎన్నికల్లో లబ్ధి కోసమే కవితను అరెస్టు చేశారని, రాజకీయ ప్రత్యర్థులను బెదిరించడం కోసం ఈడీని పావుల వాడుకుంటున్నారని దుయ్యబట్టారు. ఢిల్లీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్, కు నోటీసులు, ఆమ్ ఆద్మీ పార్టీ సీనియర్ నాయకులు సిసోడియాని అరెస్టు చేసి జైల్లో పెట్టింది నిజం కాదా అని నిలదీశారు. ప్రజాక్షేత్రంలో కాంగ్రెస్, బీజేపీ పార్టీలకు శిక్ష తప్పదని హెచ్చరించారు.



## రామగుండం సీపీని కలిసిన సెక్యూరిటీ జీఎం..

**గోదావరిఖని, మార్చి 16, (జనంసాక్షి) :**
సింగరేణి సెక్యూరిటీ జీఎం బీఆర్ దీక్షితులు రామగుండం పోలీస్ కమిషనర్ శ్రీనివాసులును మర్యాదపూర్వకంగా శనివారం కలిశారు.ముందుగా సీపీ శ్రీనివాసులకు దీక్షితులు బోకే ఇచ్చి సన్మానం చేశారు.అనంతరం సింగరేణికి సంబంధించి పలు విషయాలు చర్చించారు.అదే విధంగా సింగరేణి ఆస్తులు కాపాడటానికి సింగరేణికి సహకరించాలని సీపీని దీక్షితులు కోరారు.కార్యక్రమంలో ఎస్ ఓటు సెక్యూరిటీ వేణుమాధవ్, ఆర్జీ-వన్ ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ వీరారెడ్డి,శ్రీరాంపూర్ ఏరియా ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ మురలీకృష్ణ పాల్గొన్నారు.



## మంత్రి శ్రీధర్ బాబు ని కలిసిన తండా మాజి ఉప సర్పంచ్

**మంథని, (జనంసాక్షి) :**
రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబును మంథని నియోజక వర్గం పరిధిలోని పాలకుర్తి మండలం బామ్లా నాయక్ తాజా మాజీ ఉపసర్పంచ్ జ్యోతి శంకర్ డిసిసి ప్రధాన కార్యదర్శి సూర సమ్మయ్య ఆధ్వర్యంలో కలిసి బామ్లా నాయక్ తండా సమస్యలు రాజీవ్ తండా లో ఇండ్లకు పట్టాలు ఇవ్వాలని కోరడం జరిగింది. దీనిపై మంత్రి శ్రీధర్ బాబు సానుకూలంగా స్పందించినట్లు శంకర్ నాయక్ ఈ సందర్భంగా తెలిపారు.



# ప్రజా ప్రయోజనం కోసం సేవ చేయాలి

**ఎం.పీ.డీ.వో భూక్య యాదగిరి**

**సైదాపూర్, మార్చి 16 (జనంసాక్షి) :**
మండలంలోని లస్మమన్నపల్లి గ్రామంలో వి.ఎస్.ఆర్ డిగ్రీ కళాశాల విద్యార్థులు ఏర్పాటు చేసిన ఎన్ ఎస్ ఎస్ వేసవి కాల ప్రత్యేక సేవా శిబిరము శనివారము ముగిసింది.ఈ సందర్భంగా ఆయన ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ఎన్ ఎస్ ఎస్ వాలంటర్లు సేవా దృక్పధము కలిగి ఉండి సమాజమే ప్రధానముగా సేవ చేయాలని అన్నారు. సమాజంలో ఉన్నటువంటి సమస్యలను గుర్తించి వాటిని తొలగించే బాధ్యత ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్ల పైన ఉన్నదని గుర్తు చేశారు. క్రమశిక్షణతో చేసిన పనికి గుర్తింపు ఉంటుందని, క్రమశిక్షణ ఉన్నచోటనే డెవలప్మెంట్ ఉంటుందని అన్నారు,మానవతా దృక్పథంతో సమాజంలో ఉన్నటువంటి సమస్యలను తొలగించి సామాజిక అభివృద్ధికి దోహదపడాలని వారు ఈ సందర్భంగా గుర్తు చేశారు.. సమాజ అభివృద్ధికి ఈ సందర్భంగా పంచ సూత్రాలను విద్యార్థులకు వివరించారు,జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ రామ్మోహన్ మాట్లాడుతూ. ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు జీవిత నైపుణ్యాలను నేర్చుకొని ధైర్యంతో సమాజానికి సేవ చేయాలని అన్నారు.ప్రముఖ కాలమిస్ట్, జర్నలిస్ట్ ఎడమ శ్రీనివాస్ రెడ్డి వాలంటీర్లను ఉద్దేశించి మాట్లాడుతూ మారుతున్న పరిస్థితులకు అనుకూలంగా విద్యార్థులు మారి సమాజాన్ని హేతుబద్ధంగా మార్చాలని వాలంటీర్లకు గుర్తు చేశారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి వి యన్ హనుమ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు విస్తృతం చేసుకొని సమాజాన్ని అధ్యయనం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ గాజుల శ్రీలక్ష్మి, ప్రోగ్రాం ఆఫీసర్ గబ్బేటి తిరుపతి, తాజా మాజీ సర్పంచ్ కాయిత రాములు సింగిల్ విండో డైరెక్టర్ రామ్ రెడ్డి, గ్రామ పెద్దలు మాతంగి వెంకటయ్య, పోల్సాని రాంరెడ్డి, లతోపాటు కోఆర్డినేటర్ మాడుగుల అశోక్ ,పోతిరెడ్డి హరీష్ ,కోమల అధ్యాపకులు తాళ్లపల్లి అజయ్,రజిత, గాజుల శారద , విజయ్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.




# అవినీతి సొమ్ముతో అడ్డంగా దొరికిపోయిన మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్

**అవినీతి కంపుతో నిండిపోయిన బిఆర్ఎస్ పార్టీ..**

**కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటి రెడ్డి పద్మాకర్ రెడ్డి..**

**అవినీతి సొమ్ముకు నిలయంగా మారిన ప్రతిమా మల్టీప్లెక్స్ అనుమతులను రద్దుచేసి**

**ఆ హెూటలను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలి..**

**కరీంనగర్ బ్యూరో, మార్చి 16 (జనంసాక్షి) :**
మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్ కు చెందిన నగరంలోని ప్రతిమ మల్టీప్లెక్స్ హెూటల్లో పోలీసులు జరిపిన దాడుల్లో 6 కోట్ల 68 లక్షల అవినీతి సొమ్ము బయటపడిన విషయమై స్పందిస్తూ కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మకర్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ బీసీ సెల్ అధ్యక్షులు పులి ఆంజనేయులు గౌడ్ శనివారం రోజు నగరంలోని ప్రెస్ భవన్లో పత్రిక విలేకరుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. శనివారం రోజు ఎన్నికల కోడ్ రాబోతుందని సమాచారంతోనే 9 ఏళ్ల టిఆర్ఎస్ (బిఆర్ఎస్) పాలనలో ల్యాండ్ మాఫియా, మైనింగ్ మాఫియా, వైన్ మాఫియా తో అడ్డగోలుగా సంపాదించిన అవినీతి సొమ్మును బిఆర్ఎస్ నేత మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ ప్రతిమ మల్టీప్లెక్స్ లో దాచిపెట్టడం జరిగిందని సోమవారం రోజు పోలీసులు జరిపిన దాడుల్లో కట్టలు కట్టలుగా బయటపడిన అవినీతి సొమ్ముతో వినోద్ కుమార్ కరీంనగర్ ప్రజల ముందు దోషిగా నిలబడ్డారని, కెసిఆర్ కుటుంబం అవినీతి డిఎన్ఏ తో జీర్ణించుకుపోయిందని అవినీతి సొమ్ముతో దొరికిపోయిన వినోద్ కుమార్ ఇప్పుడు ఏ ముఖం పెట్టుకొని కరీంనగర్ ప్రజలను ఓట్లు అడుగుతారని ప్రశ్నిస్తున్నామన్నారు. రాబోయే ఎన్నికల్లో మద్యం, నగదు పంచి ఓట్లు దండుకోవాలనే దురుద్దేశంతోనే వినోద్ కుమార్ కోట్ల రూపాయలను దాచి పెట్టడం జరిగిందని, ఈ ఒక్క చోటే ఆరు కోట్ల రూపాయలు దొరికితే రాష్ట్రం మొత్తంలో బిఆర్ఎస్ పార్టీ నేతలకు సంబంధించిన వ్యాపార సంస్థల్లో సోదా చేస్తే ఎన్ని లక్షల కోట్ల రూపాయలు బయటపడతాయో తెలంగాణ ప్రజలు గుర్తించాలని ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో అవినీతి కంపుతో నిండిపోయిన బిఆర్ఎస్ పార్టీని చిత్తుగా ఓడించిన రాష్ట్ర ప్రజలు రేపు రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీని భూస్థాపితం చేసి ఆ పార్టీ అవినీతిపరులను ఈ రాష్ట్రం నుండి తరిమికొట్టాలని తెలంగాణ సమాజాన్ని కోరుతూ ఆర్టీసీ స్థలంలో నిర్మించబడిన అవినీతి సొమ్ముకు నిలయంగా మారిన ప్రతిమ మల్టీప్లెక్స్ హెూటల్ అనుమతులను రద్దు చేసి ఆ స్థలాన్ని స్వాధీనం చేసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని పత్రిక ముఖంగా డిమాండ్ చేస్తున్నాం అని తెలిపారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు రహమత్ హుస్సేన్, నూనె గోపాల్ రెడ్డి, కంకణాల అనిల్ కుమార్, రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ లక్ష్మి మహేశ్వర చారిటబుల్ ట్రస్ట్ రజనీ ఫెర్టిలిటి సెంటర్ కరీంనగర్ ఆధ్వర్యంలో

# ఉచిత ఐవిఎఫ్ కి లక్కీడ్రా లో 10 మంది దంపతుల ఎంపిక

**కరీంనగర్ బ్యూరో, మార్చి 16 (జనంసాక్షి) :**
శ్రీలక్ష్మి మహేశ్వర చారిటబుల్ ట్రస్ట్ రజనీ ఫెర్టిలిటీ సెంటర్, కరీంనగర్ వారి సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత ఐవిఎఫ్ క్యాంపు కి సంబంధించిన లక్కీ డ్రా ను నిర్వహించడం జరిగింది. ఈ లక్కీ డ్రా కి ముఖ్య అతిథిగా ప్రముఖ యూ ట్యూబ్ సెలిబ్రిటీ మై విలేజ్ షో ఫేం గంగవ్వ హాజరై పది మంది దంపతులను ఎపిక చేశారు. ఈ కార్యక్రమంలో రెనే హాస్పిటల్ చైర్మన్ ప్రో.డా.బంగారి స్వామి మాట్లాడుతూ... నేడు సమాజంలో ప్రధానంగా ఎదుర్కొంటున్న సమస్య సంతానలేమి అని ఆరోగ్యకరమైన అలవాట్లు, ప్రతి రోజూ కనీస వ్యాయామం చేయడం సరైన ఆహారపు అలవాట్ల ద్వారా సంతాన సమస్యలు రాకుండా కాపాడుకోవచ్చని అన్నారు. ప్రతీ సంవత్సరం తన తల్లి గారైన కీ.శే.బంగారి లక్ష్మీ జ్ఞాపకార్థం చేపట్టే సేవా కార్యక్రమాలలో భాగంగా ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఐవిఎఫ్ వైద్యురాలు డా.బంగారి రజనీ ప్రియదర్శిని మాట్లాడుతూ... పిల్లలు కలగపోవడానికి దంపతులు ఇద్దరి ప్రమేయం ఉంటుందని దీనికి కేవలం స్త్రీని మాత్రమే బాధ్యురాలిని చేయొద్దని సరైన వయస్సులో పెళ్లి, సరైన వయస్సులో పిల్లల్ని కనడం ఎంతో అవసరమని అన్నారు. భవిష్యత్ లో ఎలాంటి ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించడం తో పాటు ముఖ్యంగా సంతానలేమి సమస్యలకు గురి కాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి అవగాహన శిబిరాలు నిర్వహించడం ద్వారా ప్రజల్లో చైతన్యం కలిగించే విధంగా కార్యక్రమాలు చేపడుతామని అన్నారు. ఈ సమావేశంలో యూ ట్యూబ్ ఫేం గంగవ్వ మాట్లాడుతూ... పిల్లలు కాని దంపతులు ముఖ్యంగా మూఢ నమ్మకాల జోలికి పోకుండా సరైన సమయంలో వైద్యులను సంప్రదించి చికిత్స పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ మెడికల్ సూపరింటెండెంట్ డా.రవీంద్రా చారి, జనరల్ మేనేజర్ అరవింద్ రావు లతో పాటు సిబ్బంది, 200 పేషెంట్లు పాల్గొన్నారు.



## ఎన్టీపీసీలో ఎన్సీఎస్సీ సమీక్ష సమావేశం..

**గోదావరిఖని, మార్చి 16, (జనంసాక్షి) :**
రామగుండం-ఎన్టీపీసీలో ఎన్సీఎస్సీ సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. శనివారం ఏర్పాటు చేసిన సమావేశానికి ఢిల్లీ నుంచి ఎన్సీఎస్సీ సభ్యులు వడ్డేపల్లి రాంచందర్, హైదరాబాద్ ఎన్సీఎస్సీ డైరెక్టర్ సునీల్కుమార్బాబు హాజరయ్యారు.సమావేశంలో ఎస్సీ కమ్యూనిటీ రిజర్వేషన్ల అమలును సమీక్షించారు.అనేక ముఖ్యమైన అంశాలు చర్చించామని ఎన్టీపీసీ ఎగ్జిక్యూటీవ్ డైరెక్టర్ కేదార్ రంజన్ పాండు తెలిపారు.ఎస్సీ కమ్యూనిటీకి సంబంధించిన ప్రాంతాలలో క్రియాశీలకంగా వ్యవహరిస్తామని హామీ ఇచ్చారు.సమీక్షా సమావేశంలో జీఎంలు, ఏజీఎంలు, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



## ముదిరాజ్ కార్పొరేషన్ ఏర్పాటు హర్షనీయం..

**- ఆర్టీఐ రాష్ట్ర ప్రధానకార్యదర్శి చంటి ముదిరాజ్..**

**గోదావరిఖని, మార్చి 16, (జనంసాక్షి) :**
తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి సారథ్యంలో జరిగిన కేబినెట్ సమావేశంలో దారిద్ర్య రేఖకు దిగువఉన్న బడుగు,బలహీన వర్గాలకు చెందిన కులాలను గుర్తిస్తు ఆర్థిక ఎదుగుదలకు ప్రత్యేక కార్పొరేషన్లు ఏర్పాటు చేయడం గర్వించదగ్గ విషయమని ఆర్టీఐ రాష్ట్ర ప్రధానకార్యదర్శి చంటి ముదిరాజ్ తెలిపారు.శనివారం హైదరాబాద్లో మీడియా సమావేశంలో మాట్లాడుతూ మొదటిసారిగ ముదిరాజ్ల అభివృద్ధికి ప్రత్యేకమైన కార్పోరేషన్ ఏర్పాటు చేయడం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ముదిరాజ్ కులబందువుల తరపున అభినందనలు తెలిపారు.ఇందుకు సహకరించిన మంత్రి వర్గానికి, బిసి శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్గౌడ్కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



## ఒలంపియాడ్లో సత్తాచూపిన విద్యార్థులు..

**గోదావరిఖని, మార్చి 16, (జనంసాక్షి) :**
రామగుండం పారి శ్రామిక ప్రాంతంలోని ఆర్ఎఫ్సిఎల్ టౌన్షిప్లోని శ్రీచైతన్య సీబీఎస్సీ పాఠశాల విద్యార్థులు ఒలంపియాడ్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు.80 మంది విద్యార్థులు బంగారు పథకాలు, 26 మంది విద్యార్థులు ప్రోత్సాహ బహుమతులు సాధించారని పాఠశాల ప్రిన్సిపల్ రవికాంత్ తెలిపారు.మొదటి బహుమతి ఏడవ తరగతి విద్యార్థి ఎ.ఆద్య, రెండవ బహుమతి 9వ తరగతి విద్యార్థి ఎ.సంజన, మూడవ బహుమతి మూడవ తరగతి విద్యార్థి అభ్యుదయసింగ్, నాలుగవ బహుమతి మూడవ తరగతి జి.కార్తీక్,ఐదవ బహుమతి ఆరవ తరగతి విద్యార్థి డి.ధీరజ్, ఎనిమిదవ తరగతి వి.నాగసిరి బహుమతులు సాధించారని పాఠశాల ప్రిన్సిపాల్ తెలిపారు.ఇంతటి విజయాన్ని సాధించడానికి కృషిచేసిన ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులను ప్రిన్సిపల్ అభినందించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపల్ స్రవంతి, డీన్ రమేష్, ఏవో సాయి, ఒలంపి యాడ్ బాధ్యులు ప్రశాంతి, సౌజన్య, అధ్యాపక బృందం పాల్గొన్నారు.



# పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ డబ్బుతో గెలవాలని చూస్తోంది

**బీఆర్ఎస్,బీజేపీ ఒక్కడు కాదని నమ్మించేందుకే కవిత అరెస్ట్..**

**రాష్ట్రన్ని దోచుకొని పక్క రాష్టాల్లో పార్టీ ఆఫీస్లు పెట్టారు..**

**బిజెపి మతం పేరిట రాజకీయం చేస్తుంది..**

**రాష్ట్రంలో అత్యధిక స్థానాలను కాంగ్రెస్ పార్టీ గెలుస్తుంది..**

**ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్..**

**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి మార్చి 16 (జనంసాక్షి):**
గత తొమ్మిదిన్నర సంవత్సరాల బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో దోచుకున్న డబ్బుతో రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ గెలవాలని చూస్తుందని, దానికి నిదర్శనమే కరీంనగర్లోని ప్రతిమ మల్టీఫ్లెక్స్ లో దొరికిన రూ 6 కోట్ల 67 లక్షలని ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు..శనివారం ఆయన స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ గత తొమ్మిదిన్నర సంవత్సరాలుగా మేం చేస్తున్న ఆరోపణలను నిజం అవుతున్నాయన్నరు. పార్లమెంట్ ఎన్నికల కోడ్ రాకముందే బీఆర్ఎస్ పార్టీకి చెందిన ప్రజా ప్రతినిధి డబ్బు పట్టుబడడం దానికి నిదర్శనమన్నారు.కరీంనగర్ ప్రతిమ మల్టిఫ్లెక్స్ లో దొరికిన రూ 6 కోట్ల 67 లక్షల డబ్బు ఎవరివివని అయన ప్రశ్నించారు.ఎన్నికలు షెడ్యూల్ రాకముందే విచ్చల విడిగా డబ్బుల పంపిణీ చేసేందుకు బిఅర్ఎస్ నేతలు ప్లాన్ చేస్తున్నారని ఆరోపించారు.కరీంనగర్లో ఆర్టీసి స్థలంను లీజు కు తీసుకొని ప్రతిమ మల్టిఫ్లెక్సీ కట్టారని అవి ఎవరివో ప్రజలందరికీ తెలుసన్నారు. మల్టీఫ్లెక్స్ లోని సెల్లార్లో ఆయిల్ కటన్ డబ్బాల్లో డబ్బులను ప్యాక్ చేశారని కాలేశ్వరంలో దోచుకున్న డబ్బుతో గెలువలని చూస్తున్నారని, కాలేశ్వరం ప్రాజెక్టును వారు కామదేనుగా మార్చుకున్నారన్నారు.
గత ఎన్నికలలో ప్రజలు బీఆర్ఎస్ కి కర్రు కాల్చి వాత పెట్టారని, కానీ మళ్ళీ తొమ్మిదిన్నర ఏళ్లలో సంపాదించినా డబ్బులు పంచి మళ్ళీ గెలవాలని చూస్తుందన్నారు.బిఅర్ఎస్ నేతలు ఎన్ని కుట్రాలు చేసిన రాష్ట్ర ప్రజలు తిరస్కరిస్తారని, రాష్ట్రంలో బిఅర్ఎస్ కాలం చెల్లిందని అందులో మిగిలేది కేసీఅర్, కెటిఆర్, హరీష్,కవిత,సంతోష్ మాత్రమే అన్నారు.తెలంగాణ రాష్ట్రంలో బతుకమ్మను కవితనే కనిపెట్టినట్లు చేసిందని, అధికారంలో ఉన్నపుడు జ్యోతి రావు పూలే, అంబేద్కర్ జయంతి,వర్ధంతిలకు కెసిఆర్ ఏనాడు కూడా పూల మాలాలు వేయలేదన్నారు.అంబేద్కర్ జయంతికి పూల మాల వెయ్యని వారు అసెంబ్లీలో జ్యోతి రావు పూలే విగ్రహం పెట్టామనడం విడ్డురంగా ఉంది, వారి పేరితో రాజకీయం చేస్తున్నారన్నరు.ఓ మహిళ అయి ఉండి మద్యం కుంభ కోణంలో ఇరుక్కోవడం సిగ్గు చేటున్నారు.బీజెపీ, బిఅర్ఎస్ రెండు ఒక్కటి కాదని చెప్పడానికి మాత్రమే శుక్రవారం కవిత అరెస్ట్ డ్రామా అన్నారు.లోక్ సభ ఎన్నికల కోసమే బీజెపీ, బిఅర్ఎస్ డ్రామాలని, బీజెపీ, బిఅర్ఎస్ డ్రామాలు ప్రజలు గమనిస్తున్నారన్నారు.కవిత అరెస్ట్ గత ఏడాది అక్టోబర్ కావాలి కానీ బీజెపీ, బిఅర్ఎస్ ఒక్కటే అని ప్రజలు అనుకుంటున్నారని గతంలో బీజెపీ నేతలే ఆరోపించారన్నారు.బిఅర్ఎస్ తో తమకు మిలకథ్ లేదు అని చెప్పడానికే బీజెపీ కవితను అరెస్ట్ చేసిందని, బీజెపీ, బిఅర్ఎస్ ఎన్ని డ్రామాలు చేసిన ప్రజలు నమ్మే పరిస్థితిలోలేరన్నారు.రాష్ట్ర ప్రజయోజనాల పైన బీఅర్ఏస్ కి ఏ మాత్రం చిత్త శుద్ధి లేదని గతంలో ప్రధానిని కలిసిన కేసీఅర్ సాధించింది ఎం లేదని,కేవలం కెటిఆర్, కవితల కేసుల మాఫీ కోసమే మోడీని కేసీఅర్ కలిశారని, కానీ ప్రజల సంక్షేమం కోసం కాదన్నరు.తెలంగాణ రాష్ట్రన్ని దోచుకొని పక్క రాష్టాల్లో పార్టీ ఆఫీస్లు పెట్టారని, ఇక్కడి రైతులు చనిపోతే వారిని పట్టించుకోకుండా పక్కా రాష్ట్రాల్లోని రైతులకు డబ్బును పంచిపెట్టారన్నారు.బీజేపీ మతం పేరిట రాజకీయం చేస్తుందని, దేశంలో నరేంద్ర మోడీ కాల పరిమితి ముగిసిందన్నారు. కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు ప్రజలు కాంగ్రెస్ పార్టీని కోరుకుంటున్నారని, తెలంగాణ రాష్ట్రంలో పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తున్న కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పట్ల ప్రజలు విశ్వాసంతో ఉన్నారన్నారు.రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అత్యధిక స్థానాలను గెలుస్తుందన్నారు.రాష్ట్రంలో ఎక్కువ స్థానాలు కాంగ్రెస్ కి వస్తాయని ఇప్పటికే పలు సర్వేలు స్పష్టం చేసాయన్నారు. ఆయన వెంట మున్సిపల్ వైస్ చైర్మన్ బింగి మహేష్ కౌన్సిలర్ ఇప్పపుల అజయ్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సాగరం వెంకటస్వామి నాయకులు చిలుక రమేష్, పుల్కం రాజు, కూరగాయల శ్రీశైలం, గూడూరి మధు, సుమంత్ రెడ్డి, కనికర రాకేష్, తోట లహరి, వకులాభరణం శ్రీనివాస్ లతోపాటు పలువురు పాల్గొన్నారు.



# ఐపీఎల్ 2024లోకి 'అన్‌సోల్డ్' స్టీవ్ స్మిత్..



గతేడాది డిసెంబర్‌లో జరిగిన ఇండియన్ ప్రిమియర్ లీగ్ (ఐపీఎల్) 2024 వేలంలో ఆస్ట్రేలియా స్టార్ బ్యాటర్ స్టీవ్ స్మిత్ అన్‌సోల్డ్‌గా మిగిలిన విషయం తెలిసిందే. రూ.2 కోట్ల కనీస ధరతో వేలంలోకి వచ్చిన స్మిత్‌ను కొనేందుకు ఏ ఫ్రాంచైజీ ఆసక్తి చూపలేదు. అయితే వేలంలో అన్‌సోల్డ్‌గా ఉన్న స్మిత్.. ఐపీఎల్ 2024లోకి ఎంట్రీ ఇస్తున్నాడు. ఈ సీజన్‌లో అతడు బ్యాటర్‌గా బరిలోకి దిగడం లేదు.. కామెంటెటర్‌గా వ్యవహరించనున్నాడు. ఇంగ్లీష్ కవరేజ్ కోసం వ్యాఖ్యాతల జాబితాను స్టార్ స్పోర్ట్స్ ఈరోజు ప్రకటించింది. ఇందులో స్టీవ్ స్మిత్ పేరు కూడా ఉంది. స్టీవ్ సహా ఎందరో మాజీలు కామెంటెటర్‌గా వ్యవహరించనున్నారు. స్మిత్, బ్రాడ్, స్టెయిన్, కల్లిస్, మూడీ, కాలింగ్‌వుడ్, గవాస్కర్, లారా, రవిశాస్త్రి, హేడెన్, పీటర్సన్, క్లార్క్, మంజ్రేకర్, ఫించ్, బిషప్, నైట్, కటిచ్, మారిసన్, మోరిస్, బద్రీ, కేటీ, స్వాన్, దీప్ దాస్‌గుప్తా, భోవాగ్వాలే , అంజుమ్, మురళీ కార్తీక్, రామన్, రోహన్, గంగా, హెూవార్డ్, జెర్మనోస్‌లు ఇంగ్లీష్ వ్యాఖ్యానం చేయనున్నారు. టీమిండియా మాజీ క్రికెటర్ అంబటి రాయుడు కూడా కామెంటెటర్‌గా వ్యవహరించనున్నాడు. తెలుగు కోసం రాయుడు వ్యాఖ్యానం చేయనున్నాడు. రాయుడు గతేది ఐపీఎల్‌కు రిటైర్మెంట్ ప్రకటించిన విషయం తెలిసిందే. మిథాలీ రాజ్, ఎంఎస్కే ప్రసాద్, వేణుగోపాల్ రావు కూడా తెలుగు కామెంటరీ చేయనున్నారు. పలు భాషల కోసం మాజీలు వ్యాఖ్యానం చేయనున్నారు. ఇందుకు సంబందించిన జాబితాను స్టార్ స్పోర్ట్స్ తమ సోషల్ మీడియాలో పోస్ట్ చేసింది. ఐపీఎల్ 2024 మార్చి 22 నుంచి ఆరంభం అవుతున్న విషయం తెలిసిందే.

# మరో రికార్డుకు ఒకే ఒక్క అడుగుదూరంలో విరాట్ కోహ్లీ



ఇండియన్ ప్రీమియర్ లీగ్ 17వ ఎడిషన్ మార్చి 22న డిఫెండింగ్ ఛాంపియన్స్ చెన్నై సూపర్ కింగ్స్ వర్సెస్ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్లు చెన్నైలోని MA చిదంబరం స్టేడియంలో తలపడనున్నాయి. దీంతో జనవరిలో ఆఫ్ఘనిస్థాన్‌తో జరిగిన మూడో టీ20 తర్వాత విరాట్ కోహ్లి తొలిసారి క్రికెట్ యాక్షన్‌కు తిరిగి వచ్చేందుకు సిద్ధమయ్యాడు. ఐపీఎల్‌లో కోహ్లి ఇప్పటికే ఎన్నో రికార్డులు సృష్టించాడు. 17వ ఎడిషన్‌లో కూడా భారీ మైలురాయిని సాధించేందుకు సిద్ధంగా ఉన్నాడు. విరాట్ కోహ్లి ప్రస్తుతం ఐపీఎల్ కెరీర్‌లో 50 అర్ధ సెంచరీలు చేశాడు. అతను ఇప్పుడు లీగ్ చరిత్రలో పంజాబ్ కింగ్స్ కెప్టెన్ శిఖర్ ధావన్‌తో కలిసి అత్యధికంగా ఆడిన భారత ఆటగాడిగా నిలిచాడు. ప్రస్తుతం, CSKతో జరిగే తొలి మ్యాచ్‌లో విరాట్ కోహ్లి కేవలం ఒక అర్ధ సెంచరీ సాధించగలిగితే, అతను IPL చరిత్రలో అత్యధిక అర్ధ సెంచరీ సాధించిన భారత ఆటగాడిగా అవుతాడు. కోహ్లి తన అర్ధ సెంచరీల సంఖ్యను 51కి చేర్చుకుంటాడు. ఐపీఎల్ చరిత్రలో అత్యధిక అర్ధశతకాలు సాధించిన భారతీయుల జాబితాను ఓసారి చూద్దాం. విరాట్ కోహ్లి- 50, శిఖర్ ధావన్- 50, రోహిత్ శర్మ- 42, సురేశ్ రైనా- 39, గౌతమ్ గంభీర్- 36. ఓవరాల్‌గా విరాట్ కోహ్లి ఈ జాబితాలో రెండో స్థానంలో ఉన్నాడు. ఐపీఎల్‌లో అత్యధిక అర్ధ సెంచరీలు చేసిన డేవిడ్ వార్నర్ (61) రికార్డును బద్దలు కొట్టాలంటే కోహ్లికి మరో 12 అర్ధ సెంచరీలు కావాలి. ఐపీఎల్ చరిత్రలో అత్యధిక హాఫ్ సెంచరీలు చేసిన బ్యాట్స్‌మెన్లు డేవిడ్ వార్నర్- 61, విరాట్ కోహ్లి- 50, శిఖర్ ధావన్- 50, రోహిత్ శర్మ- 42, ఏబీ డివిలియర్స్- 40.

ఐపీఎల్ చరిత్రలో అత్యధిక పరుగులు చేసిన ఆటగాడిగా కూడా విరాట్ కోహ్లి రికార్డు సృష్టించాడు. మెగా టోర్నీ చరిత్రలో 7263 పరుగులు చేసి, ఐపీఎల్‌లో 7,000 పరుగుల మార్కును దాటిన ఏకైక బ్యాట్స్‌మెన్‌గా నిలిచాడు. ఐపీఎల్ చరిత్రలో 7 సెంచరీలతో అత్యధిక సెంచరీలు సాధించిన ఆటగాడిగా కోహ్లి రికార్డు సృష్టించాడు.

ఐపీఎల్ 2016లో, విరాట్ కోహ్లి 973 పరుగులు చేసి ఆరెంజ్ క్యాప్ గెలుచుకున్నాడు. అలా చేయడం ద్వారా, అతను ఒకే %ఞూా% సీజన్‌లో అత్యధిక పరుగులు చేసిన రికార్డును సృష్టించాడు. అది నేటికీ అలాగే నిలిచి ఉంది. బ్యాట్‌తో కోహ్లి వ్యక్తిగత విజయాలు ఆకట్టుకుంటున్నప్పటికీ, 16 ఏళ్ల వ్యవధిలో బెంగళూరు జట్టు ఒక్క ఐపీఎల్ ట్రోఫీని కూడా గెలుచుకోలేకపోయింది.



# రోహిత్ శర్మ గొప్ప లీడర్..

- కెప్టెన్సీ నుంచి తొలగించడం షాక్‌కు గురి చేసుంటుంది!
- భారత మాజీ క్రికెటర్ హర్భజన్ సింగ్

ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) 2024 మరో 7 రోజుల్లో ప్రారంభం కానుంది. మార్చి 22న టోర్నీ మొదటి మ్యాచ్ చెపాక్‌లోని ఎంఏ చిదంబరం స్టేడియంలో చెన్నై సూపర్ కింగ్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు మధ్య జరగనుంది. ఇక మార్చి 24న గుజరాత్ టైటాన్స్‌తో ముంబై ఇండియన్స్ తలపడనుంది. అయితే ఈ సీజన్‌లో ముంబై జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరించిన రోహిత్ శర్మ ఎలా ఆడతాడు?, ఐదుసార్లు ఛాంపియన్ అయిన జట్టును కొత్త నాయకుడు హార్దిక్ పాండ్యా ఎలా నడిపిస్తాడు? అనేది ఇప్పుడు సోషల్ మీడియాలో చర్చ జరుగుతోంది. ముంబై నిర్ణయంపై తాజాగా భారత మాజీ క్రికెటర్ హర్భజన్ సింగ్ స్పందించాడు. రోహిత్ శర్మ ఛాంపియన్ ప్లేయర్ అని, గొప్ప లీడర్ అని హర్భజన్ సింగ్ ప్రశంసించాడు. ఒక్కసారిగా కెప్టెన్సీ నుంచి తొలగించడం రోహిత్‌ను దిగ్భ్రాంతికి గురి చేసి ఉంటుందన్నాడు. స్టార్ స్పోర్ట్స్‌లో ఐపీఎల్ డైలీ షోలో హర్భజన్ మాట్లాడుతూ... 'రోహిత్ శర్మ ఛాంపియన్ ప్లేయర్, గొప్ప లీడర్. ముంబైని అతడు ఐదు సార్లు విజేతగా నిలిపాడు. భారత జట్టుకు అద్భుత విజయాలు అందించాడు. ఒక్కసారిగా కెప్టెన్సీ నుంచి తొలగించడం అతడిని దిగ్భ్రాంతికి గురి చేసి ఉంటుంది. భవిష్యత్తు కోసం ముంబై ఆ నిర్ణయం తీసుకొని ఉండొచ్చు' అని అన్నాడు. 'ముంబై జట్టు విజయాల్లో తప్పకుండా రోహిత్ శర్మ భాగస్వామ్యం అవుతాడని ఆశిస్తున్నా. రోహిత్ ఓ సాధారణ ప్లేయర్‌గా ముంబై జట్టులోకి అడుగు పెట్టి.. గొప్ప నాయకుడిగా ఎదిగాడు. తన కెప్టెన్సీ సామర్థ్యం గురించి ప్రతి ఒక్కరికీ తెలుసు. అయితే సడెన్‌గా ముంబై ఈ నిర్ణయం ఎందుకు తీసుకుందో తెలియదు కానీ భవిష్యత్తులో మెరుగైన పనితీరు కోసం మార్పు చేసి ఉండొచ్చు. గుజరాత్ టైటాన్స్‌ను తొలి సీజన్‌లోనే ఛాంపియన్‌గా నిలిపిన హార్దిక్ పాండ్యాను కెప్టెన్‌గా ఎంపిక చేసుకుంది. ఆల్‌రౌండ్ ప్రదర్శనతో అతడు జట్టుకు అదనపు బలం చేకూరుస్తాడు. నాయకత్వ లక్షణాలను అందిపుచ్చుకోవడంలో హార్దిక్ ముందున్నాడు' అని హర్భజన్ పేర్కొన్నాడు.



# ప్రారంభ మ్యాచ్‌లకు దూరం కానున్న మతిష్ పతిరానా

ఇండియన్ ప్రీమియర్ లీగ్ సీజన్ ప్రారంభం కాకముందే, చెన్నై సూపర్ కింగ్స్ జట్టులో కొత్త ఆందోళన మొదలైంది. ఈ సీజన్ ఐపీఎల్ ప్రారంభ మ్యాచ్‌లకు జట్టులోని ప్రముఖ ఫాస్ట్ బౌలర్ అందుబాటులో ఉండడు. మరోవైపు, చెన్నై ఓపెనర్ కూడా మ్యాచ్‌ల మొదటి అర్ధభాగానికి దూరం కానున్నాడు. ఐపీఎల్ ప్రారంభం కాకముందే, డిఫెండింగ్ ఛాంపియన్ చెన్నై సూపర్ కింగ్స్ ఒకదాని తర్వాత ఒకటి షాక్‌లను ఎదుర్కొంటోంది. టోర్నీ ప్రారంభానికి ఇంకా రెండ్రోజులు మిగిలి ఉండగానే సీఎస్కే కీలక పేసర్ మతిష్ పతిరానా గాయపడ్డాడు.గాయం కారణంగా బంగ్లాదేశ్‌తో జరిగే వన్డే సిరీస్‌కు పతిరానా దూరమయ్యాడు. అయితే, ఐపీఎల్ ప్రారంభం నాటికి అతడు పూర్తిగా కోలుకోలేదని తెలిసింది. అందువల్ల సీఎస్కే జట్టు తొలి కొన్ని మ్యాచ్‌లకు మతిష్ పతిరానా అందుబాటులో లేకపోవడం ఖాయమైంది. అంతకుముందు, చెన్నై ఓపెనర్ డెవాన్ కాన్వే గాయపడ్డాడు. ఎడమ బొటన వేలికి గాయం కావడంతో అతను మే వరకు ఆటకు దూరంగా ఉంటాడని సమాచారం. అందువల్ల, ఈసారి ఐపీఎల్ మొదటి అర్ధభాగానికి కాన్వే అందుబాటులో ఉండడు. సీఎస్కే జట్టులో అగ్రగామి పేసర్‌గా ఉన్న మతిషా పతిరనా కూడా గాయపడ్డాడని, అతను కూడా ఓపెనింగ్ మ్యాచ్‌లకు అందుబాటులో ఉండడని చెన్నై సూపర్ కింగ్స్ జట్టు అధికారి ఒకరు తెలిపారు. ఈసారి ఐపీఎల్ మార్చి 22 నుంచి ప్రారంభం కానుంది. చెన్నైలోని ఎంఏ చిదంబరం స్టేడియంలో జరిగే తొలి మ్యాచ్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, డిఫెండింగ్ ఛాంపియన్ చెన్నై సూపర్ కింగ్స్‌తో తలపడనుంది. చెన్నై సూపర్ కింగ్స్ జట్టు: ఎంఎస్ ధోని (కెప్టెన్), మొయిన్ అలీ, దీపక్ చాహర్, డెవాన్ కాన్వే, తుషార్ దేశ్‌పాండే, శివమ్ దూబే, రుతురాజ్ గైక్వాడ్, రాజవర్ధన్ హంగర్‌గేకర్, రవీంద్ర జడేజా, అజయ్ మండల్, ముఖేష్ చౌదరి, మతిష్ పతిరణ, అజింక్యా రహానే, అజింక్యా , ఎం. , నిశాంత్ సింధు, ప్రశాంత్ సోలంకి, మహేష్ తీక్షన్, రచిన్ రవీంద్ర, శార్దూల్ ఠాకూర్, డారిల్ మిచెల్, సమీర్ రిజ్వీ, ముస్తాఫిజుర్ రెహమాన్, అవనీష్ రావు, రచిన్ రవీంద్ర, శార్దూల్ ఠాకూర్, డారిల్ మిచెల్, సమీర్ రిజ్వీ, అవనీష్ రావు ఆరవెల్లి.

# రష్మికి 4.9 మిలియన్ ఫాలోవర్లు



వారం వారం టీవీ ఛానల్‌లో 'జబర్దస్త్' షోతో ఎందరినో అభిమానులను సంపాదిస్తున్న రష్మి గౌతమ్ సామాజిక మాధ్యమాల్లో కూడా చాలా చురుకుగా ఉంటుంది. ఒక పక్క యాంకరింగ్ చేస్తూనే, మరో పక్క సినిమాల్లోనూ నటిస్తూ ఉంటుంది రష్మి. తన సామాజిక మాధ్యమంలో ఎప్పటికప్పుడు తన తాజా ఫోటోలను పెడుతూ కనువిందు చేస్తూ ఉంటుంది. ఆమెకి స్టైల్ గా ఎలా ఉండాలో బాగా తెలుసనీ, అలాగే ఎటువంటి అవుట్ ఫిట్స్ వేసుకుంటే ఆమె బాగుంటుందో ఆమె అభిమానులు ఆమె ఫోటోలపై వ్యాఖ్యానాలు కూడా పెడుతూ వుంటారు. ఇన్‌స్టాగ్రామ్ లో రష్మికి 4.9 మిలియన్ ఫాలోవర్లు వున్నారంటే ఆమె ఎంత పాపులర్ సెలబ్రెటీనో అర్థం చేసుకోవచ్చు. తన సామాజిక మాధ్యమం ద్వారా పెంపుడు జంతువులకు సపోర్టివ్ గా ఎక్కువగా మాట్లాడుతూ వాటిగురించి ఎంతో తపన పడుతూ ఉంటుంది రష్మి. అలాగే సామాజిక మాధ్యమాల్లో తన గురించి ఎవరైనా ఏమైనా మాట్లాడినా కూడా వెంటనే వాళ్ళకి తగు రీతిలో సమాధానం ఇస్తూ ఉంటుంది. ఆ తరువాత వరసగా చాలా సినిమాలు చేసినా 2015లో వచ్చిన 'గుంటూరు టాకీస్' రష్మికి చాలా మంచి పేరు తీసుకొచ్చింది. సినిమాలోనే కాకుండా టీవీ లో కూడా చాలా షోస్ కి యాంకరింగ్ చేసి ఎంతో పేరు ప్రఖ్యాతులు తెచ్చుకుంది రష్మి. ఇప్పుడు 'జబర్దస్త్' షోకి వ్యాఖ్యాతగా వ్యవహరిస్తోంది, అలాగే 'ఢీ' అనే షో కి కూడా వ్యాఖ్యాతగా చేస్తూ ఎంతోమంది అభిమానుల ప్రేమలను గెలుచుకుంటోంది రష్మి.

## సినిమా




# ఉస్తాద్ భగత్ సింగ్‌పై ఆసక్తికర పోస్ట్



పవన్ కల్యాణ్ కథానాయకుడిగా హరీశ్ శంకర్ రూపొందిస్తున్న చిత్రం 'ఉస్తాద్ భగత్ సింగ్' మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ నిర్మిస్తోంది. ఈ చిత్రాన్ని రెండేళ్ల క్రితమే ప్రకటించారు. అయితే దీనిపై అప్‌డేట్ వచ్చి చాలా రోజులు కావడంతో రకరకాల రూమర్స్ వినిపించాయి. తాజాగా వాటికి చెక్ పెడుతూ నిర్మాణ సంస్థ ఫ్యాన్స్‌లో జోష్ పెంచేలా ఓ పోస్ట్ పెట్టింది. 'ఉస్తాద్ భగత్ సింగ్' నుంచి మీరు ఊహించని అప్‌డేట్ రానుంది. సిద్ధంగా ఉండండి' అని పేర్కొంది. చాలా రోజుల తర్వాత ఈ చిత్రానికి సంబంధించిన అప్‌డేట్ వస్తుందని తెలియడంతో ఫ్యాన్స్ ఖుష్ అవుతున్నారు. 'టీజర్ ఉంటుందా', 'కొత్త పోస్టర్ విడుదల చేస్తారా'

అని రకరకాల కామెంట్స్ పెడుతున్నారు. దీనికి హరీశ్ శంకర్ కూడా రిప్లై ఇస్తూ 'నేనూ ఆసక్తిగా ఎదురుచూస్తున్నా' అని అన్నారు. పవన్ కల్యాణ్ పోలీస్ అధికారిగా కనిపించనున్న ఈ చిత్రంలో ఆయన సరసన శ్రీలీల నటిస్తున్నారు. 'గబ్బర్ సింగ్' తర్వాత పవన్-హరీశ్ శంకర్ కాంబోలో వస్తోన్న పవర్‌ఫుల్ యాక్షన్ ఎంటర్‌టైనర్ కావడంతో దీనిపై అంచనాలు నెలకొన్నాయి. ఇటీవల హరీశ్ శంకర్ ఓ ఇంటర్వ్యూలో పవన్‌కల్యాణ్ గురించి మాట్లాడుతూ.. 'గబ్బర్ సింగ్' సమయంలో ఆయన ఎంత ఎనర్జీతో ఉన్నారో.. ఇప్పటికీ అదే ఎనర్జీతో ఉన్నారు. సినిమా అంచనాలకు మించి ఉంటుంది' అన్నారు. దీంతో ప్రేక్షకుల ఆసక్తి రెట్టింపు అయింది.

# పవన్ ఓజి కొత్త పోస్టర్ విడుదల




టాలీవుడ్ హీరో పవన్ కల్యాణ్ నటిస్తోన్న తాజా చిత్రం 'ఓజీ'. 'సాహో' ఫేం సుజీత్ దర్శకత్వంలో వస్తున్న ఈ చిత్రం సెప్టెంబర్ 27న ప్రేక్షకుల ముందుకురానుంది. జపాన్ బ్యాక్‌డ్రాప్‌లో గ్యాంగ్‌స్టర్ కథాంశంతో ఈ సినిమా సిద్ధమవుతుండగా.. ప్రస్తుతం ఎన్నికల సందర్భంగా మూవీ షూటింగ్ కొన్ని రోజులు వాయిదా పడింది. అయితే ఈ సినిమా నుంచి ఇప్పటికే ఫస్ట్ లుక్‌తో పాటు గ్లింప్స్ విడుదల చేయగా అభిమానులను అలరించిన విషయం తెలిసిందే. తాజాగా ఈ మూవీ నుంచి సంగీత దర్శకుడు తమన్ కొత్త పోస్టర్‌ను పంచుకున్నాడు. ఇక ఈ పోస్టర్‌లో కత్తి పట్టుకుని ప్రత్యర్థులను తెగనరుకుతున్నట్లు పవన్ కనిపిస్తున్నాడు. ఇందులో పవన్ లుక్ చాలా పవర్ ఫుల్‌గా ఉంది. ఇక యాక్షన్ థ్రిల్లర్ నేపథ్యంలో తెరకెక్కుతున్న ఈ సినిమాలో పవన్‌కు జోడీగా ప్రియాంక అరుళ్ మోహన్ నటిస్తుంది. అర్జున్ దాస్, శ్రియా రెడ్డిలు కీలకపాత్రలు పోషిస్తున్నారు. బాలీవుడ్ నటుడు ఇమ్రాన్ హష్మీ ప్రతినాయకుడిగా కనిపించ నున్నాడు. మరోవైపు, పవన్.. క్రిష్ దర్శకత్వంలో 'హరిహర వీరమల్లు', హరీశ్ శంకర్ దర్శకత్వంలో 'ఉస్తాద్ భగత్‌సింగ్' చిత్రాల్లో నటిస్తున్నారు.

# శరవేగంగా ఒసేయ్ అరుంధతి

వెన్నెల కిషోర్, కమల్ కామరాజు, మోనికా చౌహాన్ ప్రధాన పాత్రల్లో రూపొందుతోన్న చిత్రం 'ఒసేయ్ అరుంధతి' విక్రాంత్ కుమార్ దర్శకత్వంలో గూడూరు ప్రణయ్ రెడ్డి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ సినిమా ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలను జరుపుకుంటున్నట్లుగా మేకర్స్ ప్రకటించారు. ఈ విషయం తెలుపుతూ ఓ పోస్టర్ కూడా విడుదల చేశారు. ఈ సందర్భంగా చిత్ర నిర్మాత గూడూరు ప్రణయ్ రెడ్డి మాట్లాడుతూ.. కమల్ కామరాజు, వెన్నెల కిషోర్, మోనికలతో ఫ్యామిలీ కామెడీ థ్రిల్లర్‌గా 'ఒసేయ్ అరుంధతి' సినిమాను నిర్మిస్తుండటం ఆనందంగా ఉంది. సినిమా షూటింగ్ పూర్తయ్యింది. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు జరుగుతున్నాయి. త్వరలోనే సినిమా రిలీజ్ డేట్‌ను ప్రకటిస్తామని తెలిపారు. చిత్ర దర్శకుడు విక్రాంత్ కుమార్ మాట్లాడుతూ.. హైదరాబాద్‌లోని మధ్యతరగతి కుటుంబానికి చెందిన ఇల్లాలు అరుంధతి.. తన పిల్లాడితో పాటు ఇంటి బాధ్యతలను చూసుకుంటూ ఉంటుంది. ఓసారి సత్యనారాయణ స్వామి వత్రం చేయాలని అనుకుంటుంది. అయితే అనుకోకుండా అరుంధతికి ఓ సమస్య వస్తుంది. ఆ సమస్య నుంచి తనని తాను కాపాడుకుంటూ ఇంటి పరువును ఎలా కాపాడుకుంటుందనేదే 'ఒసేయ్ అరుంధతి' సినిమా. థ్రిల్లింగ్ ఎలిమెంట్స్‌తో పాటు కామెడీ ప్రధానంగా సాగే చిత్రమిది. కుటుంబ సమేతంగా చూడదగ్గ చిత్రం. నిర్మాణానంతర కార్యక్రమాలు జరుగుతున్నాయని అన్నారు

# కల్కితో తెలుగులోకి దీపిక ఎంట్రీ



టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇస్తోన్న బాలీవుడ్ భామల్లో దీపికా పదుకొణె ఒకరు. ప్రభాస్ హీరోగా తెరకెక్కుతున్న 'కల్కి 2898 ఏడీ'లో ఆమె హీరోయిన్‌గా ఎంపికైన సంగతి తెలిసిందే. వాస్తవానికి దీపికా కొన్నాళ్ల క్రితమే ఇక్కడి వారిని అలరించాల్సి ఉంది. కానీ, వీలుపడలేదు. ఆ ఫ్లాష్‌బ్యాక్ ఏంటంటే.. 'ప్రేమించుకుందాం రా', 'బావగారూ బాగున్నారా', 'టక్కరి దొంగ', 'శంకర్‌దాదా ఎంబీబీఎస్' తదితర చిత్రాలతో మెప్పించిన దర్శకుడు జయంత్ సి. పరాన్జీ. రణ్‌దీప్, మృదుల జంటగా ఆయన 'లవ్ 4 ఎవర్' చిత్రాన్ని రూపొందించారు. అందులోని ప్రత్యేక గీతంలో దీపికా నటించారు. కారణం తెలియదుగానీ ఆ సినిమా విడుదల కాలేదు. తెలుగు ప్రేక్షకులకు 'హాయ్' చెప్పే అవకాశాన్ని అప్పుడు మిస్సైన ఆమె ఇప్పుడు సిద్ధంగా ఉన్నారు. 'కల్కి 2898ఏడీ' చిత్రం మే 9న విడుదల కానుంది. సైన్స్ ఫిక్షన్ నేపథ్యంలో భారీ బడ్జెట్‌తో దర్శకుడు నాగ్ అశ్విన్ తెరకెక్కిస్తున్న ఈ సినిమాలో అమితాబ్ బచ్చన్, కమల్ హాసన్, దిశా పటానీ కీలక పాత్రలు పోషిస్తున్నారు. తాను కూడా ఈ ప్రాజెక్టులో భాగమైనట్లు రాజేంద్ర ప్రసాద్ ఓ ఈవెంట్‌లో తెలిపారు. మహాభారతంతో మొదలై క్రీస్తుశకం 2898లో పూర్తయ్యే కథతో ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నట్లు ప్రకటించి సినీ ప్రియుల్లో అంచనాలు రెట్టింపు చేశారు డైరెక్టర్. కన్నడ చిత్రం 'ఐశ్వర్య'తో తెరంగేట్రం చేసిన దీపికా 'ఓం శాంతి ఓం'తో బాలీవుడ్‌లో అడుగుపెట్టారు. 'కాక్‌టైల్', 'రేస్ 2', 'చెన్నై ఎక్స్‌ప్రెస్', 'బాజీరావ్ మస్తానీ', 'పఠాన్' వంటి చిత్రాల్లో వైవిధ్య పాత్రలు పోషించి మెప్పించారు. 'బిల్లూ', 'దమ్ మారో దమ్', 'బాంబే టాకీస్', 'రాబ్తా', 'సర్కస్' సినిమాల్లోని స్పెషల్ సాంగ్స్‌లో నటించి అలరించారు. 'కల్కి'తోపాటు 'సింగం అగైన్'తో బిజీగా ఉన్నారామె. సింగం ఫ్రాంఛైజీలో తెరకెక్కుతున్న మూడో సినిమా ఇది. అజయ్ దేవ్‌గణ్ హీరో. వ్యక్తిగతంగా దీపికా అభిమానులకు కొన్ని రోజుల క్రితం శుభవార్త చెప్పారు. తాను తల్లికాబోతున్నట్లు సోషల్ మీడియా వేదికగా ఆనందం వ్యక్తం చేశారు.

# విడుదలకు సిద్ధం అవుతున్న ఫ్యామిలీస్టార్

రౌడీ హీరో విజయ్ దేవరకొండ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం 'ఫ్యామిలీ స్టార్'. గీతగోవిందం సినిమాతో బాక్సాఫీస్‌ను షేక్ చేసిన పరశురాం ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తుండగా.. మృణాళ్ ఠాకూర్ ఈ సినిమాలో హీరోయిన్‌గా నటిస్తుంది. ఈ సినిమా ఏప్రిల్ 5న ప్రేక్షకుల ముందుకు రానున్న విషయం తెలిసిందే. ఇక విడుదల తేదీ దగ్గరపడుతుండటంతో చిత్రయూనిట్ ప్రమోషన్స్ షూరు చేసింది. ఇప్పటికే ఈ సినిమా నుంచి గ్లింప్స్‌తో పాటు టీజర్ విడుదల చేయగా మంచి రెస్పాన్స్ దక్కించుకుంది. ఇదిలావుంటే తాజాగా మూవీ నుంచి మేకర్స్ సాలిడ్ అప్‌డేట్ ఇచ్చారు. ఈ మూవీ షూటింగ్ పూర్తయినట్లు విజయ్ దేవరకొండ తాజాగా సోషల్ మీడియా వేదికగా ప్రకటించాడు. దీనితో పాటు ఒక షార్ట్ వీడియో కూడా పంచుకున్నాడు. ఇక ఈ సినిమాలో కుటుంబ బాగోగులు చూసుకునే ఫ్యామిలీ మ్యాన్‌గా, బయట రౌడీల బెండు తీసే పవర్‌ఫుల్ మ్యాన్‌గా విజయ్ దేవకొండ ఇందులో కనిపించనున్నారు. కూల్ ఫ్యామిలీ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా ప్రేక్షకులను అలరించనున్న ఈ చిత్రానికి గోపీ సుందర్ సంగీతం అందిస్తున్నాడు. శ్రీవెంకటేశ్వర క్రియేషన్స్ పతాకంపై దిల్ రాజు, శిరీష్ నిర్మిస్తుండగా.. ఎస్‌వీసీ బ్యానర్‌లో వస్తున్న 54వ చిత్రమిది.



జనంసాక్షి www.janamsakshi.org
ఆదివారం
17 మార్చి 2024

# ఎన్‌డిఎ నుంచి ఎవరు వెళ్లినా వద్దనలేదు

- తిరిగి వస్తామంటే కాదన లేదు
- టిడిపి కూడా వస్తామంటే కాదనలేదు
- పొత్తులపై స్పష్టం చేసిన అమిత్ షా



**న్యూఢిల్లీ, మార్చి16 (జనంసాక్షి) :** టీడీపీ, జనసేనలు బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయే కూటమిలో చేరాయి. ఏపీలో త్వరలోనే జరగనున్న పార్లమెంటు, అసెంబ్లీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ,- తెలుగు దేశం -జనసేన చేతులు కలిపి పొత్తు పెట్టుకున్న విషయం తెలిసిందే. వచ్చే ఎన్నికల్లో ఈ పార్టీలు సంయుక్తంగా వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పార్టీ వైఎస్సార్ సీపీపై పోటీ చేయనున్నాయి. అయితే.. ఆరు సంవత్సరాలకు పైగానే ఎన్డీయే కూటమికి దూరంగా ఉండడం.. ఇప్పుడు ఎన్నికలకు ముందు బీజేపీతో టీడీపీ చేతులు కలిపి ఎన్డీయేలో చేరికపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఈ సందేహాలకు ఇప్పటి వరకు టీడీపీ అధినేత, మాజీ సీఎం చంద్రబాబు మాత్రమే సమాధానం చెబుతూ వచ్చారు. రాష్ట్రంలో అరాచక పాలనను పారదోలేందుకు, రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు బీజేపీతో చేతులు కలిపామని ఆయన వ్యాఖ్యానిస్తూ వస్తున్నారు. 30 ఏళ్ల వెనక్కి వెళ్లిపోయిన రాష్ట్రం తిరిగి అభివృద్ధి బాటలో నడవాలంటే కేంద్రం సహకారం అవసరమని.. అందుకే బీజేపీతో చేతులు కలిపామని చంద్రబాబు చెప్పారు. అంతేకాదు.. కేంద్రంతో తమకు ఎలాంటి విభేదాలు లేవన్నారు. అయితే..ఈ విషయంపై ఇప్పటి వరకు బీజేపీ నుంచి ఎవరూ స్పందించలేదు. ఇలాంటి సమయంలో అనూహ్యంగా బీజేపీ అగ్రనేత, కేంద్ర హోం మంత్రి అమిత్‌షా తాజాగా ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. చంద్రబాబును మేం ఎన్డీయే కూటమి నుంచి వెళ్లిపోవాలని చెప్పలేదు. ఆయనంతట ఆయనే వెళ్లిపోయారు. తిరిగి మళ్లీ రమ్మని కూడా అనలేదు. ఆయనంతట ఆయనే తిరిగి వచ్చి చేతులు కలిపారు. ఎన్డీయే కూటమిలో ఉన్న ఎవరినైనా మేం కాదనలేదు. వచ్చి కలుస్తామంటే వద్దనలేదు అని అమిత్ షా వ్యాఖ్యానించారు. తాజాగా శుక్రవారం రాత్రి ఓ ప్రధాన వార్తా సంస్థ ఢిల్లీలో నిర్వహించిన కాంక్లేవ్‌లో అమిత్ షా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలు ప్రశ్నలకు ఆయన సమాధానం చెప్పారు. టీడీపీ-జనసేనలతో బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయే జత కట్టడంపై అడిగిన ప్రశ్నకు ఆయన సమాధానమిస్తూ.. 2018లో చంద్రబాబు తనంతట తానే ఎన్డీయే కూటమి నుంచి బయటకు వెళ్లిపోయారని.. అప్పుడు తాము అడ్డు చెప్పలేదని అన్నారు. అయితే.. తమను కాదనుకున్న తర్వాత.. చంద్రబాబు 2019లో జరిగిన ఏపీ ఎన్నికల్లో ఓడిపోయారని షా చెప్పారు. దీంతో ఆయన రియలైజ్ అయ్యారని చెప్పారు. గత అనుభవాల నేపథ్యంలోనే తిరిగి ఎన్డీయే కూటమిలో చేరేందుకు చంద్రబాబు ఆసక్తి చూపించారని అమిత్ షా చెప్పారు. వస్తామన్న పార్టీకి తాము అడ్డు చెప్పబోమని, అందుకే చేతులు కలిపామని వ్యాఖ్యానించారు. ఇక, ఇదే సమయంలో రాజ్యసభలో వైఎస్సార్ సీపీ అధినేత, సీఎం జగన్ మోహన్‌రెడ్డికి చెందిన ఎంపీలు బీజేపీకి మద్దతుగా అనేక సందర్భాల్లో ఎన్డీయేకి సహకరించారు కదా.. ఇప్పుడు ఆయనపైనే ఎందుకు తలపడుతున్నారన్న ప్రశ్నకు కూడా అమిత్ షా ఆసక్తికర సమాధానం చెప్పారు. పార్లమెంటులో ఓటింగుకు, రాజకీయ పార్టీల మధ్య పొత్తులకు సంబంధం ఉండదు. పార్టీల మద్దతు ద్వారా పార్లమెంటులో ప్రజలే ఓటేస్తారు. ఈ అంచనా మీదే ఎంపీలు ఓటేస్తారు. వైఎస్సార్ సీపీ మాకు అన్ని సందర్భాల్లోనూ అనుకూలంగా ఓటేయలేదు. మూడు సార్లు మా విధానాలను వ్యతిరేకించింది. ఓటింగుకు దూరంగా ఉంది. రాజకీయ పార్టీల మద్దతుతో పొత్తులు ఏర్పడవు. విధానాల పరంగానే ఏర్పడతాయని బీజేపీ నేత అమిత్ షా వ్యాఖ్యానించారు. 2018లో టీడీపీ.. ఎన్డీయే కూటమి నుంచి వైదొలిగిన విషయం తెలిసిందే. రాష్ట్రానికి ప్రత్యేక హోదా కావాలంటూ.. ధర్మ పోరాటాల పేరుతో అప్పటి ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబు ఢిల్లీ వేదికగా నిరసనలు వ్యక్తం చేశారు. ఈ క్రమంలో కేంద్రానికి, రాష్ట్రానికి మధ్య స్నేహ పూరిత వాతావరణం దెబ్బతింది. అప్పటి వరకు కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వంలో మంత్రులుగా ఉన్న టీడీపీ ఎంపీలు అశోక్ గజపతి రాజు, సుజనా చౌదరిలు రాజీనామా చేశారు. ఈ క్రమంలోనే 2019లో జరిగిన ఎన్నికల్లో టీడీపీ పోరు సాగించింది. ఆ ఎన్నికల్లో 3 పార్లమెంటుస్థానాలకు, 23 అసెంబ్లీ స్థానాలకే పరిమితమైంది. అయితే.. ఆరేళ్ల తర్వాత.. తిరిగి ఇరు పార్టీలకు మధ్య సంధి ఏర్పడింది. వచ్చే ఎన్నికల్లో బీజేపీ-టీడీపీ-జనసేనలు కలిసి ముందుకు సాగాలని నిర్ణయించుకున్నాయి. ఇప్పటికే టీడీపీ 144 అసెంబ్లీ, 17 పార్లమెంటు సీట్లు తీసుకోగా, బీజేపీ 10 అసెంబ్లీ, 6 పార్లమెంటు స్థానాలు తీసుకుంది. ఇక, పొత్తులో భాగంగా జనసేనకు 21 అసెంబ్లీ, 2 పార్లమెంటు స్థానాలు దక్కాయి.

# కంటోన్మెంట్ బరిలో లాస్య సోదరి

- పోటీలో ఉంటానని వెల్లడించిన నందిత



**హైదరాబాద్, మార్చి16 (జనంసాక్షి)** : తెలంగాణలో లోక్‌సభ ఎన్నికలతో పాటు సికింద్రాబాద్ కంటోన్మెంట్ అసెంబ్లీ స్థానానికి ఉప ఎన్నికకు ఎలక్షన్ కమిషన్ షెడ్యూల్ విడుదల చేసింది. ఇక్కడ యువ ఎమ్మెల్యే లాస్య నందిత రోడ్డు ప్రమాదంలో దుర్మరణం చెందడంతో ఇక్కడ ఉప ఎన్నిక అనివార్యం అయ్యింది. దీంతో 17 పార్లమెంట్ స్థానాలతో పాటు కంటోన్మెంట్ శాసనసభ నియోజకవర్గానికి మే13 వ తేదీన పోలింగ్ జరగనుంది. బీఆర్ఎస్ ఎమ్మెల్యే లాస్య నందిత రోడ్డు ప్రమాదంలో మృతిచెందడంతో ఇక్కడ ఉప ఎన్నిక అనివార్యమైంది. ఇక్కడి నుంచి గత ఎన్నికల్లో లాస్యనందిత బీఆర్ఎస్ నుంచి పోటీచేసి గెలుపొందగా.. బీజేపీ నుంచి శ్రీ గణెళిష్, కాంగ్రెస్ నుంచి గద్దర్ కుమార్తె వెన్నెల పోటీ చేశారు. ప్రస్తుతం కంటోన్మెంట్ స్థానానికి ఉప ఎన్నిక జరగనుండటంతో ఎవరు పోటీలో ఉంటారనే చర్చ నెలకొంది. కంటోన్మెంట్ నుంచి బీఆర్ఎస్ అభ్యర్థిగా లాస్య నందిత సోదరి నివేదిత పోటీ చేయనున్నట్లు తెలుస్తోంది. ఎన్నికల షెడ్యూల్ విడుదలైన రోజే ఆమె బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను కలిశారు. దీంతో కంటోన్మెంట్ నుంచి బీఆర్ఎస్ అభ్యర్థిగా నివేదిత పోటీలో ఉండటం ఖాయంగా కనిపిస్తోంది. కంటోన్మెంట్ నుంచి తన పోటీపై దివంగత నేత సాయన్న కుమార్తె నివేదిత స్పందించారు. తనతండ్రి సాయన్నకు మద్దతుగా నిలిచిన నియోజకవర్గ ప్రజలు తన సోదరి లాస్య నందితను గెలిపించారని, దురదృష్టవశాత్తు తన సోదరి ప్రమాదంలో మృతిచెందారని నివేదిత తెలిపారు. స్థానిక నాయకత్వం కంటోన్మెంట్ బరిలో ఉండాలని కోరుకుంటు న్నారని.. వాళ్లందరి మద్దతుతో ఈ ఎన్నికల్లో పోటీ చేస్తానని ఆమె ప్రకటించారు. రోవైపు బీజేపీ, కాంగ్రెస్ పోటీపై క్లారిటీ రాలేదు. ఒకవేళ పోటీచేస్తే బీజేపీ తరపున గత ఎన్నికల్లో పోటీచేసిన శ్రీగణెళిష్‌కు టికెట్ ఇస్తుందా... వేరే అభ్యర్థిని పోటీకి నిలుపుతుందా అనేది తేలాల్సి ఉంది. కాంగ్రెస్ సైతం గద్దర్ కుమార్తెకు మళ్లీ టికెట్ ఇస్తుందా లేదా అనేదానిపై డైలమా కొనసాగుతోంది.

## మే 13నే కంటోన్‌మెంట్ ఉప ఎన్నిక

తెలంగాణలో మొత్తం 17లోకసభ స్థానాలతోపాటు కంటోన్మెంట్ అసెంబ్లీ స్థానానికి పోలింగ్ జరగనుంది. దేశవ్యాప్తంగా సార్వత్రిక ఎన్నికలు మొత్తం ఏడు దశల్లో నిర్వహించ నుండగా తెలంగాణలో నాలుగో విడత పోలింగ్ జరగనుందని సిఇసి రాజీవ్ కుమార్ వెల్లడించారు. నాలుగో విడుతలో మే 13న లోక్‌సభ ఎన్నికల పోలింగ్ జరగనున్నది. ఏప్రిల్ 18 నుంచి 25 వరకు నామినేషన్ల స్వీకరణ కార్యక్రమం కొనసాగనున్నది. 26న నామినేషన్ల పరిశీలన, 29 వరకు ఉపసంహరణకు గడువు ఇచ్చింది. 13న ఎన్నికల పోలింగ్ జరుగనున్నది. జూన్ 4న ఎన్నికల కౌంటింగ్ ఉంటుందని ఈసీ వివరించింది. లోక్‌సభ ఎన్నికలు మొత్తం ఏడు విడత జరుగనుండగా.. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో నాలుగో విడుతలో జరుగనున్నాయి. తొలి విడత ఏప్రిల్ 19న లోక్‌సభ ఎన్నికల పోలింగ్ జరుగనున్నది. ఏప్రిల్ 26న రెండో విడత, మే 7న మూడో విడత, మే 13న నాలుగో విడుత పోలింగ్, 20న ఐదో విడత, 25న ఆరో విడత, జూన్ ఒకటిన ఏడో విడత పోలింగ్ జరుగుతుందని సీఈసీ తెలిపారు. లోక్‌సభతో పాటు దేశవ్యాప్తంగా 26 అసెంబ్లీ స్థానాలకు ఉప ఎన్నికలు జరుగనున్నాయి. ఇందులో తెలంగాణ నుంచి ఒక స్థానానికి ఉప ఎన్నిక జరుగుతుందని ఎన్నికల కమిషన్ వివరించింది.

# ఎమ్మెల్సీ కవిత అరెస్ట్ అక్రమం

- బ్లాక్ మెయిల్ రాజకీయాలు
- అరెస్టును ఖండించిన ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్
- ప్రవీణ్ వ్యాఖ్యలపై సోషల్ మీడియాలో విమర్శలు



**హైదరాబాద్, మార్చి 16 (జనంసాక్షి)** : బిఆర్ఎస్ చీఫ్, మాజీ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ కూతురు, బిఆర్ఎస్ ఎంఎల్సీ కల్వకుంట్ల కవితని మోడీ ప్రభుత్వం ఈడీనీ అడ్డంపెట్టుకొని చేసిన అక్రమ అరెస్ట్ అని బిఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ వ్యాఖ్యానించారు. దీన్ని బీఎస్పీ పార్టీ తీవ్రంగా ఖండిస్తున్నదని పేర్కొన్నారు. కెసిఆర్ తెలంగాణలో బిజెపి కుటిల ఎత్తుగడలకు తలొగ్గకుండా, విశాల తెలంగాణ ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని వారితో ఎన్నికల పొత్తుకు సమ్మతించకుండా, అదేస్థాయిలో ఉన్న బిజెపి-కాంగ్రెస్ వ్యతిరేక లౌకిక జాతీయ పార్టీ అయిన బీఎస్పీ తో పొత్తుకు చేతులు కలిపిన కొన్ని గంటల్లోనే మోడీ బ్లాక్మెయిల్ పాలిటిక్స్ కు తెర తీశాడని ఆయన ఆరోపించారు. ఇది ముమ్మాటికీ అప్రజాస్వామికం. ఇది తెలంగాణ ప్రజల ఆత్మగౌరవంపై దెబ్బకొట్టడం తప్ప మరొకటి కాదన్నారు. ఇలాంటి అక్రమ అరెస్ట్ ల తో అదిరేది బెదిరేది లేదని హెచ్చరించారు. బెదిరితే తెలంగాణ వచ్చేది కాదన్నారు. ఈ దుశ్చర్య కేంద్ర- రాష్ట్ర ప్రభుత్వాలను నడుపుతున్న బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు కుదుర్చుకున్న లోపాయకారి ఒప్పందంలో భాగమేనని ఆయన వెల్లడించారు. ఈడీతో బిజెపి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాలు చేయించిన ఈ అక్రమ అరెస్ట్ ను తమ ఆత్మగౌరవంపై జరిగిన దాడిగా భావించి ఈ రెండు దోపిడీ దొంగల పార్టీలకు రేపు జరగబోతున్న భారత పార్లమెంట్ ఎన్నికల్లో తిరగబడి ప్రజలు తగిన బుద్ధి చెప్పబోతున్నారని ప్రవీణ్ కుమార్ తెలిపారు. దేశంలో మోడి పాలన నాటి నాజీల నియంతృత్వం కన్నా ఘోరంగా ఉందని మండిపడ్డారు. మొన్న ఢిల్లీ ఉప ముఖ్యమంత్రి సిసోడియా, నిన్న హేమంత్ సోరెన్, నేడు కల్వకుంట్ల కవిత, రేపు నువ్వో నేనో అన్నారు. అందుకే తెలంగాణ సమాజం, యావత్తు దేశం బీజేపీ-కాంగ్రేసులను తక్షణమే తిరస్కరించాల్సిన అవసరం ఉందని ప్రవీణ్ కుమార్ పిలుపునిచ్చారు. అయితే బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత అరెస్టును ఖండిస్తూ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ వ్యాఖ్యలపై కాంగ్రెస్ అభిమానులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కవితకు ముడుపులు ముట్టినట్లు ఈడీ వద్ద సాక్ష్యాలున్న ఎందుకు అరెస్టు చేయడం లేదని ప్రవీణ్ కుమార్ 2023లో ట్వీట్ చేసినట్లు కాంగ్రెస్ ఫ్యాన్స్ గుర్తుచేస్తున్నారు. బిజెపితో కెసిఆర్ చీకటి ఒప్పదం కుదుర్చుకున్నారని ఆరోపించినట్లు చెబుతున్నారు. ఇప్పుడు బిఆర్ఎస్ తో పొత్తు పెట్టుకోగానే అరెస్టును ఖండిస్తారా అంటూ ప్రశ్నిస్తున్నారు. పొత్తుతో ప్రవీణ్ భావజాలం మారిందని విమర్శలు గుప్పించారు.

# ఢిల్లీ మద్యం కేసుతో తెలంగాణకు ఏం సంబంధం?



- ఇక్కడ ఆందోళనలు ఎందుకు చేస్తారు: కోమటిరెడ్డి

**హైదరాబాద్,మార్చి16(జనంసాక్షి)** : దిల్లీ మద్యం కేసుకు, తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ఏం సంబంధమని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ప్రశ్నించారు. కవితను ఈడీ అధికారులు అరెస్టు చేశారని తెలిపారు. ఇందుకు నిరసనగా ధర్నాలు చేసి ప్రజలను ఇబ్బందులు పెట్టడం ఎందుకన్నారు. ఇలా చేయడం ప్రజలను అవమానించడమే అన్నారు. ఓ అవినీతి కేసులో చర్యలు తీసుకుంటే ధర్నాలు చేసి ఏం సందేహం ఇవ్వబోతున్నారని అన్నారు. గతంలో చంద్రబాబు అరెస్టును ఖండిస్తూ నిరసనలు తెలిపితే అడ్డుకున్నారని గుర్తు చేశారు.ఆనాడు ధర్నాలు అడ్డుకున్న వారే.. నేడు చేయడం విడ్డూరం. ఏపీ అంశాలపై హైదరాబాద్‌లో నిరసనలు ఎందుకన్నారు. కానీ ఇప్పుడు కవితను ఈడీ అరెస్టు చేస్తే రాష్ట్రంలో ఆందోళనలు ఎందుకు చేస్తున్నారు? దిల్లీలోని ఈడీ కార్యాలయం ముందు చేసుకోండి. అమాయక కార్యకర్తలను రోడ్లపైకి తీసుకుని రావద్దని కోమటిరెడ్డి మండిపడ్డారు. ఆనాడు కెటిఆర్ హైదరాబాద్‌లో ధర్నాలను నిరసించిన విషయాన్ని ప్రస్తావించారు. ఢిల్లీ మద్యం కేసుకు, తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ఏం సంబంధమని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ప్రశ్నించారు. కవితను ఈడీ అధికారులు అరెస్టు చేశారని తెలిపారు. ఇందుకు నిరసనగా ధర్నాలు చేసి ప్రజలను ఇబ్బందులు పెట్టడం ఎందుకన్నారు. గతంలో చంద్రబాబు అరెస్టును ఖండిస్తూ నిరసనలు తెలిపితే అడ్డుకున్నారని గుర్తు చేశారు.



# వందరోజుల్లో ప్రజా సంక్షేమం లక్ష్యంగా సాగాం

- ఇందిరమ్మ రాజ్యంతో పేదలకు న్యాయం: పొంగులేటి

**ఖమ్మం, మార్చి 16 (జనంసాక్షి) :** పార్లమెంట్ ఎన్నికల షెడ్యూల్ రాబోతోందని, మళ్లీ కాంగ్రెస్‌దే విజయమని రెవిన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. శనివారం కూసుమంచిలో సీసీ రోడ్డు పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. వేసవికాలంలోనే శంకుస్థాపన చేసిన రోడ్లు పూర్తి చేయాలన్నారు. అందరి దీవెనలతో ఇందిరమ్మ రాజ్యం వచ్చిందన్నారు. రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఇందిరమ్మ ఇళ్ళు కట్టిచ్చారని, గడిచిన ప్రభుత్వం మాటలతో కాలయాపన చేసిందని విమర్శించారు. ఇందిరమ్మ ప్రభుత్వం ఏర్పడి వంద రోజులు అవుతుందన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు అన్నింటినీ నెరవేరుస్తామని చెప్పారు. త్వరలోనే అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డులు ఇస్తామని స్పష్టం చేశారు. డ్రామా రాజకీయాలు చేస్తున్నారన్నారు. ఎన్నికల్లో లాభం పొందాలని కేంద్రంలో అధికారంలో ఉన్న ప్రభుత్వం... మొన్నటి వరకు అధికారంలో ఉన్న ప్రభుత్వం డ్రామాలడుతున్నాయని ఆరోపించారు. మీ అందరి దీవెనలు ఈ ప్రభుత్వనికి ఉండాలని... ఎన్ని కుయుక్తులు పన్నినా మీ కోరికలు నెరవేర్చడానికి ఇందిరమ్మ ప్రభుత్వం సిద్ధంగా ఉందని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు.

# నా ఆరోగ్యం బాగానే ఉంది

- పుకార్లను నమ్మొద్దన్న బిగ్ బి

**ముంబై, మార్చి 16 (జనంసాక్షి) :** తన ఆరోగ్యంపై వస్తోన్న వార్తలన్నీ ఫేక్ అని బాలీవుడ్ స్టార్ హీరో అమితాబ్ బచ్చన్ స్పష్టం చేశారు. ఆయన అస్వస్థతకు గురైనట్లు శక్రవారం సోషల్ మీడియాలో వార్తలు వచ్చాయి. ముంబయిలోని కోకిలాబెన్ ఆసుపత్రిలో చేరారని.. యాంజియోప్లాస్టీ చేశారని పెద్ద ఎత్తున ప్రచారం జరిగింది. దీంతో బిగ్‌బీ అభిమానులు కంగారు పడ్డారు. తాజాగా ఆయన ఇండియన్ స్ట్రీట్ ప్రీమియర్ లీగ్ ఫైనల్స్‌కు హాజరయ్యారు. అక్కడి మీడియా ప్రతినిధులు 'అమితాబ్ మీ ఆరోగ్యం ఎలా ఉంది' అని అడగ్గా.. 'బాగున్నాను.. నా అనారోగ్యంపై వస్తోన్న వార్తలన్నీ ఫేక్' అని సమాధానం ఇచ్చారు. దీంతో ఫ్యాన్స్ ఊపిరిపీల్చుకున్నారు. అమితాబ్ ఐఎస్‌పీఎల్ ఫైనల్స్‌లో హుషారుగా పాల్గొని సందడి చేశారు. క్రికెట్ దిగ్గజం సచిన్‌తో కలిసి మ్యాచ్‌ను వీక్షించారు. దీనికి సంబంధించిన ఫొటోలు ఎక్స్‌లో షేర్ అవుతున్నాయి. అలా మిస్సై.. 'కల్కి 2898ఏడీ'తో సిద్ధమై: దీపికా టాలీవుడ్ ఎంట్రీ సంగతులివీ.. అమితాబ్ ప్రస్తుతం బాలీవుడ్‌తో పాటు దక్షిణాది సినిమాల్లోనూ నటిస్తున్నారు. ప్రభాస్ - నాగ్ అశ్విన్ కాంబోలో తెరకెక్కుతోన్న 'కల్కి 2898 ఏడీ'లో కీలకపాత్రలో కనిపించనున్నారు. మే9న ఇది ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. టి.జె. జ్ఞానవేల్ దర్శకత్వంలో రజనీకాంత్ నటిస్తోన్న 'తలైవా 170' లోనూ ఓ ముఖ్య పాత్రలో నటిస్తున్నారు.

# బిఆర్‌ఎస్‌లో రాజకీయ కుదుపులు

- ఓ వైపు కవిత అరెస్ట్...మరోవైపు పార్టీని వీడే నేతలు
- వరుస దెబ్బలతో కుదేలవుతున్న బిఆర్ఎస్
- త్వరలోనే పార్టీ ఖాళీ కావడం ఖాయమన్న ప్రచారం



**హైదరాబాద్, మార్చి 16 (జనంసాక్షి) :** చాపకిందనీరులా కాంగ్రెస్ వ్యవహరిస్తోంది. బిఆర్ఎస్‌ను దెబ్బతీయడమే లక్ష్యంగా దూసుకెళ్తోంది. కెసిఆర్ చెప్పిన పాఠాన్నే అనురిస్తోంది. నీవు చెప్పిన విద్యయే ..నీరజాక్ష అన్న చందాన నేతలను చేర్చుకుంటోంది. మెల్లగా ఒక్కరొక్కరే కాంగ్రెస్ గూటికి చేరుకుంటున్నారు. ఓవైపు ప్రభుత్వాన్ని బలోపేతం చేసుకోవడం, మరోవైపు బిఆర్ఎస్‌ను కూకటివేళ్లతో దెబ్బతీయడం లక్ష్యంగా సిఎం రేవంత్ రెడ్డి పావులు కదుపుతున్నారు. ఈ క్రమంలో కాంగ్రెస్ పార్టీ చేపట్టిన ఆపరేషన్ ఆకర్ష్ ఫలితాన్ని ఇస్తోంది. కీలక భారాస నేతలు ఆ పార్టీని వీడి కాంగ్రెస్‌లో చేరనున్నారు. మరోవైపు కవిత అరెస్ట్, బిఆర్ఎస్ నేతల జంపింగ్‌లతో బిఆర్ఎస్ కుదేలవుతోంది. ఇందులో గులాబీ పార్టీకి చెందిన ఎమ్మెల్యేలు, ఎంపిలు, మాజీమంత్రులు, నియోజకవర్గ బాధ్యులు కూడా ఉన్నారు. శుక్రవారం సీఎం రేవంత్‌రెడ్డిని కలిసిన ఎమ్మెల్యే దానం నాగేందర్ కాంగ్రెస్‌లో చేరడానికి ఏర్పాట్లు చేసుకుంటున్నారు. వరంగల్ ఎంపి పసునూరి దయాకర్ చేరారు. అంతకుముందే పెద్దపల్లి ఎంపి వెంకటేశ్ నేతల పార్టీలో చేరారు. ఇలానే ప్రస్తుతం ఎమ్మెల్యేగా ఉన్న మాజీ మంత్రి ఒకరు హస్తం గూటికి చేరనున్నారు. లోక్‌సభ ఎన్నికల షెడ్యూల్ వెలువడనున్న తరుణంలో మరింతమందిని పార్టీలో చేర్చుకునేందుకు కాంగ్రెస్ అగ్రనేతలు ప్రయత్నాలు చేస్తున్నారు. గ్రేటర్ పరిధిలో కాంగ్రెస్ కాస్త బలహీనంగా ఉందన్న విషయం మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో తేటతెల్లమైంది. ఈ లోక్‌సభ ఎన్నికల్లో పార్టీని బలోపేతం చేసుకోకపోతే మూల్యం చెల్లించుకోక తప్పదన్న ఉద్దేశంతో సీఎం రేవంత్ ఆదేశాలతో ఆ పార్టీ అగ్రనేతలు దృష్టి సారించారు. నగరానికి చెందిన కొందరు ఎమ్మెల్యేలను పార్టీలో చేర్చుకోవడం ద్వారా కొన్ని నియోజకవర్గాల్లో పార్టీ బలోపేతం అవుతుందని కాంగ్రెస్ భావిస్తోంది. ఆపరేషన్ ఆకర్ష్‌లో భాగంగా ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ ఈనెల 18న తమ పార్టీలో చేరబోతున్నారని కాంగ్రెస్ నేతలు తెలిపారు. శుక్రవారం ఆయన సీఎంను కలిసి పార్టీలో చేరడానికి సుముఖత వ్యక్తం చేశారని తెలిసింది. దానంను సికింద్రాబాద్ ఎంపీ స్థానం నుంచి పోటీ చేయాలని కాంగ్రెస్ నేతలు కోరారు. దీనిపై తుది నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి, ఆయన అల్లుడు మల్కాజిగిరి ఎమ్మెల్యే రాజశేఖరరెడ్డి, తన కుమారుడు భద్రారెడ్డితో కలిసి కాంగ్రెస్‌లో చేరడానికి ప్రయత్నిస్తున్నారు. కాంగ్రెస్‌లో చేరికను మల్లారెడ్డి ఖండిస్తున్నా కొద్ది రోజుల్లోనే ఆయన చేరిక ఉంటుందని కాంగ్రెస్ అగ్రనేతలు చెబుతున్నారు. చేవెళ్ల ఎంపీ రంజిత్‌రెడ్డి కూడా కాంగ్రెస్‌లో చేరతారన్న ప్రచారం జరుగుతోంది. దీనిపై ఆయన మాట్లాడటం లేదు. మరో నలుగురు ఎమ్మెల్యేలు కూడా అదే బాటలో ఉన్నట్లు తెలిసింది. గోషామహల్ భారాస ఇంఛార్జి నందకిశోర్ వ్యాస్ శుక్రవారం పార్టీకి

రాజీనామా చేశారు. ఆయన కాంగ్రెస్‌లో చేరే అవకాశం ఉందని తెలిసింది. మరికొందరు భారాస కార్పొరేటర్లు కూడా కాంగ్రెస్‌లో చేరనున్నారని తెలిసింది. గ్రేటర్‌లో బీఆర్ఎస్ గడ్డుకాలం ఎదుర్కొంటోంది. పార్లమెంటు ఎన్నికల వేళ పార్టీకి చెందిన కీలక నేతలు అధికార కాంగ్రెస్, బీజేపీ వైపు చూస్తున్నారు. ఇప్పటికే జీహెచ్‌ఎంసీ డిప్యూటీ మేయర్, పలువురు కార్పొరేటర్లు కాంగ్రెస్‌లోకి వెళ్లగా.. తాజాగా పలువురు ఎమ్మెల్యేలు అధికార పార్టీకి టచ్‌లోకి వెళ్లారు. వీరి బాటలో మరికొందరి పేర్లు ప్రముఖంగా వినిపిస్తున్నాయి. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కుమార్తె ఎమ్మెల్సీ కవితను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు అరెస్ట్ చేయడంతో మరోషాక్ తగిలింది. ఎన్నికల నోటిఫికేషన్‌కు ఒకరోజు ముందు జరిగిన అనూహ్యపరిణామంతో బీఆర్ఎస్ నేతలు కంగుతిన్నారు. ఈ పరిణామాలన్నీ పార్టీని తీవ్ర కలవర పెడుతున్నాయి. వరుసగా తగులుతున్న ఎదురుదెబ్బలతో ఇక పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ నెగ్గుకురావడం అసాధ్మే కానుంది. అసెంబ్లీ ఎన్నికల్లో గ్రేటర్ పరిధిలో ఒక్క సీటు కూడా దక్కించుకోని కాంగ్రెస్ లోక్‌సభస్థానాలను దక్కించుకోవడానికి పావులు కదుపుతోంది. ఇందులో భాగంగా పార్టీలో చేరేందుకు ఆసక్తి ఉన్న ఇతర పార్టీల ఎమ్మెల్యేలు, కార్పొరేటర్లు, కీలక నేతలను చేర్చుకునేందుకు రంగం సిద్ధం చేసినట్టు తెలుస్తోంది.కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి నగరానికి చెందిన పలువురు ఎమ్మెల్యేలు ఆ పార్టీలో చేరేందుకు ఆసక్తి కనబరుస్తున్నారు. కానీ వారిని మర్యాదపూర్వకంగా కలిసే వరకే సీఎం పరిమితం చేశారు. ఇనగర తొలి మేయర్‌గా వ్యవహరించిన బొంతు రామ్మోహన్, జీహెచ్‌ఎంసీ డిప్యూటీ మేయర్ శ్రీలతరెడ్డి, మాజీ డిప్యూటీ మేయర్ బాబా ఫసియుద్దీన్, పలువురు కార్పొరేటర్లు కాంగ్రెస్ లో చేరారు. నియోజకవర్గం అభివృద్ధి జరగాలన్నా, తమ పనులు ఎలాంటి ఆటంకాలు లేకుండా సాగాలన్నా అధికార పార్టీలో ఉండడమే ఉత్తమని పలువురు ఎమ్మెల్యేలు, కార్పొరేటర్లు భావిస్తున్నారు. అందుకోసం సీఎం రేవంత్‌రెడ్డి, లేదంటే ఢిల్లీలోని కాంగ్రెస్ అగ్ర నేతలను కలుస్తున్నారు. సీఎం రేవంత్‌రెడ్డిని ఇప్పటికే రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్, పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి, ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ కలిశారు. ఇటీవల ఎల్‌బీనగర్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి సీఎంను మరోసారి ప్రత్యేకంగా కలుస్తానంటూ సభా వేదిక ద్వారా ప్రకటించారు. కర్ణాటక డిప్యూటీ సీఎం డీకే.శివకుమార్‌ను మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి, మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి కలిశారు. ఇలా పలువురు ఎమ్మెల్యేలు సీఎం రేవంత్‌రెడ్డితో టచ్‌లోకి వెళ్లారు. నగరానికి చెందిన కీలక ప్రజా ప్రతినిధి సైతం సీఎం రేవంత్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. తన సన్నిహితులతో ఆయన తమది మొదటి నుంచి కాంగ్రెస్ కుటుంబమేనని అన్నట్లు తెలిసింది. ముషీరాబాద్ బీఆర్ఎస్ సీనియర్ నేత ఎమ్మెన్ శ్రీనివాసరావు, మాజీ కార్పొరేటర్ ఎడ్ల హరిబాబుయాదవ్ సైతం కాంగ్రెస్‌లో చేరేందుకు రంగం సిద్ధం చేసుకున్నట్లు సమాచారం. డివిజన్లు, బస్తీల వారీగా బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలను చేర్చుకునే పనిలో ఖైరతాబాద్ డీసీసీ అధ్యక్షుడు రోహిన్‌రెడ్డి, సికింద్రాబాద్ డీసీసీ అధ్యక్షుడు, ఎంపీ అనిల్‌కుమార్ యాదవ్ నిమగ్నమయ్యారు.

Printed, Published and Owned by M.M.RAHMAN Printed at M/s. Manair Enterprises, Sy.No. 210, Padmanagar, Chinthakunta, Karimnagar Dist, Telangana - 505462 Published at Janam Sakshi Office, Bawazeer Estate, Beside HUDA High School, Civil Hospital Road, Karimnagar - 505001, Telangana. Editor : M.M.RAHMAN RNINo. APTEL/2002/12105